20-10Pg1exHMNWJQEBPR:Layout 1 10/20/22 12:14 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

బాణాసంచాపై ఢిల్లీలో నిషేధం 13లో

ఎన్నికల నిర్వహణలో అవకతవకలు: శశిథరూర్

విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
20-10-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 260, పేజీలు : 10+6 వెల : 6.50

# ఆహారంపై అప్రమత్తం

## అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీచేసే ఆహారంపై నిఘా

## 1నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా పౌష్టికాహారం: సిఎం జగన్

## 57 వేల మంది సూపర్‌వైజర్లకు సెల్‌ఫోన్ల పంపిణి

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత, పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు.అంగన్‌వాడీల్లో నాడు,నేడు ద్వారా సమగ్రాభివృద్ధి చేయాలన్నారు.పాఠశాల విద్యా శాఖతో కలిసి స్త్రీ,శిశు సంక్షేమ శాఖలు సమన్వయం కావాలన్నారు. పిల్లలకు అందించే ఆహారం విషయంలో ఎటువంటి లోటుపాట్లు జరిగినా,నిర్దేశిత సమయంలో వారికి అందించకున్నా తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం చేసారు.మహిళా,శిశు సంక్షేమశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి బుధవారం తన వ్యక్తిగత కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీలకు,సూపర్‌వైజర్లకు 57వేల మందికి సెల్‌ఫోన్ పంపిణీ కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రారంభించారు.గర్భిణీలు,బాలింతలు,ఆరు ఏళ్లలోపు పిల్లలకు అందించే పౌష్టికాహారం,ఇతర సేవలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడం కోసం. సమగ్ర పర్యవేక్షణ కోసం అంగన్‌వాడీ సెంటర్లకు వర్కింగ్ సూపర్ వైజర్లుకు సెల్ ఫోన్లు అందిస్తారు.

ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ప్రతి రోజు నిర్దేశించుకున్న ప్రమాణాల ప్రకారం ఆహారం అందుతుందా? లేదా? అన్న దానిపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులకు తెలిపారు. ఇందుకు



కోసం దశాబ్దకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్లు నియామకాలను ప్రారంభించినట్లు తెలిపారు.దురదృష్టవశాత్తు ఈ పోస్టుల భర్తీని కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేసారని ప్రస్తావించారు.వీలైనంత త్వరగా ఈ పోస్టులను భర్తీ పూర్తి చేయాలన్నారు. బాలింతలు, గర్భవతుల్లో రక్తహీనత, చిన్నారుల్లో పౌష్టికాహారం లోపం నివారించడానికి ప్రభుత్వం ≫2



బుధవారం ఖర్గేను అభినందిస్తున్న సోనియాగాంధీ

# ఖర్గేకే కాంగ్రెస్ పగ్గాలు

## 24 యేళ్ల తర్వాత మళ్లీ గాంధీయేతరునికి పార్టీ నాయకత్వం

## అభినందించిన సోనియా, రాహుల్

## ఖర్గే ఓట్లు-7897, శశిథరూర్-1072

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఊహించిందే జరిగింది. ఎఐసిసి ఎన్నికల్లో మల్లిఖార్జున ఖర్గే విజయం సాధించారు. నేడు కౌంటింగ్ అనంతరం వెలువడిన ఫలితాల్లో మల్లిఖార్జున ఖర్గేకు 7897 ఓట్లు రాగా శశిథరూర్‌కు 1072 ఓట్లు వచ్చాయి. దీంతో మల్లిఖార్జున ఖర్గే 6800 ఓట్ల మెజారిటీ సాధించారు. మొత్తం ఓట్లలో 415 చెల్లనివిగా అధికారులు గుర్తించారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లికార్జునఖర్గే వ్యవహ ≫2



## అధికారం రాగానే ఏపికి

# ప్రత్యేక హోదా

## జోడో యాత్రలో రాహుల్ హామీ

**కర్నూలు,అక్టోబరు 19,ప్రభాతవార్త బ్యూరో :** కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని రాహుల్‌గాంధీ చెప్పారు. రాహుల్ జోడో యాత్ర కర్నూలు జిల్లాలో కొనసాగింది. ఆదోని నియోజకవర్గంలో రెండవ రోజు రాహుల్ పాదయాత్ర చాగి గ్రామం నుండి ప్రారంభమై ఆదోని చేరుకున్న రాహుల్ ఆదోనిలోని ఆర్ట్సు అండ్ సైన్స్ కాలేజీలో విలేకర్లతో మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టినవెంటనే రాష్ట్ర పునర్విభజన చట్టాలను అమలు ≫2

## సిఎస్ సమీర్‌శర్మకు

# అస్వస్థత

## ఇన్‌ఛార్జి సిఎస్‌గా విజయానంద్

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ సమీర్ శర్మ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హృద్రోగ సమస్యతో ఆయన అనారోగ్యానికి గురయ్యారు. దాంతో ఆయన హైదారాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. చికిత్స నిర్వహించిన అనంతరం సీఎస్ సమీర శర్మ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. డిశ్చార్జ్ అయిన తరువాత సమీర్‌శర్మ విధుల్లో చేరతారని ప్రభుత్వ వర్గాలు తెలిపారు.ఆయన ఆరోగ్యం పట్ల సిఎం జగన్ ఆరా తీసినట్లు సమాచారం. ≫2



నాదెండ్ల గ్రామంలో రైతులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న చంద్రబాబు

## జగన్ పాలనలో

# దగాపడ్డ రైతు

## పవన్‌కల్యాణ్‌కు విశాఖ వెళ్లే హక్కు లేదా?

## ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదు

## పల్నాడు జిల్లా పర్యటనలో చంద్రబాబు

**నాదెండ్ల (పల్నాడుజిల్లా),అక్టోబరు19,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిపక్షాలు, విమర్శించేవారిపై కేసులు పెట్టే శ్రద్ధరాష్ట్రంలో అన్ని విధాలా నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో లేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. బుధవారం చిలకలూరిపేట నియోజకవర్గంలోని నాదెండ్ల మండలంలో ఇటీవలకురుస్తున్న బారీవర్షాలకు దెబ్బతిన్న పత్తిపంటను, మిరపపంటను పరిశీలిం ≫2

## వివేకా హత్యకేసు విచారణ వేరే రాష్ట్రానికి బదలీ! 15లో





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange bonus, and corporate/ ISL offer (wherever applicable). Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Black glass shade on the vehicle is due to lighting effect. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer valid till 31st October 2022.

20-10Pg2exHMNWJQE:Layout 1 10/20/22 11:51 PM Page 1





గుజరాత్‌లోని అదలజ్ త్రిమందిర్ వద్ద మిషన్ స్కూల్లో బోధన తీరును పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# ఆహారంపై అప్రమత్తం

≫ మరిన్ని చర్యలు చేపట్టిందన్నారు.డిసెంబరు1వ తేది నుంచి పౌష్టికాహారాన్ని బాధ్యతలను మార్క్‌ఫెడ్ చేపడుతుందన్నారు.నవంబరునుంచి గుడ్ల పంపిణీకిరూడా ప్రత్యేక యాప్ ద్వారా పంపిణీ చేయాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో బ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపంపిణీపై నాణ్యత,పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలవుతుంది, లేనిది తెలుసుకోవడానికి ప్రత్యేక యాప్‌లను రూపకల్పన చేయాలన్నారు. తద్వారా సుస్థిర ప్రగతి లక్ష్యాలను సాధించవచ్చని అధికారులు గుర్తించాలన్నారు.అంగన్ వాడీల్లో టాయిలెట్ల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. సొంత భవనాల్లోనే కాకుండా అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీల్లో కూడా కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ మేరకు కార్యచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీల పిల్లల ఆరోగ్య పరిస్థితులపై విలేజ్ క్లినిక్కుల ద్వారా,ఆశా వర్కర్ల ద్వారా వైద్యారోగ్యశాఖ పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ సచివాలయంలోని సంక్షేమ సహాయక కార్యదర్శి అంగన్‌వాడీ పర్యవేక్షణలో భాగస్వాములు కావాలన్నారు. శారీరకంగా బలహీనంగాఉన్న పిల్లలకు వైద్య సహాయమే కాకుండా,ఆ పిల్లకు పౌష్టికాహారం మరింత పెంచేలా తగి ఆలోచన చేయాలన్నారు.దీని వల్ల రక్తహీనత,శారీరక బలహీనతలను మొదటి దశలోనే నివారించే అవకాశం ఉంటుందన్నారు.అంగన్‌వాడీలపై సూపర్‌వైజర్ల పర్యవేక్షణ జియోట్యాగింగ్ చేయాలన్నారు.సుస్థిర ప్రగతి లక్ష్యాల్లో రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. గతంలో పిల్లల ఆహారం కోసం రూ.500 కోట్లు వ్యయం చేసేవారన్నారు.ఇప్పుడు తమ ప్రభుత్వం నెలకు సుమారుగా రూ.1900కోట్లు వ్యయం చేస్తుందన్నారు.విద్య,వైద్యం,వ్యవసాయంతో పాటుగా స్త్రీ,శిశు సంక్షేమ విషయంలో ప్రభుత్వం పూర్తి శ్రద్ధను పెడుతుందన్నారు.పూర్వ ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలకు ఇంగ్లీష్‌పై అవగాహన కల్పించడానికి ఫొనెటిక్స్,శాటిలైట్ స్కూల్స్ తీసుకుని రావాలని తెలిపారు. శిశువులు,తల్లులు, చిన్నారులకు పోషకాహారాన్ని అందించే దిశలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.వీటి ద్వారా అందించే ఆహారం తల్లుల్లోను, పిల్లల్లోను మంచి పోషక విలువలను అందించే దిశలో ఉండాలన్నారు. ట్రైబల్ అధికారా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను అరికట్టాల్సి ఉంటుంది.ఈ కార్యక్రమానికి సంబంధించి విశేష ప్రచారం జరుగాల్సి ఉందన్నారు.ఇందుకు అనుగుణంగా గ్రామ,వార్డు సచివాలయాల్లో,అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ఈ పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కోసం రూ.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహన రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అనన్నం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు.ఈ సమీక్షా సమావేశంలో మహిళా శిశు సంక్షేమశాఖా మంత్రి కెవి ఉషశ్రీ చరణ్, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర.ఆర్థిక శాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, ఏపీడీడీసీఎఫ్ ఎండీ ఎ.బాబు, మార్క్‌ఫెడ్ ఎండీ పీఎస్ ప్రద్యుమ్న ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ పగ్గాలు

≫ రింపబోతున్నారు. 137 యేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి 24 యేళ్ల తరువాత గాంధీయేతర కుటుంబ వ్యక్తి ఏఐసిసి పీఠం అధిష్టించబోతున్నారు. అయితే మొదటి నుంచి మల్లిఖార్జున ఖర్గేనే గెలుస్తారని అంతా ఊహించారు. కానీ పోటీలో ఉన్న మల్లిఖార్జున ఖర్గే, శశిథరూర్‌కు ఎన్ని ఓట్లు వస్తాయి. ఎంత మెజారిటీ వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. తాజాగా వెలువడిన ఫలితాలలో మల్లిఖార్జున ఖర్గే 6,800వేల ఓట్ల మెజారిటీ సాధించారు. కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలిచిన ఖర్గేకు శశిథరూర్ ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు చెప్పారు. ఇప్పుడు ఎన్నికల అవకతవకలపై చర్చ అనవసరం అని శశిథరూర్ అభిప్రాయపడ్డారు. మేమంతా కాంగ్రెస్ వాదులం అని థరూర్ చెప్పుకొచ్చారు. కాగా ఈ నెల 17న ఏఐసిసి అధ్యక్ష ఎన్నికకు పోలింగ్ జరగగా నేడు ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో కౌంటింగ్ చేశారు. దాదాపు 96 శాతం ఓటింగ్ జరిగిన కాంగ్రెస్ అధ్యక్షపోరులను సోనియాగాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, సీనియర్ నేతలు సహా దాదాపు 9500 మంది ప్రతినిధులు పార్టీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా ఇంతకుముందు 1939, 1950, 1977, 1997, 2000 సంవత్సరాల్లో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో గాంధీయేతర కాంగ్రెస్ నేతలే పోటీపడ్డారు. అందువల్ల 24 యేళ్ల తర్వాత గాంధీ కుటుంబేతర నాయకుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పగ్గాలను చేపట్టబోతున్నారు. ఇంతకు ముందు సీతారాం కేసరి గాంధీయేతర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఇప్పుడు మళ్లీ మల్లిఖార్జునఖర్గే గాంధీయేతర కుటుంబం నుండి ఏఐసిసి పీఠం ఎక్కబోతున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఆ పార్టీ సీనియర్ నేత మల్లిఖార్జున్ ఖర్గే జగ్జీవన్‌రామ్ తర్వాత కాంగ్రెస్ సారథి అయిన రెండో దళిత నేతగా నిలిచారు. కాంగ్రెస్‌లో 50 యేళ్లకు పైగా అనుభవం ఉన్న ఆయన 1942 జులై 21న కర్ణాటక బీదర్‌లో జన్మించారు. కాంగ్రెస్ పట్ల ఆకర్షితులై 1969లోనే ఆ పార్టీలో చేరారు. గుల్బర్గాలోని సేఠ్ శంకర్‌లాల్ లహోతి కాలేజీలో లా చదివారు. జూనియర్ న్యాయవాదిగా ఉన్న సమయంలోనే కార్మిక సంఘాల కేసులను వాదించి గెలిచారు. 1969లోనే గుల్బర్గా సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడయ్యారు. 1972లో తొలిసారి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. 1973లో ఆక్ట్రాయ్ అబాలిషన్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. కర్ణాటకలో మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఆర్థికంగా బలపడటానికి ఈ కమిటీ ఇచ్చిన నివేదిక కీలకంగా వ్యవహరించింది. 1976లో ప్రాథమిక విద్యాశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 16,000కు పైగా ఎస్సీ, ఎస్టీ టీచర్ల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేశారు. దేవరాజ్ హయాంలో గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రిగా, పంచాయతీరాజ్ మంత్రిగా, గుండూరావు కేబినెట్లో రెవెన్యూశాఖ మంత్రిగా కూడా పనిచేశారు. ఎస్‌ఎంకృష్ణ హయాంలో హోంమంత్రిగా ఉన్నారు. ఖర్గేకు రాజకీయాల్లో విజయాలు అలవాటుగా మారాయి. 12 సార్లు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన 2019 మినహా ప్రతిసారి ఘన విజయం సాధించారు. 2004లో కర్ణాటక అసెంబ్లీకి వరుసగా 8 సార్లు ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత మరోసారి గెలిచి ఛితపూర్ అసెంబ్లీ నుంచి వరుసగా 9 సార్లు పోటీ చేసి గెలిచిన నేతగా రికార్డు నెలకొల్పారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ హయాంలో కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగా పనిచేశారు ఖర్గే. 2014, 2019 వరకు లోక్‌సభ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. 2021 ఫిబ్రవరి 16న రాజ్యసభకు ఎన్నికయ్యారు ఖర్గే. అప్పటి నుంచి 2022 అక్టోబరు 1 వరకు రాజ్యసభ ప్రతిపక్ష నేతగా ఉన్నారు.



పల్నాడుజిల్లా నాదెండ్ల మండలంలో బుధవారం పర్యటిస్తూ ఓ కల్వర్టు దాటుతున్న టిడిపి అధినేత చంద్రబాబు

## 80కిలోల గంజాయి పట్టివేత

**మోతుగూడెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు చింతూరు మండలం మోతుగూడెం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వాసంశెట్టి సత్తిబాబు తన సిబ్బందితో కలిసి లక్కవరం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. అయితే తులసిపాకల వ్యూ పాయింట్ నుండి హర్యానాకు 4 ప్లాస్టిక్ బ్యాగులలో 80కిలోల గంజాయిని తరలిస్తుండగా వారిని పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారు రెండు లక్షల నలభై వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. తరలిస్తున్న ఇరువురు ముద్దాయిలు ధర్మేంధర్ రామ్ జీత్‌లను అరెస్టు చేసి రంపచోడ వరం కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రంలో పలువురు ఐఎఎస్‌లు బదలీ

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఎఎస్‌లు బదిలీ అయ్యారు.ప్రస్తుతం ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పనిచేస్తున్న ప్రవీణ్ ప్రకాష్ మళ్ళీ రాష్ట్రంలో విధుల నిర్వహణకు వచ్చారు.ఢిల్లీలోని ఏపీ భవన్ రెసిడెంట్ కమీషనర్‌గా ప్రవీణ్ ప్రకాష్ పనిచేస్తున్నారు.ఇప్పుడు ఆయన రోడ్డు, రవాణా, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులయ్యారు.పౌరసరఫరాల వీసీ అండ్ ఎండీగా వీర పాండ్యన్‌ను ప్రభుత్వం నియమించింది.ఆయన స్థానంలో ఏపీ భవన్ రెసిడెంట్ కమీషనర్‌గా ఆదిత్యనాథ్‌దాస్ బాధ్యతలు చేపట్టారు.

# దగాపడ్డ రైతు

≫ చారు. ఈ సందర్భంగా తిమ్మాపురం జాతీయ రహదారివద్ద చంద్రబాబునాయుడికి మాజీమంత్రి ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు క్రేన్ సహాయంతో భారీ గజమాలను వేసారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పార్టీ మహిళలు చంద్రబాబుకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అక్కడనుంచి నాదెండ్ల గ్రామానికి వేలాదిమంది పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ప్రదర్శనగా వెళ్లారు. నాదెండ్ల గ్రామంలో పాల్గొన్న రైతులు, మహిళలు, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగిస్తూ భారీ వర్షాలకు రైతులు వేసిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటిని ఇప్పుడే పరిశీలించి వచ్చానని, ఆ రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చే వరకు వారి తరుపున తెలుగు దేశం పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని చంద్రబాబు తెలిపారు.

**జగన్‌పాలనలో దగాపడ్డ రైతు**

రాష్ట్రంలో వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాక రైతులు దగాపడ్డారని, వారికి కనీసం పండించిన పంటలకు గిట్టుబాటు ధరకూడా లభించడంలేదన్నారు. గతంలో కూడా నష్టపోయిన రైతులకు నష్టపరి హారం సరిగా చెల్లించలేదన్నారు. దీనిపై ఆనాడు అసెంబ్లీలో పోరాటంచేసి పోడియం వద్ద బైఠాయిస్తే ఆరోజు సాయంత్రానికి బీమా ప్రీమియం చెల్లిస్తూ జిఒ జారీ చేశారని గుర్తుచేశారు. ఎన్నికల ముందు రైతుకు చెల్లిస్తున్న రైతు భరోసా క్రింద రూ15వేలు ఇస్తానని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చాక రూ6వేలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీపోనూ రూ7వేలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో ఇప్పుడు అలాంటివి ఏమి ఇవ్వకపోగా కనీసం రైతు సోదరులకు పంట నష్టపరిహారంకూడా చెల్లించటం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక మంత్రి గాలిలో తిరుగుతున్నా రని, నేలపై నడవటం లేదని, చిలకలూరిపేట అభివృద్ధిని గాలికి వదిలేసి జగన్‌మోహన్‌రెడ్డి భజనలో మునిగి తేలుతున్నారని విమర్శించారు.

**పవన్‌కల్యాణ్‌కు విశాఖ వెళ్లే హక్కు లేదా?**

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ విశాఖపట్టణం వెళ్లిన సందర్భంగా ఆయన్ని సమావేశం నిర్వహించుకోకుండా బలవంతంగా విజయవాడ పంపించారన్నారు. పవన్‌కళ్యాణ్‌కు విశాఖ వెళ్లే హక్కులేదా? అని ప్రశ్నించారు. ఆయన విశాఖలో జరిగే సమావేశంలో ప్రసంగిస్తే వైఎస్సార్సీ వారి భూకబ్జాలన్ని బయటపెడతాడని భయపడిన ప్రభుత్వం ఆయన పెట్టే సమావేశం జరగకుండా చేశారని తెలిపారు. అంతేకాక జనసేన కార్యకర్తలపై వైఎస్సార్సీ వారే దాడిచేసి తిరిగి వారిపైనే అన్యాయంగా కేసులు పెట్టారని చంద్రబాబు తెలిపారు. ఈ విధంగా ప్రతిపక్షాలన్నింటిని అణిచివేయాలని జగన్ ప్రభుత్వం చూస్తోందని, దీనిని తీవ్రంగా ఖండిస్తూ, పోరాటంచేయటం కోసమే మంగళవారం పవన్ కళ్యాణ్‌ను పరామర్శించి సంఘీబావం తెలిపినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటానికి జనసేన తోపాటు మిగిలిన అన్ని పార్టీలతో కలసి సంయుక్తంగా పోరాటం చేసి ప్రజల పక్షాన నిలబడతామన్నారు. టిడిపి కార్యాలయంపై సంవత్సరం క్రితం వైఎస్సార్సీ గూండాలు దాడిచేసి కార్యాలయాన్ని ధ్వంసం చేస్తే దానిపై ఇంతవరకూ చర్యలు తీసుకోలేదన్నారు. ముఖ్యమంత్రి సొంత బాబాయి వివేకానందరెడ్డి హత్య జరిగితే అప్పుడు దానిని నారాసుర రక్తచరిత్ర అని తనకు సంబందించిన పేపర్లలో అభూత కల్పనలు చేశారన్నారు. నేడు వివేకానందరెడ్డి కూతురు, జగన్‌సోదరి సునీతా రెడ్డి కోర్టులో తన తండ్రిని అధికార పార్టీకి చెందిన వారే హత్యచేశారని కేసు వేశారన్నారు. దీనిపై సిబిఐ విచారణ జరుగుతున్న సంగతి ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. ఆ కేసును కూడా ముందుకు వెళ్లనీయకుండా ప్రభుత్వం సంబందిత అధికారులనుబెదిరిస్తున్నారని చంద్రబాబు అన్నారు. దీంతో సునీతారెడ్డి ఆకేసును పక్క రాష్ట్రానికి మార్చవలసినదిగా సుప్రిం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దానినిమార్చటానికి అనుమతి లభించిందని ఈ సందర్బంగా చంద్రబాబు తెలిపారు.

**ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదు**

ప్రభుత్వం పెడుతున్న అక్రమకేసులకు భయపడేదే లేదని చంద్రబాబు అన్నారు. నాడు తిరుపతిలో 21 క్లైమోరా మైన్స్ పేల్చితేనే తాను భయపడలేదని, ఇలాంటి కేసులకు తాను భయపడతానా? అని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంపై న్యాయం కోసం పోరాటం చేస్తున్న సునీతారెడ్డిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. వైఎస్సార్సీ యంపి రఘురామకృష్ణరాజును కూడా కేసులు పెట్టి సిఐడి చేత జైలులో చంపించే ప్రయత్నం ప్రభుత్వం చేసిందన్నారు. దీనికోసం తాను రాష్ట్రపతికి ఫిర్యాదు చేయటంతో ఆయనను వదిలిపెట్టారన్నారు.రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేవరకూ తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తాము అధికారంలోకి వచ్చాక ఎవరైతే ఇప్పుడు అరాచకాలు సృష్టించి పార్టీ కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్నారో వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదన్నారు.



**20-10-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
దశమి మ.01-08; ఆశ్లేష ఉ.08-53
వర్జ్యం రా.09-56 ల 11-40
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు. గృహ ప్రాప్తి.

**వృషభం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ధన యోగం.

**మిథునం:** వివాదాలు సమసిపోతాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి లాభం.

**కర్కాటకం:** వాక్చాతుర్యంతో పనులు పూర్తి. కళాకారులకు ప్రోత్సాహం.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. చిరు వ్యాపారులకు పోటీ పెరుగుతుంది.

**కన్య:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**తుల:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు.

**ధనుస్సు:** అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి, సమన్వయంతో వ్యవహరించండి.

**మకరం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. మొండి బకాయిలు వసూలవుతాయి.

**కుంభం:** విదేశీ వస్తువుల మీద మక్కువ ఏర్పడుతుంది.గృహ రుణాలు మంజూరు.

**మీనం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ఉద్యోగులకు స్థాన చలనం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:19/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 427348
2nd Prize Rs.7000/- 74775
3rd Prize Rs.3500/-
03847 18472 19133 20650 34652
50886 56658 68042 70759 72659
4th Prize Rs.200/-
0174 0598 1207 4944 6269 6552 7856
7918 8639 8965
5th Prize Rs.100/-
0732 1712 2190 2476 2858 4276 5696
6103 8037 8666
6th Prize Rs.50/-
0007 1060 2949 4709 6763 7966 9399
0064 1090 3086 4737 6833 7978 9576
0329 1109 3113 4839 6861 8058 9605
0386 1165 3273 4973 7047 8395 9666
0548 1204 3294 5278 7049 8396 9717
0567 1216 3449 5307 7312 8424 9741
0604 1445 3458 5697 7432 8426 9751
0718 1808 3626 5719 7443 8467 9814
0764 1880 3713 5909 7444 8485 9885
0852 2238 3732 5999 7487 8619 9930
0861 2283 3860 6145 7516 8642
0909 2584 3861 6541 7636 8926
0930 2668 4321 6589 7710 8956
0952 2823 4335 6621 7764 8972
1024 2849 4433 6759 7889 9135

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 529952
2nd Prize Rs.7000/- 10675
3rd Prize Rs.3500/-
01513 11021 25723 35843 36676
48407 65475 84799 88256 89511
4th Prize Rs.200/-
1024 2201 3106 4623 6333 6630 6759
7941 8618 9151
5th Prize Rs.100/-
2986 3118 3444 3564 5441 5839 7200
7266 8692 8929
6th Prize Rs.50/-
0287 1396 2895 4507 5983 7604 9294
0438 1474 2910 4776 5991 7651 9343
0642 1545 2956 4918 6034 7713 9364
0736 1709 3117 5050 6080 7791 9482
0868 1926 3135 5122 6270 7847 9662
0889 1958 3199 5257 6534 7873 9703
0896 1965 3468 5378 6760 8136 9745
0955 2168 3528 5447 6763 8209 9810
1002 2424 3551 5449 6780 8356 9814
1059 2450 3725 5482 7132 8434 9874
1076 2716 3785 5577 7226 8470
1235 2771 3863 5781 7338 8628
1265 2781 4070 5867 7558 8703
1317 2827 4334 5881 7567 9073
1363 2877 4373 5958 7601 9278

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:19/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 631894
2nd Prize Rs.7000/- 23787
3rd Prize Rs.3500/-
05928 19422 19772 20232 21404
25042 32005 35347 52023 59640
4th Prize Rs.200/-
2693 4427 4538 4841 5083 5903 8412
8675 8789 8822
5th Prize Rs.100/-
1734 2058 4419 5103 7433 8367 8666
8773 9037 9921
6th Prize Rs.50/-
0098 1931 2679 4359 5650 7291 8911
0175 1937 2801 4483 5971 7469 8922
0450 1979 2826 4547 5989 7500 8983
0479 2051 2839 4577 6199 7519 9189
0608 2153 2944 4579 6375 7602 9262
0630 2201 2997 4596 6382 7672 9470
0833 2224 3032 4605 6437 7731 9854
0884 2310 3138 4833 6441 7745 9858
0973 2352 3210 4868 6479 7825 9937
0980 2375 3252 4873 6634 7864 9961
1315 2403 3259 4964 6865 8172
1371 2480 3392 4977 6879 8266
1461 2559 3865 5228 6941 8494
1545 2569 4007 5486 7023 8544
1918 2656 4112 5573 7086 8645

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 857273
2nd Prize Rs.7000/- 76476
3rd Prize Rs.3500/-
00571 02530 13677 32499 37997
62188 62362 77515 84216 84762
4th Prize Rs.200/-
1713 1722 1998 2103 2806 4408 6992
8614 9147 9972
5th Prize Rs.100/-
1242 1537 1840 2485 3921 5133 5932
8430 8640 9154
6th Prize Rs.50/-
0059 1353 3314 5088 6363 7654 9419
0178 1386 3413 5127 6455 7884 9460
0244 1691 3475 5238 6511 7979 9477
0365 1941 3552 5255 6525 8540 9493
0497 1959 3866 5274 6529 8602 9640
0514 2158 3951 5391 6619 8609 9641
0608 2394 3994 5459 6912 8660 9769
0674 2425 4002 5470 6922 8671 9861
0676 2484 4170 5592 7115 8857 9928
0715 2762 4220 5851 7167 8988 9974
0814 2872 4646 5905 7260 9080
0942 3005 4649 6018 7360 9088
1095 3068 4758 6070 7516 9285
1247 3136 4795 6089 7592 9386
1302 3224 4852 6103 7644 9414

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:19/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 483946
2nd Prize Rs.7000/- 51643
3rd Prize Rs.3500/-
02722 37272 38612 40023 45105
62221 67175 70225 73203 83893
4th Prize Rs.200/-
2277 2580 2776 5202 5408 5491 6331
6783 7516 7955
5th Prize Rs.100/-
1443 2509 4037 4325 5064 5784 7851
9078 9169 9317
6th Prize Rs.50/-
0049 1739 3790 4703 6829 8260 9475
0073 1949 3821 4755 6996 8331 9527
0271 2098 3905 4864 7002 8361 9539
0493 2294 3911 4911 7209 8388 9585
0579 2463 3931 5186 7245 8397 9611
0708 2595 3968 5201 7254 8478 9625
0952 2659 3975 5438 7374 8537 9630
0975 2834 4054 5687 7776 8638 9724
1030 2859 4118 5838 7829 8677 9899
1124 3047 4147 5858 7839 8723 9946
1156 3106 4152 5897 7875 8894
1313 3213 4238 6036 7930 8937
1451 3352 4442 6151 7975 9086
1470 3530 4451 6756 8144 9276
1694 3713 4525 6766 8203 9392

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 339825
2nd Prize Rs.7000/- 96300
3rd Prize Rs.3500/-
01392 28613 40110 43993 58446
58815 84331 85129 89526 93784
4th Prize Rs.200/-
0026 0679 2470 2575 2962 3808 6933
7882 8123 9907
5th Prize Rs.100/-
0206 0208 1178 1387 2818 5589 7293
7660 8575 9702
6th Prize Rs.50/-
0112 1795 2769 4367 5674 7161 8680
0295 1858 2783 4461 5711 7258 8874
0322 2119 2906 4487 5951 7277 9074
0610 2135 2996 4584 5976 7339 9147
0721 2170 3059 4718 6367 7446 9268
0839 2234 3095 4737 6368 7523 9579
0946 2320 3269 4822 6401 7534 9610
0947 2321 3537 4835 6629 7717 9632
1064 2326 3608 4963 6690 7916 9645
1205 2358 3618 5048 6786 8129 9890
1233 2390 3960 5100 6793 8391
1276 2680 4008 5207 6796 8521
1398 2721 4024 5239 6798 8583
1520 2734 4034 5291 6877 8618
1556 2748 4232 5664 7154 8622

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:19/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 129936
2nd Prize Rs.7000/- 55118
3rd Prize Rs.3500/-
37078 40592 58747 61561 64782
74396 76747 81672 84795 92044
4th Prize Rs.200/-
1905 2516 2700 3210 5126 6541 7706
8999 9574 9720
5th Prize Rs.100/-
0139 0393 1868 4529 4663 5447 5465
6261 9511 9902
6th Prize Rs.50/-
0128 1040 2226 4017 5788 7279 8915
0131 1105 2324 4134 6012 7383 8944
0164 1143 2364 4202 6202 7591 8949
0220 1345 2434 4385 6210 7678 8958
0282 1423 2633 4403 6317 7817 9117
0317 1541 2828 4427 6589 7876 9167
0373 1614 2899 4692 6720 7910 9535
0386 1741 2934 4750 6966 7922 9706
0518 1752 3048 5018 7064 7964 9785
0653 1962 3160 5359 7112 8060 9926
0739 2066 3238 5599 7127 8099
0748 2152 3373 5677 7128 8165
0833 2160 3538 5685 7133 8527
0865 2187 3914 5747 7226 8639
0970 2225 3967 5764 7257 8755

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 627736
2nd Prize Rs.7000/- 28208
3rd Prize Rs.3500/-
06465 09461 13880 36659 60014
60189 64139 68778 89547 89885
4th Prize Rs.200/-
0160 2820 3706 4179 5061 5492 8347
8421 8434 9615
5th Prize Rs.100/-
0181 0598 2315 2369 3507 3816 5104
7845 8689 9760
6th Prize Rs.50/-
0161 1551 2662 4615 6123 7471 9108
0162 1566 2686 4660 6151 7506 9474
0263 1700 2718 4919 6166 7605 9539
0341 1758 2803 5187 6619 7661 9564
0516 1839 3060 5205 6638 7724 9573
0532 1884 3453 5230 6681 7814 9593
0927 1968 3500 5298 6707 7912 9621
0939 1992 3568 5344 6749 8063 9661
0972 2219 3571 5457 6777 8194 9728
1065 2331 3713 5483 6892 8437 9795
1235 2440 3924 5498 6965 8504
1245 2452 4156 5596 7120 8505
1319 2498 4189 5657 7135 8517
1470 2594 4452 5937 7305 8534
1527 2625 4563 6006 7320 8749

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:19/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 845807
2nd Prize Rs.7000/- 35834
3rd Prize Rs.3500/-
02317 21483 43914 46182 55203
59004 59804 71570 73900 95564
4th Prize Rs.200/-
0775 1839 1867 4514 5787 6279 7545
7647 8638 8930
5th Prize Rs.100/-
1280 1552 2894 2914 4762 5389 5727
6147 6693 6871
6th Prize Rs.50/-
0138 1539 3495 4925 5823 7373 8712
0175 2238 3501 4974 6190 7420 8751
0211 2270 3540 5071 6227 7478 9119
0303 2346 3554 5133 6271 7494 9129
0304 2398 3584 5145 6300 7617 9297
0315 2554 3644 5158 6333 7718 9430
0324 2754 3758 5284 6357 8035 9505
0500 2994 3811 5287 6480 8040 9632
0563 3041 3830 5441 6531 8166 9679
0864 3116 3928 5452 6938 8501 9734
0936 3136 4240 5572 6984 8506
0959 3137 4324 5578 7005 8555
1441 3193 4551 5633 7042 8583
1475 3327 4642 5752 7153 8586
1506 3494 4886 5789 7318 8666

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 235623
2nd Prize Rs.7000/- 53514
3rd Prize Rs.3500/-
13360 18023 46818 49101 52548
60147 64086 81054 91072 95897
4th Prize Rs.200/-
1057 3264 4072 4291 8107 8371 8479
9222 9694 9741
5th Prize Rs.100/-
0244 0315 0522 1419 3368 3546 4936
5996 6629 8315
6th Prize Rs.50/-
0072 1449 2627 3919 5734 7492 8967
0101 1548 2733 4106 5739 7642 8976
0270 1567 2765 4139 6044 7726 8982
0515 1752 2875 4443 6114 7744 9065
0594 1793 3252 4505 6185 7902 9258
0770 1844 3271 4706 6233 8077 9300
0915 1949 3310 4727 6361 8291 9309
0935 2017 3313 4781 6387 8331 9354
0978 2050 3363 4941 6590 8379 9690
1121 2117 3649 5017 6896 8444 9747
1184 2208 3767 5112 7076 8460
1212 2287 3811 5203 7309 8461
1235 2368 3822 5288 7330 8629
1305 2428 3828 5574 7414 8734
1374 2625 3857 5615 7481 8931

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:19/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 952604
2nd Prize Rs.7000/- 74743
3rd Prize Rs.3500/-
17687 28741 39804 41342 41740
52994 63518 74305 85416 96561
4th Prize Rs.200/-
0310 0844 2852 3408 4662 5293 7000
7639 7799 8908
5th Prize Rs.100/-
0718 1084 2718 2838 3256 3282 5640
6091 9398 9505
6th Prize Rs.50/-
0012 2239 3254 4872 6496 8404 9031
0195 2256 3466 5003 6618 8434 9083
0348 2280 3556 5436 6639 8446 9208
0506 2407 3638 5462 6808 8467 9221
0618 2445 3751 5532 6843 8491 9255
0671 2494 3813 5589 7091 8576 9344
0872 2596 3898 5714 7610 8621 9436
1130 2724 3988 5734 7686 8640 9441
1257 2750 4048 5811 7748 8733 9478
1299 2800 4205 5879 7812 8751 9905
1576 2893 4548 5888 7845 8758
1911 2951 4557 6023 8043 8812
1939 2989 4636 6302 8191 8948
1971 3000 4703 6323 8203 8983
2166 3016 4834 6422 8400 8990

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 527938
2nd Prize Rs.7000/- 51987
3rd Prize Rs.3500/-
16593 27262 38341 38836 49322
51329 62440 73570 84628 95325
4th Prize Rs.200/-
0568 0909 1944 2361 2749 3890 6506
8376 8584 9162
5th Prize Rs.100/-
0341 1671 1876 2644 3118 3876 4180
4564 5266 9514
6th Prize Rs.50/-
0077 2040 3316 4493 5779 7117 8696
0322 2070 3372 4576 5836 7127 8948
0326 2218 3441 4589 5852 7142 9069
0347 2278 3489 4761 5884 7158 9181
0407 2323 3664 4850 5917 7214 9221
0463 2374 3725 4866 6019 7471 9469
0557 2394 3763 4907 6239 7647 9531
0668 2466 3771 4917 6288 7708 9533
1270 2474 3902 5071 6443 7921 9678
1340 2677 3927 5079 6464 8123 9808
1536 2711 4036 5376 6535 8281
1655 2729 4098 5404 6538 8372
1788 2856 4160 5594 6637 8413
1966 3093 4181 5637 6759 8539
1983 3230 4406 5759 6820 8682

# ప్రత్యేక హోదా

≫ చేస్తామని చెప్పారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర పునర్విభజన చట్టాలను అమలు చేయకుండ మోసం చేసిందని,ఏపికి ప్రత్యేక హోదా పదేళ్ల ఇస్తామని పార్లమెంట్ సాక్షిగా చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే హోదా ఇవ్వకుండ దాటేసిందని రాహుల్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపికి ప్రత్యేక హోదాను ఇస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు.

అలాగే తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నలుగుతున్న గోదావరి జలాల పంపకాల విషయంలో ఇరు రాష్ట్రాలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. దేశంలో ఒకే జిఎస్టీని అమలు చేస్తామని, జిఎస్టీ వల్ల దేశంలో జీన్స్ ఉత్పత్తికి పేరుగాంచిన బళ్లారి జీన్స్ పరిశ్రమ మూతపడిందన్నారు. ఇక మూడు రాజధానులపై మాట్లాడిన రాహుల్, రాజధాని రైతులు జోడోయాత్రలో నన్ను కలిశారని, రాజధాని కోసం వాళ్లు భూములు ఇచ్చినట్లు చెప్పారని, అమరావతి రాజధానికే కాంగ్రెస్ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలపై మాట్లాడిన రాహుల్, దేశంలో ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే ప్రజాస్వామ్యం ఉందని, ప్రజాస్వామ్యం బద్ధంగా ఎన్నికలు నిర్వహించి పార్టీ ప్రెసిడెంట్‌ను ఎన్నుకున్నామని చెప్పారు.

## అస్వస్థత

≫ సిఎస్ సమీర్‌శర్మ వైద్యచికిత్స నిమిత్తం ఆస్పత్రిలో ఉండటంతో ఆయన స్థానంలో ఇన్‌చార్జీగా ఇందనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను ప్రభుత్వం నియమించింది.పూర్తి అదనపు బాధ్యతలపై విజయానంద్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
63.10 కోట్లు
మరణాలు-65.74 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1940
మరణాలు - 4

**తెలంగాణలో**

తాజా కేసులు- 79
మృతులు -0

# అటవీశాఖ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ యువకులకు తీపి వార్తను ప్రభుత్వం తెలిపింది.అటవీశాఖ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. అటవీశాఖకు సంబంధించి ఎనిమిది ఫారెస్ట్ రేంజ్ ఆఫీసరు పోస్టులకు, సర్వే ల్యాండ్ రికార్డుల విభాగంలోని ఎనిమిది కంప్యూటర్ డ్రాఫ్ట్‌మెన్ పోస్టుల భర్తీకి నోటిఫకేషన్ విడుదల చేసినట్లు ఏపీపీఎస్సీ కార్యదర్శి హెచ్,అరుణ్‌కుమార్ తెలిపారు. నవంబరు 15 నుంచి డిసెంబర్ 5వ తేదిన వరకు దరఖాస్తు చేయవచ్చునని తెలిపారు.కంప్యూటర్ డ్రాఫ్ట్‌మెన్ పోస్టులకు నవంబరు 10 నుంచి 30వ తేది వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉందని వెల్లడించారు.వివరాలకు పిఎస్‌సి.ఏపీ.జీవోవి.ఐఎన్ అనే ఇంగ్లీషు అక్షరాలతో వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు ఏపీపీఎస్సీ పరిధిలోనే ఈ ఉద్యోగాల భర్తీ జరుగుతుంది.సాధ్యమైనంత వరకు ఈ సంవత్సరంతానికి ఈ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు సమాచారం.


Dhanteras & Diwali
DOUBLE
DHAMAKA
OFFER!
* నిబంధనలు వర్తిస్తాయి.
మీరు కొన్న బంగారానికి,
రెండింతల బరువుగల
వెండి ఉచితం!*
VAIBHAV®
JEWELLERS
Relationships, By Design
HDFC BANK
FESTIVE TREATS
Up to ₹5000/-* Cashback
On HDFC Bank Credit & Debit Cards
OFFER: 2% Cashback* I *Min. Transaction ₹50,000/-*
Validity: 1st to 31st Oct 2022 *T & C apply.
విశాఖపట్నం, 0891 666 7777 I గాజువాక, 0891 663 7779 I గోపాలపట్నం, 91009 82377 I అనకాపల్లి, 90320 77277 I పి.వి.ఎస్. ఎంపైర్, విజయనగరం, 83741 27711
బొబ్బిలి, 08944 254 777 I పార్వతీపురం, 08963 222 100 I శ్రీకాకుళం, 99897 63007 I కాకినాడ, ఫోన్: 0884 666 6640 I రాజమహేంద్రవరం, ఫోన్: 0883 660 1777
బాలాజీ రోడ్, తుని, ఫోన్: 99887 51777
MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED I Shop online @ www.vaibhavjewellers.com
#paramparavaibhavam

20-10Pg4 :Layout 1 10/20/22 11:52 PM Page 1



వార్త

ఎంతగా ప్రచారం చేసినా
అధర్మం ధర్మం కాదు.
-మహాత్మాగాంధీ

# కాగితాల్లోనే నదుల అనుసంధానం!

సుదీర్ఘకాలంగా సమీక్షలు, సమావేశాలు, చర్చోపచర్చలకు పరిమితమైన నదుల అనుసంధానం వ్యవహారంలో కొంత కదలిక వచ్చినట్లు కన్పిస్తున్నది. గోదావరి, కావేరి నదుల అనుసంధానానికి సంబంధించి మంగళవారం నాడు ఉన్నతస్థాయి సమావేశం కర్ణాటక రాజధాని బెంగళూరు కేంద్రంగా నిర్వహించారు. పది రాష్ట్రాలకు చెందిన నీటి పారుదల శాఖ విభాగాలతో ఆన్‌లైన్‌లో ఈ సమావేశం ద్వారా చర్చలకు శ్రీకారం చుట్టారు. ఈ అనుసంధానానికి సంబంధిత రాష్ట్రాలు సహాయ సహకారాలు అందిస్తూ కలిసి రావాలని జాతీయ నీటి అభివృద్ధిసంస్థ డైరెక్టర్ జనరల్ భూపాల్‌సింగ్ అభ్యర్థించారు. మొదటిదశలో నదుల అనుసంధానంలో భాగంగా గోదావరి, కావేరి ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించినట్లు డిజి వెల్లడించారు. దీనిపై గతంలో వచ్చిన అభ్యంతరాలు అన్నీ పరిగణన లోకి తీసుకొని వాటిని అధిగమించే విధంగా గోదావరి నదిపై సమ్మక్క బ్యారేజీ నుంచి నాగార్జున సాగర్ సోమ శిల కావేరి పరివాహక ప్రాంతానికి గోదావరి నీటిని తరలించేందుకు నూతన ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన ఆ సమావేశంలో వెల్లడించారు. గతంలో గోదావరి నీటి లభ్యతను బట్టి రెండువందల టిఎంసిలు మళ్లించా లని ఆనాడు అనుకున్నా ప్రస్తుతం దానిని నూటనలభై ఒక్క టిఎంసిలు కుదించినట్లు ఆయన ఆ సమావేశంలో స్పష్టం చేశారు. ఈసమావేశంలో పాల్గొన్న అన్ని రాష్ట్రాలు అంగీకరిస్తే రాబోయే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తా మని కూడా స్పష్టంచేశారు. అయితే గోదావరిలో ప్రాజెక్టుల వారీగా ఎక్కడెక్కడ ఏ మేరకు నీటి లభ్యత ఉందనే విషయం స్పష్టంగా తెలిసిన తర్వాత మళ్లింపు ఆలోచన చేయాలని తెలంగాణ అధికారులు కోరారు. అన్నింటికంటే ముందు దిగువన ఉన్న సీతారాం ప్రాజెక్టు అవసరాలను దృష్టిలో ఉంచుకొని గోదావరి, కావేరి అనుసంధానం ప్రక్రియ సవివర ఆలైన్‌మెంట్ ప్రతిపాదనను అందచేయా లని కోరారు. గోదావరి నీటిని కృష్ణాబేసిన్‌లోని నాగార్జున సాగర్‌లోకి తరలించిన తర్వాత ఆ నది పరిధిలోఉన్న రాష్ట్ర అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని తెలంగాణ అధికారులు వివరించారు. ప్రస్తుతం జాతీయ నీటి అభివృద్ధి సంస్థ రూపొందించిన ప్రతిపాదనలో సమగ్రమైన వివరాలు లేవని, గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌లోకి మళ్లిస్తున్నందున కర్ణాటకలోని బేడితి వరద అనుసంధానం వచ్చే పద్దెనిమిది టిఎంసిల తెలంగాణ వాటాను చేర్చాలని కూడా స్పష్టం చేశారు. ఇక నదీ జలాలపై తమకు ప్రత్యేక హక్కులు ఉంటాయని తాజా ప్రతిపాదనను రాష్ట్రానికి ఉన్న అపోహలు నివృత్తి చేయా ల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ కోరింది. సమ్మక్క బ్యారేజీ నుంచి మళ్లింపునకు సంబంధించిన ప్రతిపాదిత అజెండాలో తెలంగాణ హక్కుల గురించి ప్రస్తావించారే కానీ దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలవరం నుంచి నీటిని తీసుకుంటే సహకరిస్తామని వైకుంఠపురం బ్యారేజ్, నాగార్జున సాగర్, శ్రీశైలం, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా సోమశిల నుంచి కావేరి పరివాహక ప్రాంతానికి అనుసంధానం చేస్తే శాశ్వత కరవుపీడిత ప్రాంతమైన రాయలసీమకు కొంతవర కైనా న్యాయం జరుగుతుందని అభిప్రాయంవ్యక్తంచేశారు. గోదావరి జలాలున్న తమ వాటా నీటిని మళ్లించవద్దని చత్తీస్‌గఢ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇక రెండువందల ముప్పై టిఎంసిలు ఇస్తామని ప్రకటించి ఇప్పుడు తమ రాష్ట్రానికి ముప్పైఎనిమిది టిఎంసిలు కేటాయించడం పట్ల తమిళనాడు ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. అంతేకాదు శ్రీశైలం నుంచి చెన్నైకి తాగునీటి అవసరాలను తీర్చే పదిహేడు టిఎంసిలు ఈ వాటా కింద చేర్చవద్దని కోరారు. ఇక కర్ణాటక అధికారులు జోక్యం చేసుకుంటూ తమ రాష్ట్రానికి కేవలం 9.8 టిఎంసిలు కేటాయించడం సరికాదని ఈక్విటీ వాటాను కేటాయించాలని కోరారు. మొత్తంమీద సమావేశం అభ్యంతరాలు, సూచనలతో ముగిసింది. కేరళ, పుదుచ్చేరి, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాలు కేంద్ర ప్రతిపాదనలకు దాదాపు సానుకూలంగా స్పందిం చాయి. నదుల అనుసంధానం విషయంలో దశాబ్దాలుగా చర్చలే తప్ప అడుగు ముందుకుపడలేదని చెప్పొచ్చు. అయితే ప్రస్తుతం తీసుకువచ్చిన నూతన ప్రతిపాదనలపై భాగస్వామ్య రాష్ట్రాలను మెప్పించి, ఒప్పించేందుకు కేంద్రం కృషి చేయాల్సి ఉంది. గతంలో ఎన్నో ప్రతిపాదనలు వచ్చినా అవన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. ఒడిశా లోని మహానది నుంచి తమిళనాడులోని గుండార్ డ్యామ్ వరకు మొత్తం తొమ్మిది అనుసంధానాలను జాతీయ జలాభివృద్ధి సంస్థ ఏనాడో ప్రతిపాదించింది. మహానది, గోదావరి నుంచి నీటిని మళ్లిస్తేకానీ ఈ అనుసంధానాలు కార్యరూపం దాల్చే అవకాశాలు లేవు. మహానదిలో మిగులు జలాలు లేవని ఒడిశా ఆనాడే స్పష్టం చేసింది. మరొకపక్క గోదావరిలో మిగులు జలాలులేవని, మహానది నుంచి మళ్లిస్తే తమకేమీ అభ్యంతరం లేదని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన తర్వాత కూడా రెండు తెలుగు రాష్ట్రాలు అదే కోణంలో అడుగులు వేస్తున్నాయి. ఇలా ఎన్నో నదుల అనుసంధానం ప్రతిపాదనలు దశాబ్దాల తరబడి చర్చలు, సంప్రదింపులు, అధ్యయనాలే తప్ప కార్యరూపం దాల్చడం లేదు. ఈ అనుసంధానాల్లో అత్యంత చిన్నదైన కెన్-బెట్వా ప్రాజెక్టు ఎన్నోచర్చల అనంతరం 2009లో కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. కాగితాల మీదనే తప్ప ఇప్పటికీ పూర్తికాలేదని చెప్పొచ్చు. ఇప్పటికైనా రాష్ట్రాలు, అటు కేంద్రం సమన్వ యంతో వ్యవహరించి ఆయా రాష్ట్రాలకు నష్టం జరగ కుండా మెప్పించి, ఒప్పించగలిగితేనే ఈ అనుసంధానం కార్యక్రమం వాస్తవ రూపం దాలుస్తుంది.

మంచి దేశాన్ని నిర్మించాలంటే ముందుగా మనం మంచి పౌరుల్ని తయారు చేయాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

పొరపాట్లు జీవితంలో ఒక భాగమే. విద్య, వ్యాపారం, క్రీడలు దేంట్లోనైనా మనం నేర్చుకునేది మన పొరపాట్లనుండే.



బిల్‌గేట్స్

## ప్రజావాక్కు



### ఆహారపదార్థాల కల్తీ

తెలుగురాష్ట్రాల్లో ఆహార పదార్థాల కల్తీ విపరీతంగా పెరిగి పోతూ ఉన్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్ల లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తూ ఉన్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులుకలపడం, మసాలాలు అధికం గా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్ కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ ఉన్నారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల వారు ఇష్టాను సారం పదార్థాలు తయారుచేసి విక్రయిస్తూఉన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు ఏకం కావాలి!

ప్రజా సమస్యలపై కలిసి పోరాటం చేయడానికి తెలుగుదేశం, జనసేన పార్టీలు ముందుకు రావడం శుభపరిణామం. రాష్ట్ర, కేంద్ర పాలకుల నిరంకుశఅప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక విధా నా లపై పోరాటం చేయడానికి లౌకిక, ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకం కావాలి. ఎంతో రాజకీయ అనుభవం, పరిణితి ఉన్న తెలుగుదేశం అధినేత ఇందుకు చొరవ చూపాలి. ఆయా పార్టీల శ్రేణులు రాష్ట్రంలో, దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఒకబృహత్తర ఆశయంకోసం ఎటువంటి అరమరి కలు లేకుండా కలిసి పనిచేయాలి. అలాగే నేతలు కూడా సమన్వయంతో ఎటువంటి విభేదాలు తలెత్తకుండా పరస్పర చర్చలతో ఐకమత్యాన్ని సాధించాలి. ఇది మరో స్వాతంత్ర్య పోరాటం. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. ప్రజాస్వామ్య పరిరక్షణే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గుంతలను పూడ్చాలి

గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కడచూసినా రహదారులు గుంత లమయంగా ఉంటున్నాయి. గుంతలను పూడ్చేందుకు చాలా గ్రామాల్లో, పట్టణాల్లో తగిన చర్యలు తీసుకోవడం లేదు. గుంతల మయమైన రోడ్లపై వాహనాలను డ్రైవింగ్ చేయడం అనారోగ్య సమస్యలకుదారితీస్తుంది. వాహనాల విడిభాగాలు దెబ్బతింటున్నాయి. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా రహదారులపై గుంతలను పూడ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### రాయితీని పునరుద్ధరించాలి

జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రైల్వేశాఖ ప్రయాణాలలో రాయితీని కల్పించేది. ఈ రాయితీ స్లీపర్ తరగతిలో 75 శాతం వరకు ఉండేది. కరోనా నేపథ్యంలో ఈ రాయితీని నిలిపివేశారు. అప్పట్లో క్రీడా పోటీలు జరగకపోవడంతో క్రీడాకారులు ఇబ్బందిపడలేదు. ఇప్పుడు అన్ని చోట్ల క్రీడాపోటీలు జరుగుతున్నా ప్రయాణంలో రాయితీ లేకపోవడంతో క్రీడాకారులకు ప్రయాణం భారంగా మారింది. గ్రామీణ, పేదవిద్యార్థులే క్రీడల్లో ఎక్కువగా రాణిస్తూ ఉంటారు. వీరికి క్రీడా సంఘాలు దాతల సహకారంతో క్రీడా దుస్తులు, ప్రయాణ, ఇతర ఖర్చులు ఏర్పాటు చేస్తుంటాయి. ఖర్చులు భరించలేక క్రీడాకారులు దూరప్రాంతాలలో జరిగే క్రీడాపోటీలలో పాల్గొనలేకపోతున్నారు. లాభాలబాటలో నడుస్తు న్న రైల్వేశాఖ క్రీడాకారులకుఇచ్చే రాయితీనిపునరుద్ధరిం చాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఫ్లెక్సీల నిషేధం తగదు

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్లెక్సీలను నిషేధించడం తగదు. పర్యావరణం, పరిశుద్ధత పేరుతోఫ్లెక్సీల నిషేధంచేయడం హాస్యాస్పదంగా ఉంది. ప్లాస్టిక్ నిషేధం సరైనది కానీ ప్రజలు ప్రతిదినం ప్లాస్టిక్ వస్తువులను వినియోగించక తప్పదు. గృహోపకరణాలలో ప్లాస్టిక్ వినియో గం పెరగడం జరుగుతుంది. వాటన్నింటినీ నిషేధించాలని చూస్తే తగదు. వీలైతే ప్రభుత్వం ప్లాస్టిక్‌ను వేడి చేసి కరిగించి రీ సైక్లింగ్ చేస్తే బాగుంటుంది. తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ నిషేధం ఇప్పటికీ అమలులో ఉంది. కావున ఎందరికో ఉపాధి కల్పిస్తున్న ఫ్లెక్సీలను నిషేధం మానుకోవాలి.

-డి చాంద్‌బాషా, కర్నూలు

### మాట తప్పారు!

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆళ్లగడ్డ సభలో రైతులకు ఎంతో చేస్తు న్నట్లు చెబుతున్నారు. ఎన్నికల వాగ్దాన పత్రంలో ప్రతి సంవత్సరం మే మాసంలో ప్రతిరైతుకు 12,500 సహా యం అందిస్తామనిచెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రూ.7,500 మాత్రమే ఇస్తున్నారు. అదీ మే మాసంలో కాకుండా రెండు దఫాలుగా ఇస్తున్నారు. ఈ అరకొర సహాయంతో రైతుకు పెద్దగా ప్రయోజనం లేదు. మరోవైపు డీజిల్, ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల ధరలు రెట్టింపు అయ్యాయి. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల విషయంలో మడమ తిప్పినట్లే!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పేదల విద్యకు పెద్ద పీట!

**ఏదేశమైనా, ఏప్రాంతమైనా భవిష్యత్తులో అభివృద్ధి పథంలో నడవాలంటే విద్యావిధానంలో సమూలమైన మార్పులు అవసరం. ఈ మార్పుల ద్వారానే పేద విద్యార్థులకు విద్యద్వారా గొప్ప మార్గాలను ఏర్పాటుచేయడానికి జగన్ సర్కార్ ముందుకువెళుతుంది. ఇందులో భాగంగానే నాడు- నేడు, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతిదీవెన, తరగతుల విలీనం, ఎన్ఇపి అమలు, ప్లస్‌టు తరగతులు అమలుపరచ డం, ఇంగ్లీష్ మీడియం అమలుపరచడం, బైజూస్ ఒప్పందాలు, టాబ్ పంపిణీలాంటి అనేక సంస్కరణలు చేయడంద్వారా ఎపిప్రభుత్వం పేదవిద్యార్థుల విద్యకు పెద్దపీట వేసినట్లు భావించాలి.**

వివి రమణ

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు విద్యార్థులు చాలా ఆసక్తి కనబరిచే రోజులు వచ్చా యి. మధ్యతరగతి కంటే పైన ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు ప్రభుత్వ విద్యాలయాలలో చదివించేందుకు తపన పడుతున్నారు. అందుకే కొన్ని చోట్ల పాఠశాలల్లో హౌస్‌ఫుల్ బోర్డులు కూడా అడ్మిషన్స్ సమయాలలో చూశాం. వీటికి కారణం ఏపి ప్రభుత్వం చేస్తున్న విద్యాశాఖలో సమూలమైన మార్పులే. ప్రాథమిక స్థాయి నుండి కాలేజీ స్థాయి వరకు ప్రభుత్వ సంస్థలలో చదివేందుకు ప్రభుత్వం ఎన్నోరకాల మార్గాలను కల్పిస్తుంది. పేద రికంతో ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరంగా ఉండే పరి స్థితి లేకుండా ఉండటానికి ఎపి ప్రభుత్వం కృషి చేస్తున్నది. నిజం చెప్పాలంటే విద్యార్థులకు చదువుకోవాలనే తపన ఉండాలే కానీ వారి చదువుకు ఎటువంటి సమస్య కూడా లేకుండా సాఫీగా సాగి పోవుటకు మంచి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని నిక్కచ్చిగా చెప్పవచ్చు. మొదటగా మనం గమనించినట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సర్కార్ ఏర్పడిన వెంటనే పేదల విద్య అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బడులలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని పూనుకున్నారు. ఇందులో నీటిసదుపాయాలతో కూడిన మరుగుదొడ్లు, ఫ్యాన్లు, డ్యూయల్ డస్కులు, బెంచీలు, కుర్చీలు, బీరువాలు, టేబుళ్లు, గ్రీన్‌చాక్ బోర్డులు, టీవీలు అందమైన పెయింటింగ్, ఇంగ్లీష్ ల్యాబ్, డిజిటల్ తరగతులు, అన్నిరకాల సదుపాయాలతో కార్పొరేట్ హంగులతో ప్రభుత్వ పాఠశాలలో ఇంత సదుపాయాలు కల్పిం చడం అనేది పేద విద్యార్థులకు పెద్దపీట వేసినట్లే కదా. నాడు, నేడు తొలిదశ కింద 15,715స్కూళ్లలో సదుపాయాలను కల్పిం చగా గతేడాది ఆగస్టు16న సిఎం వీటిని జాతికి అంకితం చేశారు. ప్రస్తుతం రెండో విడత నాడు, నేడు పనులు జరుగుతున్నాయి. రెండవ భాగంలో స్కూళ్లతోపాటుగా కాలేజీలు, హాస్టళ్లు, భవిత కేంద్రాలు, డైట్‌తోపాటు శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లు కూడా అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయి. ఇవి తొలివిడతతో కలుపుకొని 61,661 విద్యాసంస్థలు అభివృద్ధివైపు పయనిస్తుంది. మరో విషయాన్ని గమనించినట్లయితే ప్రాథమిక తరగతి నుండి ఇంటర్ వరకు అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థులను పాఠశాలకు రప్పించి వారికి మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి ప్రభు త్వం ఎంతో కృషి చేస్తుంది. ఈ సందర్భంలో విద్యార్థుల తల్లి దండ్రులు ఎక్కడా కూడా పేదరికంలో బాధపడి తమ పిల్లలను చదువుకు దూరం చేయడానికి వీలులేకుండా ప్రభుత్వం అమ్మఒడి పథకం తీసుకొచ్చింది. దీంతో ప్రతివిద్యార్థి తల్లికి 15వేల రూపా



యలను తమ ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. అంతేకా కుండా పాఠశాల ప్రారంభంలోనే జగనన్న విద్యాకానుక రూపంలో విద్యార్థులకు క్వాలిటీ బుక్స్, బ్యాగ్, మూడుజతల యూనిఫామ్‌లు, బూట్లు, టై, బెల్టులు, డిక్షనరీలు ప్రతివిద్యార్థికి ప్రభుత్వం అంది స్తుంది. మరిలాంటి గొప్పకార్యక్రమాలు చేస్తుంటే విద్యార్థులకు విద్య కోసం ప్రభుత్వం పెద్దపీట వేసినట్లే కదా. మరో విషయాన్ని గమ నించినట్లయితే ఉన్నతవిద్య చదవాలన్న ఆసక్తికలిగిన విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనిస్తుంది. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ద్వారా ఆర్థికంగా వెనుకబడినవర్గాలకు ప్రభుత్వం సహాయం అంది స్తుంది. ఈ పథకాలు పొందేందుకు అర్హత ఉన్న విద్యార్థులు అన్ని కోర్సులకు చెల్లించేఫీజును తిరిగివిద్యార్థులకే చెల్లించాలన్న లక్ష్యం తో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ సంవత్సర కాలంలోజగనన్న విద్యాదీవెన ద్వారా 24.74 లక్షల మంది విద్యార్థులకు 8,365 కోట్ల రూపాయలు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లింపులు జరిగాయి. జగన్న వసతి దీవెన కింద 18.77 లక్షల మందికి 3349.57 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అమ్మఒడి పథకం ద్వారా ఈ మూడేళ్లలో 44.5 లక్షల మందికి వారి ఖాతాలో 19,617.60 కోట్ల రూపాయలు జమ చేశారు. ఈ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 98శాతం మందికి విద్య అందుబాటులోకి వచ్చిం దని నీతి ఆయోగ్ తన నివేదికలో పేర్కొంది. కేవలం రెండు శాతం కంటే తక్కువమంది మాత్రమే ప్రాథమికవిద్యకు దూరంగా ఉన్నా రని తేల్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదల విద్యకు పెద్ద పీట వేసినందు వల్లే కదా రాష్ట్రంలో మారుమూల ప్రాంతంలో ఉన్న విద్యార్థులు కూడా విద్యకు దగ్గరయ్యారు. విచిత్రం ఏమిటంటే ఇక్కడ క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి తరగతులు విలీనం చేస్తుంటే దీన్ని కొంతమంది అడ్డుపడుతున్నారు. తరగతుల విలీనం వలన కలిగే ప్రయోజనాల విలువతెలియక కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు అడ్డుకోవడం చూస్తే వారిపిల్లల భవిష్యత్తుకు వారే అడ్డుతగులుతున్నారనిపించే పరిస్థితి కనబడుతుంది. ఒక మంచి పని వంద మంచి పనులు చేయిస్తుందనేది సత్యం. ఎపి ప్రభుత్వం పేద విద్యార్థులకోసం విద్యలో పెద్దపీట వేసిన క్రమంలో తాజాగా కేంద్రప్రభుత్వం కూడా విద్యావిధానంలో కొంతవసతులు చేకూర్చ బోతుంది. కేంద్రప్రభుత్వం ఐదేళ్ల కాల పరిమితిలో 14,500 పిఎంశ్రీ స్కూళ్లను దేశవ్యాప్తంగా ఏర్పాటుచేయాలని నిర్ణయిం చింది. ఇది కూడా శుభప్రదమే కదా. ఏదేశమైనా, ఏ ప్రాంతమైనా భవిష్యత్తులో అభివృద్ధి పథంలో నడవా లంటే విద్యావిధానంలో సమూలమైన మార్పులు అవసరం. ఈ మార్పుల ద్వారానే పేద విద్యార్థులకు విద్యద్వారా గొప్ప మార్గాలను ఏర్పాటుచేయడానికి జగన్ సర్కార్ ముందుకువెళుతుంది. ఇందులో భాగంగానే నాడు-నేడు, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, తరగ తుల విలీనం, ఎన్ఇపి అమలు, ప్లస్‌టు తరగతులు అమలుపరచ డం, ఇంగ్లీష్ మీడియం అమలుపరచడం, బైజూస్ ఒప్పందాలు, టాబ్ పంపిణీలాంటి అనేక సంస్కరణలు చేయడంద్వారా ఎపిప్రభుత్వం పేదవిద్యార్థుల విద్యకు పెద్దపీట వేసినట్లు భావించాలి. ●

# శబ్దకాలుష్య నివారణకు చర్యలేవి!



పూసాల సత్యనారాయణ

విలాసాలతో మనిషి తన మెడకుతానే ఉచ్చు బిగిం చుకొంటున్నాడు. పెరుగు తున్న నాగరికతకు విరుగుతున్న ఆరోగ్యాలు తోడైనాయి. మనిషికో కారుంటే రోడ్లపై తిరుగేదెట్లా? చివ రికి మిగిలేది మనిషి ప్రాణాలు కాదు కదా! వాహనాలు మాత్రమే. అది ప్రభుత్వాలు గమనించాలి. మనిషిలో మార్పురావాలి అప్పుడే మనిషి బతికి బట్టకట్టవచ్చు. శబ్దకాలుష్యంతో బిపి పెరగడం, వినికిడిలోపం మానసిక సమ స్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించిన సం బంధిత అధికారులు చర్యలు చేపట్టకుండా ఉండడం వారి నిర్ల క్ష్యానికి నిలువుటద్దం. సరుకులను మోసుకొని వచ్చే భారీ వాహ నాలను ట్రావెల్స్ బస్‌ల రాకపోకలను రాత్రిపూట అనుమతించ కుండా ఉంటే హారన్‌లు మ్రోగేనా! శబ్దం45 డిసిబుల్స్ ఉండా ల్సింది 68 శాతం మించి ఉండడం అత్యంత ప్రమాదకరం కాదా! రవాణా వాహనాలు పరిశ్రమలు నిర్మాణరంగ కార్యక్ర మాలు, లౌడ్‌స్పీకర్లు, డిజేహోర్లు, మొదలైన వాటిని నియం త్రించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కాక మరెవ్వరిది? ఇంట గెలిచి రచ్చ గెలుపు అప్పుడే బంగారు తెలంగాణ అవుతుంది. మనిషి ఉంటేగా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో లబ్ధి పొందేది! గ్రేటర్ నిర్మాణ రంగంశరవేగంగా విస్తరిస్తుండడంతో బోరుబావుల తవ్వకం లోడర్‌లో డంపర్లు లాంటి కాంక్రీట్ మిక్సింగ్ యంత్రా ల వినియోగం పెరిగింది. వీటినుండి అధిక శబ్దాలు కాలుష్యాన్ని సృష్టిస్తున్నాయి. ట్రాఫిక్ జంక్షన్‌లలో వాహనాలు ఆగినప్పుడు హారన్ల మోతలు పెరుగుతున్నాయి. ఉద్యోగులు రోడ్ల మీదనే ఎక్కువ సమయం గడపడం ద్వారా శబ్దకాలుష్యంతో ముప్పు పొంచి ఉందని పర్యావరణవేత్తలు వైద్యులు చెబుతున్నా అన్ని నివాస ప్రాంతాలలో శబ్దకాలుష్య నియంత్రణ అమలులో ఉన్నా దానిని పాటించకపోవడం వలన అనారోగ్యానికి గురికాకుండా తప్పడం లేదు. అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపాలి. సమూలంగా మార్పు రావాలి. హైదరాబాద్‌కు వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డ్ రావడం తెలంగాణకు గర్వకారణం. పచ్చదనం ఔటర్ రింగ్‌రోడ్ చుట్టూ పెంచి పోషించి శభాష్ అనిపించుకున్న ప్రభుత్వానికి శబ్దకాలుష్యం కూకటివేళ్లతో పీకేయడం ఒక లెక్క లోకి రాదు. ఇది గమనించదగిన విషయం. ఇంతవరకు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏమి చేస్తున్నట్లు? తెలంగాణ



రాష్ట్రరాజధాని రోడ్లపై నిత్యం50లక్షల నుంచి 60లక్షల వాహ నాలు తిరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం 15ఏళ్లు దాటిన రవాణా వాహనాలను అధికారులు నియంత్రించాల్సిఉంది. కాలం తీరిన వాహనాలను నియంత్రించడంలో అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. దీనికంతటికి అవినీతి అధికారుల నిర్వాకం కారణం అని చెప్ప వచ్చు. వాహన కొనుగోలు నిషేధం చేసి నెలకొక్కసారి లాక్‌డౌన్ విధించితే కాలుష్యం పోయి వాతావరణం కడిగిన ఆణిముత్యం కాదా! ఉరుకుల పరుగుల జీవితం చిన్నది మరింత చిన్నది చేసు కోవడం స్వయం కృతాపరాధం కాక మరేమిటి? దగ్గరి ప్రయా ణాలలో సైకిల్ ఉపయోగించితే ఇంధనం వ్యయం తగ్గించి కాలు ష్యం కాకుండా చేయవచ్చుకదా! చెప్పేవారే కానీ అమలుకు నోచు కోవడం లేదు. కాలం చెల్లిన ఆర్టీసీ డొక్కు బస్‌లు వేలాది పాత రవాణా వాహనాలు రోడ్లపై తిరుగుతుంటే రవాణా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు ఉన్నారు. అవినీతి అధికారులు పరోక్షంగా శబ్దకాలుష్యం పెంచిప్రజలకు అనారోగ్యానికి పరోక్షం గా కారణంఅవుతున్నారు అని ఘంటాపథంగాచెప్పవచ్చు. మరో విధంగా చెప్పాలంటే వారునేరస్తులుగా కూడా పరిగణించవచ్చు. అధికంగా నమోదవుతున్న శబ్దకాలుష్యం వలన కంటికి కనిపిం చని బ్యాక్టీరియా నేరుగా ఊపిరితిత్తులోకి పోయి అక్కడే స్థిరపడి అనారోగ్య సమస్యలు కారణమవుతున్నాయి. దుమ్ము, ధూళి నగరాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మాస్కులు ధరించడంబొత్తిగా మానేశారు. అయినప్పటికీకూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రోడ్లపై చెత్తనునిర్మాణ పనులు తదితర కార్యకలాపాల వల్ల గాలిలోకి నిత్యం హైడ్రోజన్ ఆక్సైడ్లు కార్బన్ మోనాక్సైడ్ తదితర 45రకాల కాలుష్య ఉద్గా రాలు విడుదల అవుతున్నట్లు తెలుస్తుంది. కేంద్రకాలుష్య నియం త్రణ మండలినిర్దేశిత పరిమితుల ప్రకారం ఘనపుమీటర్ గాలిలో దీనితీవ్రత 40 మైక్రోగ్రాములు మించరాదు. నగరంలో ప్రాంతా ల్లో పిసిబి కాలుష్య నమోదు కేంద్రంలో ఈఏడాదిలో ఇప్పటి వరకు సిఎం 2.5 తీవ్రత ఎలా ఉందంటూ లెక్కతీయగా చాలా చోట్ల నిర్దేశిత మార్క్‌కంటే అధికంగా నమోదైనట్లు గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. దీనికి నివారణ చర్యలు చేపట్టవలసిన అవ సరం ఉంది. ఆస్పత్రులు పాఠశాలల గోడలను అధిక శబ్దాలను నిరోధించే జిప్సం బోర్డులు ఫైబర్ గ్లాస్ ఇన్సులేషన్లతో తప్పు చేస్తే దాని లోపలికి చేరకుండా ఉంటుంది. ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి. గ్రీన్ బెల్ట్‌ను అధికంగా ఏర్పాటు చేయాలి. అధిక శబ్దాలను గ్రహించేందుకు హరిత వాతావరణం తోడ్పడుతుంది. నిర్మాణాలను కట్టడి చేయాలి. ఏవ్యక్తి అయినా 8గంటల పాటు 85 డేస్ మించిన శబ్దం వినకుండా జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలి. ●

# షర్మిల పార్టీ తెలంగాణలో హిట్టవుతుందా?



రమాప్రసాద్ ఆదిభట్ల

దివంగత వైఎస్సార్ తనయ షర్మిల తెలంగాణ రాష్ట్రం లో వైఎస్సార్ తెలంగాణ (వైఎస్సార్ టీపీ) పార్టీని స్థాపిం చేరు. వైఎస్సార్ ఆశయాలను తెలం గాణలో బతికించడమే తన పార్టీ అజెండా అని చెబుతున్నారు. తెలం గాణలో రాజన్న రాజ్యం మళ్లీ తీసు కురావడమే తన లక్ష్యమని నొక్కి వక్కాణిస్తున్నారు. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచే, ప్రస్తుత తెరాసా ప్రభుత్వాన్ని తూర్పారపడుతున్నారు. పేరుపెట్టి ఘాటుగా ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఎండగడుతున్నారు. కెసిఆర్‌ది కుటుంబ పాలనంటూ బాణాలు సంధిస్తున్నారు. నిరుద్యోగులకు సంఘీభావం గా, ప్రతి మంగళవారం షర్మిల దీక్షలు చేస్తున్నారు. పాదయాత్ర చేస్తున్నారు. నిజానికి ఓ కొత్త రాజకీయ పార్టీ విజయవంతం కావా లంటే, అక్కడ రాజకీయ శూన్యత ఉండాలి. మరో పార్టీ అవశ్య కతకు దోహదం చేసే సహజసిద్ధ రాజకీయ స్పేస్ ఉండాలి. ఆ శూన్యతను లేక స్పేస్‌ని భర్తీ చేయగలదనే నమ్మకాన్ని కొత్తగా వచ్చిన పార్టీ కలిగించగలగాలి. అందుకు తగ్గట్టు ఆ పార్టీ విధి విధానాలు ఉండాలి. పార్టీ నిర్మాణం జరగాలి. ముఖ్యంగా సదరు కొత్త పార్టీ వచ్చిన టైమ్ (సమయం), టైమింగ్ ( సందర్భం) పార్టీ విజయానికి సహాయకారి అయ్యేలా అనుకూలంగా ఉండాలి. అన్ని అనుకూలతలు చూసుకునే షర్మిల పార్టీపెట్టేరా? కొత్త పార్టీ ఆవి ర్భావానికి అవసరమైన రాజకీయ శూన్యత తెలంగాణలో ఉందా? పార్టీకి అవసరమైన సరకూ సరంజామా అంతా ఏర్పాటు చేసుకునే బరిలో షర్మిల పార్టీ పెట్టేరా? ఇత్యాది అంశాలు పరిశీలిద్దాం. ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలోని తెరాసా తెలంగాణలో చాలా బలంగా ఉంది. కెసిఆర్ నాయకత్వ పటిమతో తనదైన ముద్రతో పాలన కొనసాగిస్తున్నారు. లోపాలు ఏవైనా ఉంటే ఏదోరకంగా ప్రజల హృదయాలను గెలుచుకునే రాజకీయనైపుణ్యం, చతురత కెసిఆర్‌కు ఉంది. ఏ మాత్రం అవకాశం దొరికినా, చొచ్చుకుపోడా నికి, కాంగ్రెస్ బిజెపి నేనంటే నేనని పరుగులు పెడుతున్నాయి. ప్రణాళికలు రచించుకుంటున్నాయి. పోటీపడుతున్నాయి. పైగా కాంగ్రెస్ బిజెపిలు రెండూ జాతీయ పార్టీలు. పైగా బిజెపి కేంద్రం లో అధికారంలో కూడాఉంది. ఎంఐఎం తమ ఇలాఖాలోఎప్పుడూ పూర్తిపట్టు ప్రదర్శిస్తోంది. దానికితోడు తెరాసా, ఎంఐఎంల మధ్య రాజకీయ పొత్తు కూడాఉంది. ఎంత కాదన్నా, ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు, సపోర్ట్ ఇచ్చిన పార్టీగా బిజెపికి హిస్టరీ ఎంతో కొంత ఉండనే ఉంది. పైగా కాంగ్రెస్‌కు, బిజెపికి మంచి కేడర్, అనుభవం ఉన్న నాయకులుఉన్నారు. అవసరమైన లోపాయి కారీ ఒప్పందాలు ఉంటూనే ఉంటాయి. సహజమైన అంతర్గత కలహాలు కాంగ్రెస్‌లో షరామామూలే. ఇదీ తెలంగాణ ప్రస్తుత రాజకీయ ముఖచిత్రం. ఈ నేపథ్యంలో బలమైన ఓ ప్రాంతీయ పార్టీని, రెండు జాతీయపార్టీలను కాదని, మరో కొత్త ప్రాంతీయ పార్టీవైపు ప్రజల ఆసక్తి చూపుతారా? అంటే అవునని సమాధానం ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఇంతవరకు షర్మిల పార్టీ నిర్మాణం అంత ఫలవంతంగా జరగలేదనే చెప్పాలి. పేరున్న నాయకులు



ఎవరూ షర్మిల పార్టీలో లేరు. వైఎస్సార్ మీద గౌరవం, అభిమా నం ఉన్నవారు ఎందరో తెలంగాణలో ఉన్నా, వారు షర్మిల పార్టీ లో చేరేందుకు ఆసక్తి చూడడం లేదు. పైగా అవగాహన, అనుభ వం, ఇమేజ్ ఉన్న ఇందిరా శోభన్ లాంటి ఒకరిద్దరు షర్మిల పార్టీ లోకి వెళ్లినా, కొద్దికాలంలోనే వారూ షర్మిల పార్టీకి రాజీనామా చేసేరు. వైఎస్సార్ సతీమణి విజయమ్మ ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంస్మరణ సభకు, స్వయంగా విజయమ్మ ఆహ్వానించినా, కెవిపి రామచంద్రరావు, ఉండవల్లి అరుణకుమార్, రఘువీరా లాంటి నలుగురైదుగురు తప్ప ఇతర పార్టీల్లో ఉన్న పేరున్న వైఎస్సార్ సన్నిహితులు ఎవరూ హాజరు కాకపోవడం విశేషంగా చెప్పాలి. ఇక షర్మిల తెస్తానంటున్న 'రాజన్న రాజ్యం' రాజన్న రాజ్యం అనేది నిజానికి లాభం చేకూర్చే బ్రాండెడ్‌నేమే. అయితే ఆ బ్రాండ్ ఇమే జ్‌ను జగన్మోహన్‌రెడ్డి తెగువతో ఆంధ్రాలో ఉపయోగించేసుకు న్నారు. ఆంధ్రాలో తురుపు కార్డు అయిన వైఎస్సార్ కార్డును, షర్మిల ఓ దశాబ్దం తర్వాత, తెలంగాణలో ఉపయోగిస్తానంటే తెలంగాణ సమాజం ఆదరిస్తుందా? వైఎస్సార్ కార్డును జగన్ వాడిన తీరు, సమయం, సందర్భం, టైమింగు ఫేక్టర్ తదనంతర పరిణామాలు జగన్‌కు బాగా కలిసి వచ్చాయి కూడా. పన్నెండు సంవత్సరాల తర్వాత తెలంగాణలో 'రాజన్న రాజ్యం' అంటున్న షర్మిలకు టైమ్, టైమింగ్ ఫేక్టర్‌లు కలిసి వస్తాయా అనేదీ చెప్ప లేం. నిజానికి పార్టీ పెట్టేంత వరకు, తెలంగాణ కోసం షర్మిల ప్రత్యేకంగా మాట్లాడింది ఏమీలేదు. ఉన్నట్టుండి ఇప్పుడు రాజన్న రాజ్యాన్ని తలకెత్తుకుంటే ప్రజలు ఆదరిస్తారా? అన్నది మరో సందే హం. పైగా షర్మిలకున్న ఆంధ్రా ముద్ర ఆమెకి అడ్డంకిగా మారు తుందా? తెలంగాణ సమాజం షర్మిలను తెలంగాణ వ్యక్తిగా పరి గణిస్తుందా? ఆదరిస్తుందా? అనేవి మరికొన్ని ప్రశ్నలు. వైఎస్సా ర్‌ను తెలంగాణ ద్రోహి అని, అవసరమైన ప్రతిసారీ ఉద్దేశపూర్వ కంగా కావాలని ఆడిపోసుకునే ఇతర పార్టీలు ఈ అంశాన్ని తెలం గాణ సెంటిమెంట్‌కు ముడిపెట్టి షర్మిలకు వ్యతిరేకంగా వాడు కోవా? తెలంగాణ హక్కులను కాపాడుకోవడానికి, పక్క రాష్ట్రంతో తలపడవలసిన పరిస్థితులు భవిష్యత్తులో తలెత్తవచ్చు. ఆ సంద ర్భంలో అన్న జగన్ ఆంధ్రాలో అధికారంలో ఉండగా, తెలంగాణ లో చెల్లికి అధికారం అప్పగించడానికి, తెలంగాణ సమాజం సిద్ధ పడుతుందా? సందేహమే అంటున్నారు పరిశీలకులు. అంతేకాకుండా తెలంగాణలో వేళ్లలోంచి పాతుకుపోయిన కెసిఆర్‌ను పకడ్బందీ వ్యూహాలతో కట్టడి చేసే సత్తాషర్మిలకు ఉందా? షర్మిల అదృశ్య శక్తుల బాణం అనే అనుమానాలు, అపోహలు కొందరికి ఉన్నాయి కూడా. ఇక జన్మతహ వచ్చిన ఆమె మతం అంశాన్ని భర్త బ్రదర్ అనిల్ మత ప్రచారకులు అనే అంశాన్ని, హిందూ అనుకూల శక్తులు వివాదం చేసి, హిందూ అనుకూల ఓట్లను ఆమెకి దూరం చేసే ఆస్కారమూ ఉంది. ఇదిలా ఉండగా మేం అధికారానికివస్తాం. ముఖ్యమంత్రి అవుతాం అని షర్మిల పదేపదే అంటుండటం, పదవీ కాంక్షే షర్మిలకు ముఖ్యమనే తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి వెళ్లే ప్రమాదమూ లేకపోలేదు. పైగా 'రాజన్నరాజ్యం' అనేఏకైక అజెండా తో యావత్తు తెలంగాణ సమాజాన్ని షర్మిల ఆకట్టుకోగలరా? ఇలా ఎన్నోప్రశ్నలు. ఎన్నెన్నో సందేహాలు. మరెన్నో ఛాలెంజ్‌లు. పైగా తెలంగాణలో పార్టీపెట్టే విషయంలో అన్న జగన్‌తో వచ్చిన అభి ప్రాయ బేధాలు ఉండనే ఉన్నాయి. వీటన్నింటినీ షర్మిల సరైన ఎత్తుగడలతో ఎదుర్కొని నిలవగలరా? అధిగమించగలరా? అంతటి రాజకీయ నైపుణ్యం, సమ్మోహన శక్తిసామర్థ్యం, ఓర్పు, నేర్పు షర్మి లకు ఉన్నాయా? వైఎస్సార్ టీపీ పార్టీని విజయ తీరాలకు షర్మిల చేర్చగలరా? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి. ●


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం 20 అక్టోబర్ 2022





# 24న సింహగిరిపై దీపావళి

- అదేరోజు నరకచతుర్ధశి వేడుకలు - అమావాస్య తిరువీధికి సన్నాహాలు

- ఏర్పాట్లు చేస్తున్న ఆలయవర్గాలు

సింహాచలం, ప్రభాతవార్త

దక్షిణ భారతదేశంలో అత్యంత పేరుగాంచిన సింహాచలం శ్రీవరాహాలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో ఈనెల 24న దీపావళి పండుగను అత్యంత ఘనంగా నిర్వహంచనున్నారు. ప్రతీఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఉత్సవాలను ఈ ఏడాది కూడా అంగరంగవైభవంగా జరిపించేందుకు ఆలయ వర్గాలు ఏర్పాట్లు ప్రారంభించాయి. 25న సూర్యగ్రహణం రావడంతో ఈ ఏడాది దీపావళి పర్వదినం రోజే నరకచతుర్ధశి వేడుకను నిర్వహించేందుకు అధికారలు సన్నా హాలు చేస్తున్నారు. ఈ రెండు ఉత్సవాలను ఘనంగా జరపడంతో పాటు అమావాస్య సందర్భంగా అదే రోజు రాత్రికి తీరువీధి మహోత్సవాన్ని మాడవీధుల్లో వైభవంగా జరపనున్నారు. బుధవారం సింహాద్రినాధుడును మిగతా 7లో

## జీవీఎంసీ, పోలీసుల తీరుకు నిరసనగా

# పూర్ణామార్కెట్ బంద్



### చరిత్రలో తొలిసారి నిరసన తెలిసిన మార్కెట్ వ్యాపారులు-వెలవెల బోయిన మార్కెట్ పరిసరాలు-ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు

ప్రభాతవార్త, విశాఖపట్నం

నిత్యం వేలాది మంది వినియోగదారులతో కళ కళలాడే పూర్ణామార్కెట్ బంద్ అయ్యింది. జీవీఎంసీ, పోలీసుల తీరుకు నిరసనగా విశాఖ చరిత్రలో మొదటి సారి 600 వందల నుంచి 700 వందల మంది పూర్ణామార్కెట్ వ్యాపారులు నిరసన తెలుపుతూ మార్కెట్‌ను బంద్ చేశారు. వ్యాపారులు రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించి తన నిరసన వ్యక్తం చేశారు. ఆశీలు, యూజర్ చార్జీలు, పార్కింగ్ చార్జీలు, ఖాళీ స్థలాల పన్నులపై మిగతా7లో





# చంద్రబాబు, బాలకృష్ణలిద్దరూ చరిత్రహీనులే!

### ఎటువంటి లంచాలు, వివక్షకు తావులేకుండా లబ్దిదారులకు ఫలాలు
### రాహుల్ భారత్ జోడో విఫలయాత్ర ఏపీలో పూర్తిగా విఫలం
### భూ వివాదాల్లేని గ్రామాల సాక్షాత్కారమే జగనన్న లక్ష్యం
### ట్వీట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి వెల్లడి



విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

అధికారం కోసం పిల్లనిచ్చిన మామకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర టీడీపీ అధినేత చంద్రబాబుదైతే.. కన్న తండ్రికే ద్రోహం తలపెట్టిన చరిత్ర బాలకృష్ణదని, ఇద్దరూ చరిత్రహీనులుగా మిగిలారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ట్వీట్టర్ వేదికగా ఆయన పలు అంశాలను వెల్లడించారు. చరిత్రలోకి తొంగి చూసే 1296లో జలాలుద్దీన్ ఖిల్జీని విందుకు పిలిచి అల్లుడు అల్లాఉద్దీన్ ఖిల్జీ హత్య చేసి తనను ఢిల్లీ సుల్తానుగా ప్రకటించుకున్నాడన్నారు. అలాగే 1657లో ఔరంగ్‌జేబు తన తండ్రి, మొఘల్ చక్రవర్తి షాజహానును నిరా దక్షిణ్యంగా సింహాసనం నుంచి కూలదోసి, చనిపోయే వరకు జైల్లో బంధించాడని వివరించారు. ఈ సంఘటనలతో పోల్చి చూస్తే ఎవరిని ఎవరితో పోల్చవచ్చో ప్రజలు ఇట్టే నిర్ణయించుకోగలరని ఆయన పేర్కొన్నారు.

**ఎటువంటి లంచాలు, వివక్షకు తావులేకుండా లబ్దిదారులకు ఫలాలు**

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మూడేళ్ళ నాలుగు నెలల కాలంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.1,74,931 కోట్లు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసిందని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వివరించారు. ఎటువంటి లంచాలు, వివక్షకు తావులేకుండా ఫలాలు లబ్దిదారులకు నేరుగా అందించేందుకు డీబీటీ(డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) అమలుచేస్తే, గత టీడీపీ ప్రభుత్వం మిగతా7లో

# మెరుపులాంటి వేగంతో అలుపెరగని ప్రయాణం

### -అలసట దరిచేరని సహనం -మాడుగుల గ్రామస్థుల ప్రశంసలు : రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు







అనకాపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మెరుపులాంటి వేగం, అయిన అలుపెరగని ప్రయాణం, అలసట దరిచేరని సహసం, ముత్యాలనాయు డుకే సొంతం అని మాడుగుల గ్రామస్థులు ప్రశంసించారు. మాడుగుల నియోజకవర్గం మాడుగుల సచివాలయంలో రెండవ రోజు ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పార్టీలకు అతీతంగా ప్రశంసలు గ్రామంలో రెండవ రోజు పర్యటించారు. మంత్రి ముత్యాలనాయుడుకు బీజేపి నాయకుడు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గడప గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం పై హర్షం వ్యక్తం మిగతా7లో

# గర్భిణులు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున



విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

వైద్యం కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలకు కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున అన్నారు. బుధవారం ఉదయం ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి(ఘోషా స్పత్రి) అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆస్పత్రికి నూతనంగా మెటర్నిటీ ఓటి, సీసీ కెమెరాల ఏర్పాటు, ఆస్పత్రి భవన మరమ్మతులకు, కార్ల పార్కింగ్ షెడ్డుల నిర్మాణం, ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం, అదనపు మరుగుదొడ్లు నిర్మాణం, జనరేటర్ నిర్వహణ షెడ్డు నిర్మాణం తదితర అంశాలపై ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక సమర్పించాలని ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో ఇటీవల పేషంట్ల కోసం ఏర్పాటు చేసిన వసతి రూములను కలెక్టర్ తనిఖీ చేసి అక్కడున్న పేషెంట్లతో మాట్లాడి వారికి మరేమైనా అదనంగా సౌకర్యాలు కావాలా? అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను డ్యూటీలో వున్న నర్సులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మరో విభాగంలో నూతనంగా నిర్మిస్తున్న 20 పడకల ఏసీ షెడ్డును కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రెండు వారాల్లో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆస్పత్రిలో కిటికీలకు దోమతెరలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి విజయలక్ష్మి, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ బుచ్చిరాజు, సోషల్ వర్కర్ ఆర్.రవికుమార్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సక్సెస్‌కు చిరునామా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం

### ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్




విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

సక్సెస్‌కు చిరునామా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్ పేర్కొన్నారు. బుధవారం రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ క్లబ్‌లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ కలాం రచయితగా, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, మళ్ళీ ఉపాధ్యాయుడిగా మారిన వ్యక్తిని.. సక్సెస్ అని పిలవడానికి అనేక సంఘటనలు రుజువుచేశాయని పేర్కొన్నారు. అతని ప్రతి పుస్తకం కళాఖండాలు అని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కలాంతో తన అనుభవాలను, అతని విజన్ 2020 కాన్సెప్ట్‌ను బాలమోహన్‌దాసు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహిం చిన రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ క్లబ్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ, డాక్టర్ కలాం బాటలో రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ నడుస్తోందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముగ్గురు సభ్యులు కొత్తగా క్లబ్‌లో చేరారు.






## పవన్‌కి ఆవేశం తప్ప ఆలోచన లేదు

రాజకీయ ఉగ్రవాదిలా ప్రవర్తిస్తున్నారు
జనసేనను 'బాబూ సేన' అని మార్చుకో
పవన్‌కల్యాణ్‌పై ఫైర్ అయిన 'కొండా'




## అమరావతే రాజధాని

జనసైనికులపై అక్రమ కేసులు నమోదు అక్రమం
రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ విఫలమైంది
బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్‌రాజు

## ప్రతి గడపలో 'ఈర్లె'కు బ్రహ్మరథం!






# అవినీతికి అడ్డా.. లైంగిక వేధింపులు ఓ లెక్క...!

### - చోడవరం ఉపఖజానా శాఖ
### - మొన్న అవినీతిపై విచారణ.. నేడు లైంగిక వేధింపులపై విచారణ




చోడవరం, అక్టోబరు 19, ప్రభాతవార్త

చోడవరం ఉప ఖజానా శాఖ అవినీతికి అడ్డగా మారిపో యిందని బహిరంగంగా విమర్శలు వస్తూనే వున్నాయి. ఈ విమర్శలు వుండగానే తాజాగా ఉపఖజానా కార్యాలయంలో లైంగిక వేధింపులు కూడా పెరుగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కొక్క పనికి ఒక్కో ధరలు కూడా నిర్ణయించారు. ఏపీ ప్రభుత్వం అవినీతి నిర్మూలనే ధ్యేయంగా పదేపదే చెబుతున్నప్పటికీ అదే స్థాయిలో అధికా రులు చేతివాటం పెరుగుతూ వస్తుంది. ఇందుకు ఉదాహరణ చోడవరం ఉపఖజానా శాఖ అవినీతికి నిలువుటద్దం. చోడవరం ఉపఖజానా శాఖ చేయి తడపనిదే బిల్లు కదలదు. లొంగిదీసుకోనిదే కాగితం కదలదు. చోడవరం ఉపఖజానా కార్యాలయం పరిధిలో దేవరపల్లి, కోటపాడు, చీడికాడ, కలిపి చోడవరంలో ఉపఖజానా శాఖ కార్యకలాపాలు సాగుతుంటాయి. సుమారు మూడు వేల పైబడి ఉద్యోగులు, సుమారు వెయ్యిమంది పింఛనర్లు ఈ మిగతా7లో

## రక్తదానం చేద్దాం - ప్రాణాలను కాపాడుదాం: సబ్ కలెక్టర్ అభిషేక్

అరకులోయ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



రక్తహీనతతో, ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని దానం చేసి వారి ప్రాణాలను కాపాడుదామని అల్లూరి జిల్లా పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ అన్నారు. బుధవారం అరకులోయ ఏరియా ఆసుపత్రిలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సబ్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటుచేయడం ఎంతో మంచి కార్యక్రమన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి రక్త దానం చేయడం వలన వారి ప్రాణాలను కాపాడినవారిమవుతామని చెప్పారు. అదేవిధంగా ఇటువంటి శిబిరాలు వలన మానవత్వం కూడా బైటపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ సబ్ కలెక్టర్ అభిషేక్ ఈ సందర్బంగా అభినందనలు తెలియజేశారు. రక్తదాన శిబిరంలో సుమారు వందమంది వరకు రక్తాన్ని దానం చేసినట్టు విలేకరులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఎంపిడిఓ, విద్యాశాఖ, ఆరోగ్య శాఖ తదితర ప్రభుత్వ శాఖలకు చెందిన అదికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలనకు ప్రజలు బ్రహ్మరథం : ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, అక్టోబర్ 19, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలనను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అరకులోయ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. బుధవారం మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ 1లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ప్రతి గడపకు స్వయంగా వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎవరికి ఏఏ పథకాలు అందాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సువర్ణ పాలనతో అందరి హృదయాలను తాకుతున్న ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అద్భుత పాలనకు రా ష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఏజెన్సీలో వైకాపా పాలనలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడున్నర ఏళ్ళ పాలనపై ప్రజల అభిప్రాయాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో తమకంతా మేలే జరిగిందని, తమ పిల్లలు చక్కగా చదువుకుంటున్నారని, తామంతా ఆనందంగా గడుపుతున్నామని ఈ సందర్భంగా పద్మాపురం పంచాయతీ ప్రజలు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణకు తెలియజేశారు. పద్మాపురం 1 గ్రామ సచివాలయం పరిధిలోని గత్తరగుడ, పద్మాపురం ప్రదాన కేంద్రంలోని సుమారు 673 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, ప్రభుత్వ శాఖ ల అధికారులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## క్లీన్ ఇండియా క్యాంపెయిన్

అరకులోయ, అక్టోబర్ 19 ప్రభాతవార్త




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ క్లీన్ ఇండియా క్యాంపెయిన్ 2.0 పథకం లో భాగంగా ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆదేశాలకు అనుగుణంగా కళాశాలల ప్రిన్సిపాల్స్ డా. కె. భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణ సూచనలను అనుసరించి కళాశాల ప్రాంగణంలో, మార్కెట్లో ప్లాస్టిక్ వేస్ట్‌ను సేకరించి గ్రామ పంచాయితీ పెదలబుడు వారికి 60 కేజీలను వైస్ ప్రిన్సిపాల కె.పద్మలత చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగాగ్రామ పంచాయితీ వారు కళాశాలల ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, పి.సుందరిరాణి, ఎవిఆర్ ప్రసాదరావు, బి.గుర్రయ్య, ఎం.అనితకుమారి, ఎన్.నాగేశ్వరరావు, ఎస్.రాజు, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు పాల్గొన్నారు.

## నాగబాబుకు అరుదైన అవార్డు

అరకులోయ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



భారతదేశం మొత్తానికి ప్రతిష్టాత్మకంగా భావించదగ్గ కార్యక్రమాలు ఉన్నత విద్యా రంగంలో భవిష్యత్తులో కీర్తించ దగ్గవి అయిన నైపుణ్యాభివృద్ధి కోర్సుల కొరకు కంటెంట్ జనరేషన్, శిక్షకులకు శిక్షణ ఈ రెండు కార్యక్రమాలు విజయ వంతంగా నిర్వహించి నందుకు గాను ఈ నెల 18న విజయవాడలో కమిషనర్ ఆఫ్ కొలిజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ జి.సత్యనారాయణ చేతుల మీదుగా అరకు డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న పసుపులేటి నాగబాబుకు అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్ డా.కె.భగత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అతి పిన్న వయస్సులో సర్వీసులో చేరిన తక్కువ వ్యవధిలో ఇటువంటి గౌరవం దక్కడం ప్రశంసనీయం అన్నారు.

## ఇన్సురెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలి

### గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖిశేషాద్రి పిలుపు

పాడేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త




అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాడేరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకా రంతో ప్రభుత్వ ఉదో య్గులకు ఆర్థిక అవగాహన కార్యక్రమం హుకుంపేట, జి.మాడుగుల మండలాల్లో బుధవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం ఈనెల 20వ తేదీన (గురువారం)పాడేరు, పెదబయిలు మండలాల్లో ఏర్పిటు చేస్తున్నట్టు గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి తెలిపారు. కావునా ఆయా మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఆర్థిక అవగాహన సదస్సుకు విధిగా హాజరుకావాలని శేషాద్రి పిలుపు నిచ్చారు. హుకుంపేట, జి.మాడుగుల మండలాల్లో జరిగిన ఆర్థిక అవగాహన సదస్సులో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి తమ సాలరీ బ్యాంక్ అకౌంట్‌ను నిర్వాహణ, వివిద రకాల ఇన్సు రెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని శేషాద్రి పిలుపు నిచ్చారు. ఆర్థిక అంశాలపై ఉద్యోగుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎస్‌బిఐ మేనేజర్ ఎస్.శ్రీధర్‌బాబు, జి.మాడుగుల మండల గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం.సత్యనారయణ, గౌరవ అధ్యక్షులు మత్స్యరాస మత్స్యరాజు, సిఏహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.చిట్టిబాబు, పాడేరు మండల ప్రధానకార్యదర్శి సిహెచ్ ఆదినారాయణ పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## మిరియాలు సాగు దిగుబడిపై రైతులకు శిక్షణ

పాడేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



పాడేరు మండలం కిండంగి పంచాయితీ సేరిబయలు గ్రామంలో జోడ్ల రీసోర్స్ సెంటర్ వద్ద ఎస్ఎస్‌పి వారి సహకారంతో స్నైల్ సంస్థ ఆధ్వర్యంలో మిరియాలు సాగు మరియు విలువ హెచ్చింపుపై రైతులకు బుధవారం ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో మిరియాలు దిగుబడితో పాటు తెల్ల మిరియాలు ప్రోసెస్ చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. మిరియాలలో గ్రేడింగ్ పద్దతులు మరియు జాతీయ స్థాయిలో రీసోర్స్ పర్సన్ ఎన్ఎల్‌బి పంతులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ,జి.మాడుగుల మండలాల నుంచి 30 మంది రైతులు శిక్షణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్నైల్ సంస్థ డైరెక్టర్ మురళి ,సిబ్బంది పాల్గొన్నారు.

## ముల్లుమెట్ట పాఠశాలలో నాడు -నేడు పనులను ప్రారంభం

### ఎస్టీ కమీషన్ మెంబర్ జంపరంగి లిల్లీ సురేష్

పాడేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



హుకుంపేట మండలం తడిగిరి పంచాయితీ ముల్లు మెట్ట ఎంపిపి పాఠశాల అభివృద్ధికి రూ/- 12 లక్షల రూపాయలు నాడు-నేడు కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. నాడునేడు పనులను రాష్ట్ర ఎస్టీ కమీషన్ మెంబర్ జంపరంగి లిల్లీ సురేష్ బుధవారం నాంఛనంగా నాడు నేడు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తెడబరికి సురేష్‌కుమార్, తడిగిరి సర్పంచ్ పెనుమాల రంజిత్ కుమార్, వైస్ సర్పంచ్ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు శ్యామల, విద్యాకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు

### ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి

పాడేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ఉసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో ఉన్న పి.గొందూరు అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ తనిఖీల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో స్టాక్ నిల్వలకు సంబందించిన నిల్లను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో తాగునీటి సదుపాయాలను, రికార్డులను పిడి తనిఖీలు నిర్వహించారు. వసతి గర్భిణీ భోజనం సదుపాయాలను అక్కడ ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తను అడిగితెలుసుకున్నారు. ఎంకె వీధి అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా పిడి సూర్యలక్ష్మి తనిఖీ చేసారు. గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీకి వచ్చి భోజనం చేసేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌కు రాని గర్భిణీల పరిస్థితులను గుర్తించి వారికి క్యారేజ్ బ్యాక్సు రూపంలో అందించడానికి అంగన్‌వాడీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని పిఒ సూచించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల పిల్లల బరువు, ఎత్తు పొడుగులను పిడి సూర్యలక్ష్మి పరిశీలించారు. అలాగే అంగన్‌వాడీ భవన నిర్మాణాలను, సదుపాయాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీవిఘ్నేశ్వర ఆలయానికి ఎనిమిది కేజీల కంచు గంట విరాళం

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం నక్కపల్లి గ్రామంలో గల జాతీయరహదారిని ఆనుకుని ఉన్నవీవర్సు కోలనీ వద్ద అత్యంతప్రతి ష్టాత్మికంగా నిర్మించబడుతున్న శ్రీవిఘ్నేశ్వర ఆలయం నిర్మాణానికిరోజురోజుకూ ఆదరణ పెరుగుతుంది. ఇందులో భాగంగా వీవర్సుకోలనీకి చెందిన కల్లూరి సత్తిబాబు కల్లూరి మంగ దంపతులు గుడికి అవసరమైన ఎనిమిది కేజీల కంచుగంటను విరాళం గాఅంద చేసారు. వారిని కమిటీవారు అభినందించారు. కమిటీసభ్యులు మామిడివరహాలబాబు, లోవరాజు, మహేష్, రాజబాబు, వెంకటరమణ, కృష్ణ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## జైసమాచార చట్టం మండల శాఖఅధ్యక్షులుగా అడ్డూరి

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



జైసమాచార చట్టం నక్కపల్లి మండల శాఖఅధ్యక్షులుగా నక్కపల్లి పట్టణానికి చెందిన అడ్డూరి లోవరా జును నియమిస్తూ జైసమాచార వ్యవస్థాపకులు డాక్టర్ సుమిత్ర ఆనంద్ రాష్టగౌరవఅధ్యక్షులు చల్లాపద్మావతిలు ఉత్తర్వులు జారీ చేశారు. తనను నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎపిజిడబ్ల్యుఎస్ఇ మండలశాఖ అధ్యక్షులుగా సునీత

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గ్రామసచివాలయ ఉద్యోగుల అసోషియేషన్ మండలశాఖ మహిళాఅధ్యక్షురాలుగా మండలంలోని డిఎల్‌పురంగ్రామంలో మహిళాపోలీసుగా పనిచేస్తున్న సునీతను ఏకగ్రీవంగా ఎన్నికచేసారు. రాష్ట్రసంఘం అధ్యక్షులు ప్రధానకార్యదర్శులు అసోసియేషన్ రాష్ట్రనాయకులు జిల్లాఅధ్యక్షకార్యదర్శులు ఆదేశాలమేరకు జరిగిన ఎన్నికల్లో మండలశాఖ మహిళాఅధ్యక్షురాలుగా సునీత ఎన్నికయ్యారు. తనను మండలశాఖ అధ్యక్షులుగా ఎన్నికచేసిన సంధర్భంగా మండలశాఖన్యాయకత్వానికి జిల్లాన్యాయకత్వానికి సాటి సచివాలయవార్డు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని సచివాలయ వార్డు వాలంట్రీలు మహిళా ఉద్యోగుల సమస్యలపై వాటి పరిష్కార దిశగా పనిచేస్తానని మండలశాఖ అధ్యక్షులు కంబాలరాజు, కార్యదర్శి శేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## భారత జోడో యాత్రలో పేట కాంగ్రెస్ నాయకులు

### రాహుల్‌ను కలిసిన భ్రూ ఏసు

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



భారత్‌జోడో యాత్రలో భాగం గా ఏపీ నుంచి ప్రారంభమైన యాత్రలో భాగంగా కర్నూల్ వద్ద రాహుల్ గాంధీ యాత్రలో పాయకరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండలంలోని దేవవరంకి చెందిన భూర్తి ఏసు పాల్గొన్నారు. పీసీసీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏసు రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు.



ఏసు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు గర్వపడుతున్నానని చెబుతూ ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖరే విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సంపద కేంద్రానికి మరమ్మత్తులు

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లి చెత్తసంపద కేంద్రానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మరమ్మత్తు పనులను చేపట్టారు. ఎండివో దెందుకూరి సీతారారాజు ఇవోఆర్డీ వెంకట నారాయణలు పరిశీలించారు.



పనులను వేగవంతం చే యాలని కార్యదర్శి పివిపి రాజశేఖర్‌కు ఆదేశించారు. ఉపసర్పంచ్ వీసం రాజు ఉన్నారు.



ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ సభ్యుల, అధ్యక్ష, కార్యదర్శులు కంబాల రాజు, శేఖర్ మహిళా కార్యదర్శి సునీతలు ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవోఆర్టీ వెంకటనారాయణను కలిసి కార్యర్గ వివరాలను తెలియజేసిన దృశ్యం. (ప్రభాతవార్త- నక్కపల్లి)

## ఏపీ నైపుణ్యాభివృద్ధిలో త్వరలో స్కిల్ కాలేజీ ప్రారంభం

నర్సీపట్నం, అక్టోబరు 19, ప్రభాతవార్త

ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక స్కిల్ కాలేజీ ప్రారంభించనున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయి కృష్ణచైతన్య రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ సహకారంతో విశాఖ పార్లమెంట్ నియోజకవర్గంలో ముందుగా స్కిల్ కాలేజీ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ స్కిల్ కాలేజీలో మూడు కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నారు. మెకాట్రోనిక్స్ డిజైనర్ అండ్ సిస్టమ్ ఇంటిగ్రేటర్, ప్రొడెక్ట్ డిజైన్ ఇంజినీర్ మెకానికల్, ఆటోమేషన్ అండ్ రోటోటిక్ ఇంజినీర్ కోర్సులపై శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణకాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తారని, శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థలల్లో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి కలిగిన అర్హత గల నిరుద్యోగ యువత వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9959377669, 9948183865, 77948 40934, 0891-2704010 నెంబర్లలో సంప్రదించాలని అధికారి కృష్ణచైతన్య తెలిపారు.

## వైద్యవృత్తి నుంచి ఉన్నత విద్యకు వెళ్తున్న డాక్టర్ ప్రణతికి అభినందన సభ

గొలుగొండ అక్టోబర్ 19, ప్రభాతవార్త




కృష్ణాదేవిపేట ప్రాధమిక అరోగ్యకేంద్రంలో వైద్యసేవలు అందిస్తు ఉన్నత విధ్యకు వెళుతున్న డాక్టర్ వాసిరెడ్డి ప్రణతికి అభినందన సభ ఏర్పాటు చేసి ఘంగా విడ్కోలు నిర్వహించారు. అల్లూరి పార్కులో ఏర్పాటు చేసిన అభినందన సభలో డాక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారిగా మూడేళ్ళుగా కృష్ణాదేవిపేటలో పనిచేస్తు తనకు పిజిలో అవకాశం రావడంతో ఉన్నత చదువుకు వెళుతున్నట్లు తెలిపారు. తన పిజి చదువుల కోసం వెళుతున్న సందర్భంగా తనను ఇంతగా గౌరవిస్తు అభినందనలు అందించిన ప్రతీఒక్కరి ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ వృత్తికి ఏప్పుడు అండగా నిలచిన తమ భర్త నర్సీపట్నం టౌన్ ఎస్ఐ గోవిందరావు, తల్లిదండ్రులు ప్రోత్సహం ఇంతటి గోప్ప స్ధానంలో పిలిపిందన్నారు. రోగులకు సేవలు అందింస్తు మూడు సంవత్సరాలు కృష్ణాదేవిపేటలో సంతృప్తికరమైన సేవలు అందించానన్నారు. స్థానిక నాయుకలు, ప్రజలు, తోటి సిబ్బంది, సహాయక సిబ్బందితో కలిసి పనిచేసిన ప్రతి క్షణం రాభోవు రోజుల్లో తీపిగుర్తులుగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది ఏర్పాటు చేసిన అబినందన సభకు వచ్చిన స్ధానిక ప్రాధమిర అరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, తోటి సిబ్బంది, అశవర్కుర్లు డాక్టర్ ప్రణితిని ఘనంగా తస్కరించారు. అనతంరం ఇక్కడే విందు ఏర్పాటు చేసి అతిద్యం ఇచ్చారు. ఈ కార య్రక్రమంలో కృష్ణాదేవిపేట, గొలుగొండ, డౌనూరు, కోయ్యూరు, కంఠారం పిహెచ్‌సి వైద్యాధికారలు హరిప్రవీణ్, మనోజ్, శ్యామ్‌కుమార్, అశ్వని శైలజ, అనిల్, లలిత, ప్రణతి తల్లిదండ్రులు, సమయక సిబ్బంది పాల్గోన్నారు.

## ఆదాయంపై ఉన్న శ్రద్ధ సౌకర్యాలపై చూపని ఆర్‌టీసి

గొలుగొండ అక్టోబర్ 19, ప్రభాతవార్త



ఆర్‌టీసి అధికారుల అధాయంపై చూపు తున్న శ్రద్ధను బస్సుస్టాండ్‌ల్లో అందించే సౌకర్యాలపై ఉండకపోవడంతో ప్రయానికలు పలు ఇబ్బందులు ఏదుర్కోవలసి వస్తుంది. ఎఎల్ పురంలో అర్‌టీసి కాంప్లక్సు అసౌకర్యాలకు నిలయంగా మారింది. ఏజెన్సీకి ముఖధ్వారం కావడంలో నిత్యం ప్రయాణికులతో నిండిఉండే అర్‌టీసి డిపో ప్రయాణికులకు అసౌకర్యాలతో దర్సినమిస్తుంది. చిన్న పాటి వర్షాం పడినా డిపో అవరణ మెత్తం చెరువులా మారి ఒక్కడ అడుగు పెట్టాలో తెలియని మారుతుంది. దీంతో గోయ్యలు ఏక్కడ ఉన్నాయె తెలియక పిల్లలు, పెద్దలు, విద్యార్థులు ఇబ్బందులు ఏదుర్కోటున్నారు. తాము ప్రాయణం చేయాల్సిన బస్సు కాంప్లక్సుకు వస్తే ఏక్కేందుకు నానా అవస్ధలు పడుతున్నారు. ఏక్కడ నీటిలో పడతామె తెలియని స్థితిలో అర్ధంకాక అయెమయంగా ఉందటున్నారు. బస్సు ఒక ఒడ్డువైకు చేరేవరకు వేచిఉండి అనతరం బస్సులోకి ఏక్కాల్సిన స్ధితి ఉందని ప్రయానికులు వాపోతున్నారు. ఇక్కడ నుండి ఏప్రాంతానికి ప్రయాణం చేయాలన్నా ఈబస్సు స్టాండ్‌కు వచ్చి ఇక్కడకు వచ్చే బస్సుల్లో ప్రయాణం చేయాలి. అలాగే ఇక్కడ తాగునీరు కోసం ఏర్పాటు చేసిన అర్ఓర్ పనిచేయడం లేదు. మరుగుదోడ్ల నిర్వహణ లేదు, ఫుట్‌పాత్ పూర్తిగా నీరు, గోతులతో నిడి ఉంటుంది. ప్రయాణికులకు ఇలా ఏన్నాళ్లు ఈ కష్టాలో అర్‌టీసి అధికారులే చెప్పాలి. తక్షణం ఫ్లాట్‌ఫామ్ సరిచేసి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని స్ధానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## ఘనంగా కనకదుర్గ ఆలయ వార్షికోత్సవం

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని కాగితలో ప్రతిష్టాత్మికంగా నిర్మించిఉన్న దుర్గమ్మ ఆలయంలోని ఆలయ వార్షికోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాలనుంచి భక్తులు ఆలయంలోనికి చేరుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. మూడురోజులపాటు వార్షికోత్సవం సంధర్భంగా భజన కార్యక్రమాన్ని మూడురోజులపాటు జరిగిన అనంతరం 22న భారీ అన్న సమర్పణ కార్యక్రమం జరుగుతుందని ఆలయకమిటీ తెలియచేసారు.

## మంత్రి సిదిరిని కలిసిన మోసా అప్పలరాజు

పాయకరావుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త



జాతీయమత్స కారుల సంఘం నూతన అధ్యక్షులుగా భాద్యతలు చేపట్టిన మంత్రి సిదిరి అప్పల రాజును జాతీయ మత్సకారుల సంఘం రాష్ట్రనూతన అధ్యక్షులు మోసా అప్పలరాజు మర్యాద పూర్వకంగాకలిసారు. త్వరలో విజయవాడలో జాతీయ మత్సకారుల సంఘం ఏపీ నూతన సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయనున్నామని ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా మంత్రి సిదిరి అప్పలరాజును మోసా అప్పల రాజు ఆహ్వానించినట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని రాజయ్యపేటదొండవాక గ్రామంలో హెటిరో డ్రగ్సుకంపెనీ వ్యర్ధపదార్థాలను సముద్రంలోనికి వదలడం వల్లమత్సజలసంపదకు నష్టం జరిగిందని మంత్రి దృష్టికి మోసా అప్పలరాజు వివరించారు. ఈవిషయంపై చుట్టుప్రక్కల గ్రామాలవారితో మాట్లాడి న్యాయం చేస్థానని మంత్రి సిదిరిఅప్పలరాజు హామీ ఇచ్చినట్లు మోసా అప్పలరాజు ఈ సంధర్భంగా తెలియచేసారు. మంత్రి అప్పలరాజును కలిసిన వారిలో జాతీయ మత్సకారుల సంఘం ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకాక్షరిఉన్నట్లు మోసా తెలిపారు.

# అరకులోయలో చదువే నీ ఆయుధం - చేరుకో గమ్యం చిత్రం ప్రీ రిలీజ్

## ఉపాధ్యాయుని పాత్రలో నటించిన ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



రాజకీయ రంగంలో తన కంటూ ఓ ప్రత్యేకతను ఏర్పాటు చేసుకున్న అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మరో వైపు సినీ రంగంలో మంచి సందేశాన్ని ఇచ్చే చదువే నీ ఆయుధం-చేరుకో నీ గమ్యం లో ఉపాధ్యాయునిగా నటించి అందరి వాడిగా నిలిచారు. ఈమేరకు స్థానిక పున్నమి వేలి ఇష్టాగోష్టి సమావేశం మందిరంలో బుధవారం చదువే నీ ఆయుదం చిత్రంకు సంబందించిన ఆడియో, వీడియో లాంచ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ చదువే నీ



ఆయుధం చిత్రం లో ఉపాధ్యాయునిగా నటించడం ఎంతో ఆనందంగా ఉందని, దీనికి తోడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హృదయ స్పందనతో తీసిన ఈ చిత్రంలో ఉపాధ్యాయునిగా నటించడం జీవితంలో మరువలేనిదిగా పేర్కొన్నారు. గతంలో తాను టీచర్ గా పనిచేసిన అనుభవంతో ఈ సినిమాలో నటించడం జరిగిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నదే సిఎం జగన్మోహన్ రెడ్డి ఉదే ్శమన్నారు. చదువే ప్రధాన లక్ష్యంగా నిర్మించిన ఈ సినిమాలో అమ్మ ఒడి, నాడు నేడు కార్య క్రమాల ఉద్దేశాలను తెలియపరి చారన్నారు. చదువే నీ ఆయుదం చిత్రం విడుదల తరువాత చదువుకునే వారి సంఖ్య మరింత పెరుగుతుం దన్నారు. చదవు



అనే అంశంపై సినిమా తీయడం గొప్ప విషయమని చెప్పారు. విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదువుకొని, బంగారు భవిష్యత్‌ను పొందాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ దత్తాత్రేయ ఎంటర్‌ప్రైజెస్ బేనర్ లో మంచి ఉద్ధేశ్యంతో దర్శకుడు లూటుకుర్తి త్రినాధరావు తీసిన చదువే నీ లక్ష్యం చిత్రం విజయవంతం కావాలని, ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. చక్కటి సందేశాన్నిస్తూ అద్భుత సన్నివేశాలతో తెరకెక్కించిన ఈ చిత్రం కు నిర్మాతగా వ్యవహరించిన సొన్నతి రామ నిర్సింహులుకు, చిత్రం యూనిట్‌కు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఈ సందర్భంగా తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చిత్రం యూనిట్ సభ్యులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# జనసైనికులపై తప్పుడు కేసులు మాఫీ చేయాలి

## టీడీపీ సీనియర్ నేత అయ్యన్న పాత్రుడు

ఆరిలోవ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



విశాఖ ఎయిర్ పోర్టు వద్ద మంత్రులపై జరిగిన దాడి ఘటనలో అరెస్టు అయిన జనసేన నేతలను బుధవారం సాయంత్రం విశాఖ సెంట్రల్ జైలులో కలిసేందుకు వెళ్ళిన టీడీపీ సీనియర్ నేత అయ్యన్న పాత్రుడుకి అనుమతులు లేవని జైలు అధికారులు వెనక్కి పంపించేశారు. దీంతో ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన నేతలను, కార్యకర్తలను అన్యాయంగా తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేయడం దారుణమని మండిపడ్డారు. ఏ పార్టీ నాయకుడైన, ఏ పార్టీ కార్యకర్తయిన ఈ సమాజంలో మాట్లాడితే కేసులు పెడతారా.. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుతం పోలీసులు లేకుండా పాధయాత్రలు చేయగలరా... దమ్ముంటే చేయు అంటూ సవాలు విసిరారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఎయిర్ పోర్టు నుండి ర్యాలీగా వెళ్తుంటే తన కార్యకర్తలను రచ్చగొట్టే విధంగా రింగుల రాణి రోజా కారులోకి వెళ్ళిపోతూ అసభ్యంగా వేలు చూపించి జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసైనికులను సంఘీబావం తెలిపేందుకు ఉదయాన్నే జైలు అధికారులను సంప్రదించి అనుమతులు తీసుకున్నానని, తీరా నర్సీపట్నం నుండి ఇక్కడకు వస్తే అనుమతులు లేవని చెప్పి వెనక్కి పంపించడం విడ్డురంగా ఉందన్నారు. బహుశా సీఎం జగనో.. లేక భారతమ్మో లేక విజయసాయిరెడ్డిగాని జైల్ అధికారులకు ఫోన్ చేసి అనుమతి ఇవ్వద్దని చెప్పి ఉంటారన్నారు. పోలీసు అధికారులు కళ్ళు తెరిచి జనసైనికులపై అన్యాయంగా పెట్టిన కేసులను మాఫీ చేసి న్యాయపరంగా, చట్టపరంగా వెళ్ళాలని కోరుకుంటున్నానన్నారు.

# సెల్ఫీ వీడియో తీసుకొని యువకుని ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)




యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన దొండపర్తిలో కలకలం సృష్టిస్తుంది. స్థానిక రామాలయం వద్ద నివాసముంటున్న బోను కిషోర్ మంగళవారం రాత్రి సెల్ఫీ వీడియో తీసుకొని, అనంతరం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కిషోర్ తండ్రి గతంలో చనిపోవడంతో అమ్మ సోదరి ప్రస్తుతం ఉన్నారు. తనకు బ్రతకాలని లేదని, నాన్న దగ్గరికి వెళ్లి పోతున్నానని, కారణం చెప్పనని, అమ్మని జాగ్రత్తగా చూసుకోవాలని చెల్లెకు చెబుతూ దిగిన సెల్ఫీ వీడియో బయటపడింది. అయితే ప్రేమ వ్యవహారం కారణంగానే కిషోర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. సీఐ శ్రీనివాసరావు నేతృత్వంలో నాలుగో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎట్టకేలకు మాకవరపాలెం చవిటి గెడ్డ గట్టుకు మోక్షం

మాకవరపాలెం అక్టోబరు 19 ప్రభాతవార్త

మేజర్ పంచాయితీ మాకవరపాలెం చవిటి గెడ్డపై ఉన్న చెత్తను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ ప్రారంభించారు. ఈమేరకు బుదవారం మాకవరపాలెం పంచాయితీ పాలకులు,అధికారుల చోరవతో ప్రొక్లెన్ సహాయంతో భారీగా ఉన్న చెత్తలను ట్రాక్టర్లుతో మరో చోటకు తరలించే కార్యక్రమం చేపట్టారు. దీంతో ఎన్నో సంవత్స రాలుగా పంచాయితీ పరిదిలో డంపింగ్ యార్డ్‌గా మారిన చవిటి గెడ్డ గట్టుకు విముక్తి కలిగినట్లయ్యింది. మరి ముఖ్యంగా నర్సీపట్నం- తాళ్ళపాలెం ప్రధాన రహదారిని అనుకొని ఉన్న చవిటి గెడ్డ గట్టుపూనే పంచాయితీ వ్యర్థాలు గత కొనేళ్లుగా వేస్తున్నారు. రోడ్డు ప్రక్కనే చెత్తాచెదారం వేయడంతో అధికాస్త మురికి కూపంగా మారింది. దీంతో రహదారి గుండా ప్రయాణించే వాహనదారులకు తీవ్రస్థాయిలో దుర్గంధం వెదజల్లుతుంటే ప్రయాణికులు భరించలేని స్థితా ఏర్పడింది. ఇదే గెడ్డపై నుంచే మాకవరపాలేం చెందిన రైతులు మార్గం కావడంతో వారి నానాఅవస్థలు పడుతున్నారు. ఎట్టకేటకు పంచాయితీ పాలకులు పంచాయితీ అధికారుల చొరవతో దీనికి మోక్షం కలిగింది. చెత్త తలింపుతో వాహదారులతోపాటు పొలాల్లోనికి వెళ్లే రైతులు ఊరిపి పీల్చుకోవడమే కాకుండా ఆనంధం వ్యక్తపరుస్తున్నారు. కార్యక్రమంలో పంచాయితీ విస్తరణాధికారి సీతామహాలక్ష్మి మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము సర్పంచ్ భర్త టిడిపి నాయకులు అల్లంపల్లి వెంకరమణ పంచాయితీ కార్యదర్శి సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్ విస్తరణలో మధురవాడ బ్రాంచ్ ప్రగతి

పిఎంపాలెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాలో గత 25 సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన అత్యాధునిక కంటి వైద్య సేవలందిస్తూ శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి దృష్టి సమస్యలతో బాధపడుతున్న దాదాపు 3 లక్షల 93 వేల మంది జీవితాల్లో వెలుగు నింపింది. శంకర్ ఫౌండేషన్ సంస్థ విశాఖపట్నం జిల్లా సరిహద్దు ప్రాంతమైన మధురవాడ పరిసర గ్రామాల ప్రజలకు తన సేవలను చేరువలో అందుబాటులోకి తెచ్చే ఉద్దేశంతో సంస్థ 3వ బ్రాంచ్‌ను మధురవాడలోని డి మార్ట్ ఎదురుగా 2 సంవత్సరాల కిందట ప్రారంభించింది. ఈ బ్రాంచ్ నందు అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన ఆపరేషన్ థియేటర్‌తో సహా సమగ్ర కంటి పరీక్షల నిర్వహణకు కావల్సిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ బ్రాంచ్ నందు నిష్ణాతులైన వైద్యుల సహకారంతో ఇప్పటివరకు 629 కాటరాక్ట్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ఇక్కడ గ్లకోమా, రెటీనా సంబంధించిన పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి టెలీ ఆప్తాల్మలజీ ద్వారా నిపుణుల సలహాలు కూడా అందించడం జరుగుతోంది. శంకర్ ఫౌండేషన్ మధురవాడ బ్రాంచ్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దీపావళి పండుగ పురస్కరించుకొని నవంబర్ నెలాఖరు వరకు కాటరాక్ట్ శస్త్రచికిత్స చేసుకొనే ప్రతీ ఒక్కరికి వెయ్యి రూపాయలు, ఓపీ సేవలపై పది శాతం రాయితీ ఇవ్వడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంస్థ మేనేజింగ్ ట్రస్టీ మణిమాల మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి వైద్యసేవలను తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తేవడం సంస్థ ముఖ్యఉద్దేశ్యమని దాన్ని సాకారం చేయడానికి సంస్థలో ఉన్న డాక్టర్లు, సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్) కె.బంగార్రాజు, ఏజీఎం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, బాలకృష్ణలిద్దరూ చరిత్రహీనులే!

5వపేజీ తరువాయి

అమలుచేసింది డీపీటీ అంటే.. దోచుకో, పంచుకో, తినుకో అన్నట్టు వ్యవహరించారని ఆయన పేర్కొన్నారు.

### రాహుల్ భారత్ జోడో విఫలయాత్ర ఏపీలో పూర్తిగా విఫలం

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో విఫలయాత్ర ఏపీ రాష్ట్రంలో పూర్తిగా విఫలమైందని విజయసాయిరెడ్డి స్పష్టంచేశారు. గతంలో రాష్ట్ర విభజనకు చంద్రబాబు.. కాంగ్రెస్ పార్టీకి సహకరించినప్పటికీ, చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి కేంద్రీకరణ ఉద్యమం 'అమరావతి'కి సహకరించేందుకు రాహుల్ గాంధీ కనీసం ఒక్క కారణమైనా చూపగలరా? అని ప్రశ్నించారు.

### భూ వివాదాల్లేని గ్రామాల సాక్షాత్కారమే జగనన్న లక్ష్యం

భూ వివాదాలు, భూ తగాదాలు లేని గ్రామాల సాక్షాత్కారమే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 'జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష' పేరుతో పందేళ్ళ తర్వాత సమగ్ర భూ సర్వే చేపట్టిందని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంపై సమీక్షించిన ముఖ్యమంత్రి సమగ్ర భూ సర్వే ఫలాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారని అని వివరించారు. వందేళ్ళ తరువాత సంపూర్ణంగా సమగ్ర భూసర్వే చేపడుతున్నట్టు వివరించారు.

# జీవీఎంసీ, పోలీసుల తీరుకు నిరసనగా పూర్ణామార్కెట్ బంద్

5వపేజీ తరువాయి

ఉన్న జీవీఎంసీ అధికారులకు వ్యాపారులు పడుతున్న ఇబ్బందులపై కనీసం దృష్టి సారించకపోవడంతోపాటు తోపుడు బళ్ళ వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ తమకు అన్ని విధాలా ఇబ్బందులు సృష్టిస్తున్నారని వారు ఆరోపించారు. తమ దుకాణాల ఎదుట స్థలాన్ని చిరు వ్యాపారులు ఆక్రమించి, వచ్చిపోయే కస్టమర్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ తమ వ్యాపారాలకు గండికొడుతున్నారన్నారు. జగదాంబ నుంచి వన్‌టౌన్ వెళ్ళే ప్రధాన రహదారి నుంచి దుర్గాలమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్ళే మెయిన్‌రోడ్డులో వన్‌వే నిబంధనలు ఉన్నా పోలీసులు కనీసం పట్టించుకోవడంతో నిత్యం ట్రాఫిక్ జామ్ కారణంగా తాము తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని వాపోయారు. కోట్లరూపాయలు పెట్టుబడి పెట్టి వేలాది రూపాయలు అద్దె చెల్లిస్తూ వ్యాపారం చేసుకుంటున్న తమకు తోపుడు బళ్ళు అడ్డంగా పెట్టడం రాత్రి పగలూ తేడా లేకుండా ఆటంకాలు కలిగిస్తుండడంతో తాము ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే చిరువ్యాపారులు సమిష్టితో దౌర్జన్యాలకు దిగుతున్నారని దీన్ని అడ్డుకోవాల్సిన పోలీసులు, జీవీఎంసీ అధికారులు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ సమస్యను గాలికి వదిలేస్తున్నారని వర్తక సంఘం ప్రతినిధి గోపాల్ ఆరోపించారు. నిత్యం పూర్ణామార్కెట్‌కు సరుకుల ఎగుమతికి, దిగుమతులకు భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వాటి రాకపోకలకు రోడ్లపై వెలిసిన చిరువ్యాపారల దుకాణాలు అడ్డంకిగా మారి నిత్యం ట్రాఫిక్ జామ్ సమస్య ఉత్పణ్ణమవుతోంది. దీనికి తోడు పండుగల సమయంలో నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి వేలాది మంది వినియోగదారులు పూర్ణామార్కెట్‌కు వస్తుండడంతో సరైన పార్కింగ్ సదుపాయం లేక నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని వ్యాపారులు వాపోతున్నారు. మామూళ్ళ మత్తులో అధికారులు వ్యాపారుల సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ఈ కారణంగా తాము ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. చిరువ్యాపారులు, తోపుడు బళ్ళ వ్యాపారుల నుంచి తమకు రక్షణ కావాలంటూ డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై తాము జీవీఎంసీ, పోలీసులకు అనేక పర్యాయాలు వేడుకున్నా సమస్య మాది కాదంటే మాది కాదంటూ తప్పించుకుపోతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో తాము ఆందోళనను ఉదృతం చేస్తామని మార్కెట్ కమిటీ సభ్యులు హెచ్చరించారు.

# 24న సింహగిరిపై దీపావళి

5వ పేజీ తరువాయి

దర్శించుకున్న అప్పన్న ధర్మకర్తలు మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు దీపావళికి సంబంధించి ఆలయ వర్గాలు చేస్తున్న ఏర్పాట్లు పండుగలు నిర్వహణకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సూర్యగ్రహణం సందర్భంగా 25న తిరుమంజనం, మహాసంప్రోక్షణ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తమకు తెలిపారని శ్రీనుబాబు చెప్పారు.

# మెరుపులాంటి వేగంతో అలుపెరగని ప్రయాణం

5వపేజీ తరువాయి

చేస్తున్నారు. తాగునీటి సమస్యలకు స్వస్తి చెప్పారు. మాడుగులలో త్వరితగతిన తాగునీటి అవసరాలను తీర్చేందుకు 6.5 కోట్ల రూపాయలను మంజూరు చేశామని మంత్రి గ్రామస్థులకు వివరించారు. డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణాల పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

# అమరావతే రాజధాని

ప్రభాతవార్త, విశాఖపట్నం

అమరావతే ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని అని, దీనికి భారతీయ జనతాపార్టీ కట్టుబడి ఉందని, అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్‌రాజు స్పష్టంచేశారు. బుధవారం నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ శాంతి యుతంగా పాదయాత్ర చేస్తున్న అమరావతి రైతులపై వైసీపీ ఎంపీ నేతృత్వంలో దాడులకు తెగబడటం దుర్మార్గపు చర్య అని దీన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందన్నారు. కోర్టు అనుమతితో యాత్ర చేస్తున్న రైతులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు వైసీపీ గూండాలకు అండగా నిలబడి మరీ రైతులపై దాడులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. వైసీపీ లాంటి చెత్త ప్రభుత్వాన్ని దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. పవన్ కల్యాణ్‌ను ఎయిర్‌పోర్టులో అడ్డుకుని ఆంక్షలు విధించడం సరికాదన్నారు. స్వచ్ఛంగా వచ్చిన క్యాడర్‌పై అక్రమ కేసులు బనాయించి వేధంపులకు గురి చేస్తోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం గద్దె దిగే సమయం ఆశన్నమైందన్నారు. జనసేన, బీజేపీ పొత్తు కొనసాగుతోందని, భవిష్యత్‌లో కూడా కొనసాగుతుందన్నారు. టీడీపీతో పొత్తు విషయం జాతీయ నాయకత్వం చర్చిస్తుందన్నారు. అమరావతి రైతులకు మద్దతుగా బీజేపీ ఒక పాదయాత్ర మొదలు పెట్టబోతోందని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిష్టు పరశురాంపై దాడి అప్రజాస్వామికం

గాజువాక, అక్టోబర్19, ప్రభాతవార్త.



నేషనల్ న్యూస్ ఎడిటర్ కోయిలాడ పరుశురాం పై జరిగిన దాడి అప్రజాస్వామికమని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్‌కుమార్, సామాజిక వేత్త గుండుపల్లి సతీష్ డిమాండు చేశారు. దాడి అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పరుశురాంను బుధవారం పరామర్శించి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి చర్యను ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలకు ఆదేశిస్తూ మీడియా ప్రతినిధుల రక్షణకై కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఎందని కోరారు. సమాజంలో ఇటువంటి అసాంఘిక శక్తులను అణచివేసేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని కోరారు.

# జర్నలిస్టు పరశురాంకు ఫోన్లో పరామర్శించిన క్రైమ్ ఏడీసీపీ గంగాధరం

గాజువాక, అక్టోబర్19, ప్రభాతవార్త.

రైస్ మాఫియా దాడికి గురైన నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్ దినపత్రిక ఎడిటర్ కోయిలాడ పరుశురాంను బుధవారం ఏడీసీపీ గంగాధరం ఫోన్లో పరామర్శించారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. నేరస్తుల పై తగిన సెక్షన్ల కింద కేసులు నమోదుకు చర్యలు చేపడతామని అన్నారు. అవినీతి, అక్రమాల పై నిరభయంగా వార్తలు రాసే పత్రికా విలేకర్లపై దాడులు జరపడం విచారకరమని అన్నారు.

# సమాజసేవ కోసం పనిచేసే వ్యక్తులకు మంచి గుర్తింపు ఉంటుంది

గాజువాక, అక్టోబర్19, ప్రభాతవార్త



సమాజ సేవ కోసం పనిచేసే వ్యక్తులకు మంచి గుర్తింపుతో పాటు మానసిక ఆనందం కలుగుతుందని ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధానకార్యదర్శి డి.ఆదినారాయణ అన్నారు. ఉక్కు మాజీ ఉద్యోగి, సేవ కార్యకర్త మంత్రి మోహన్‌రావు పట్నాయక్ అభినందన సభ బుధవారం రాజా ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో పెదగంట్యాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహన్‌రావు చేసిన సేవలు విశేషమని ముఖ్యంగా విద్య, వైద్యం విషయంలో చేసిన సేవ మరువలేనిదాన్నరు. ఇంటక్ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ జీవితంలో సేవ చేసే అవకాశం కొద్ది మందికి మాత్రమే వస్తుందని ఆది మోహన్‌రావు పట్నాయక్‌కు రావడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఎన్.రామారావు, గొందేశి మహేశ్వరరావు, మార్టుపూడి పరదేశి, డి.సాధురెడ్డి, మంత్రి శంకర్‌నారాయణ, ఎల్లేటి శ్రీనివాసరావు, నామాల పెంటయ్య, డీవీ రమణ, పల్లం అప్పలరాజు, నరవ శ్రీను, పొట్నూరు నాగేంద్ర, గంగవరం గోపి, అధికారులు డాక్టర్ లుగున్, టోప్నో, మంత్రి నరసింహామూర్తి, బీంప్రసాద్, సీజీఎం సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటక్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం



గాజువాక, అక్టోబర్19, ప్రభాతవార్త

కర్మాగారం సెంట్రల్ స్టోర్ కూడలి ఇంటక్ పాయింట్ వద్ద స్టీల్ ఇంటక్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం స్టీల్ ఇంటక్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా స్టీల్ ఇంటక్ చీఫ్ పాట్రాన్ మంత్రి రాజశేఖర్ హాజరయి మాట్లాడుతూ ఉక్కు కార్మికుల బోనస్ సమావేశం నిన్న ఎన్‌జేసిఎస్ మీటింగు ఢిల్లీలో జరిగిందని ఎట్టకేలకు ఉక్కు కార్మికులకు 40500 రుపాయలు బోనస్ రూపంలో ఇవ్వడానికి యాజమాన్యాన్ని ఒప్పించిన ఇంటక్ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డికి స్టీల్ ఇంటక్ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కూడా కార్మికులకు బోనస్ డబ్బులును దీపావళి ముందుగా 31వేల రుపాయలను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 29వ తేదీన జరగనున్న త్రిఫ్టుసొసైటీ ఎన్నికలలో ఇంటక్ ప్యానల్ నుండి పోటీ చేస్తున్న 5గురు అభ్యర్దులను గెలిపించాని ఉక్కు కార్మికులను, అధికారులను కోరడం జరిగింది. నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ కార్మికులకు ఎన్నో ఆర్థిక, సామాజిక భద్రత కల్పించిన యూనియన్ ఇంటక్ అని కార్మికులకు అధికారులుగా చేసి జేఓ పాలసీ మలుచేసింది ఇంటక్ అని కార్మికుల ఆర్థిక ప్రయోజనాల సాధన కోసం రానున్న త్రిఫ్టు సొసైటీ ఎన్నికలలో ఇంటక్ ప్యానల్ అభ్యర్దులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కారు రమణ, కొమ్ము ప్రసాద్, రమణయ్య, నాయక్, నాయుడు, ప్రభాకర్‌రెడ్డి, బంటు రాము, ఇంటక్ ప్యానల్ అభ్యర్దులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయ ప్రగతిలో పరిశ్రమల భాగస్వామ్యం కీలకం

## ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

ఏయూ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయ అభివృద్ధిలో పరిశ్రమల భాగాస్వామ్యం సహకారం ఎంతో కీలకమని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. బుధవారం ఆంధ్రవిశ్వ విద్యాలయాన్ని సందర్శిం చిన నెక్కంటి సీఫుడ్స్ లిమిటెడ్ ఎండిఎన్ వెంకట్‌తో తన కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంపొందించడం జరుగుతోందన్నారు. దీనిలో భాగంగా నెక్కంటి సీ ఫుడ్స్ సంస్థ ఏయూతో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. ఏయూతో ఏర్పాటు అవుతున్న ఇంక్యుబేషన్, స్టార్టప్ కేంద్రాల ప్రగతి పనితీరును వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిశోధనలను తెలియజేశారు. ఏయూలో నూతన విద్యావిధానానికి అనుగుణంగా సమీకృత పీజీ కోర్సును ఫుడ్‌సైన్స్‌లో అందించడం జరగుతోందని వివరించారు. ఏయూలో నెక్కంటి చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఏయూ కె వి గోపాలస్వామి ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను సందర్శించారు. నెక్కంటి సీ ఫుడ్స్ ఎండి ఎన్ వెంకట్ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం సాదిస్తున్న ప్రగతిని తాను తెలుసుకుంటున్నానని నేడు ప్రత్యక్షంగా గమనించడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేస్తామన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతిపాదనలను స్వాగతించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె సమత రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపలో 'ఈర్లె'కు బ్రహ్మరథం!

(ప్రభాతవార్త-విశాఖపట్నం)





అనకాపల్లి జిల్లా, వి.మాడుగుల మండలంలోని మాడుగుల గ్రామంలో బుధవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తనయ ఈర్లె అనురాధకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్ర మంలో భాగంగా మాడుగుల గ్రామంలో జగనన్న అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను స్థానిక ప్రజలకు వివరించారు. ప్రతి గడపకూ వెళ్లిన ఈర్లె అనురాధను గ్రామస్తులు అక్కున చేర్చుకున్నారు. యువతీ యువకులతో పాటు వృద్ధులను కూడా అప్యాయంగా పలకరిస్తూ... జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? ఈర్లె ఆరా తీయడంతో పాటు.. మీకు తోడుగా జగనన్న వున్నారంటూ వారికి వివరించారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఈర్లె అనురాధకు జనం పూలమాలలతో ముంచేత్తుతూ.. నిరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పవన్‌కి ఆవేశం తప్ప ఆలోచన లేదు

విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కి ఆవేశం ఆకాశమంత ఉన్నా... ఆలోచన మాత్రం అవగింజంత కూడా లేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ ఎద్దేవా చేశారు. సొంతంగా పార్టీని నడపలేక పక్క పార్టీల రోడ్డు మ్యాప్ కోసం ఎదురుచూసే స్థాయికి దిగజారిపోయారని విమర్శించారు. బుధవారం ఉదయం మద్దిలపాలెం సమీపంలో వున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ఇటీవల జనసేన అధ్యక్షుడిలా కాకుండా.. బిన్ లాడెన్ బావమరిదిలా మాట్లాడారని, అది పార్టీ సమావేశం అనుకుంటున్నారా? లేదా? లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు అనుబంధ సంఘం అని పవన్ అనుకున్నారో అర్థం కావడం లేదని ఆయన వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కు అని మాట్లాడుతున్న పవన్‌కళ్యాణ్‌కు.. ఆ రాజ్యాంగం ప్రకారం ఒకరిని పీక పిసికి చంపేస్తాను అని అంటే.. దానికి రెండేళ్ళు జైలు శిక్ష అని తెలియదా? అని రాజీవ్ గాంధీ ప్రశ్నించారు. జనసేన నడిచేది భారత రాజ్యాంగం ప్రకారం కాదని.. బాబు రాజ్యాంగం ప్రకారం నడుస్తోందన్నారు. అసలు చంద్రబాబు చేత, చంద్రబాబు వల్ల, చంద్రబాబు కొరకు పనిచేస్తున్న పార్టీ జనసేన పార్టీ కాబట్టే.. ఇకనైనా జనసేన అని కాకుండా బాబూ సేన అని పార్టీ పేరు మార్చుకుంటే మంచిందని ఆయన సలహా ఇచ్చారు. పవన్‌కళ్యాణ్ వీర ఆవేశం చూస్తుంటే... వైఎస్సార్‌సీపీని ఎంత తిడితే అంత ప్యాకేజీ ఎక్కువ వస్తుందనే ఆలోచనతో పవన్.. అలా ప్రవర్తిస్తున్నాడేమో అని కొండా రాజీవ్‌గాంధీ అనుమానం వ్యక్తంచేశారు. నిజంగా కాపులకు అన్యాయం జరిగినప్పుడు పవన్‌కళ్యాణ్ ఏనాడైనా స్పందించారా?, ముద్రగడపై అంత దాడి జరిగితే కనీసం పరామర్శించారా? అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ సొంత అన్న మెగాస్టార్ చిరంజీవిని బాలకృష్ణ అవమానిస్తే ఎందుకు కనీసం ఖండించలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు. వంగవీటి రంగా హత్యకు కారణమైన చంద్రబాబు పంచన చేరి నిసిగ్గుగా రంగా హత్యకు అందరూ బాధ్యులు అని అంటావా? నిజమైన కాపు కుల ద్రోహి పవన్ కళ్యాణేనని ఆయన స్పష్టంచేశారు. పవన్‌కళ్యాణ్ తన చెప్పు.. నీ చెప్పు చేతల్లో పెట్టుకోకపోతే భవిష్యత్‌లో చెప్పు దెబ్బలు తప్పవని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఆ దేవుడి దయ, ప్రజల ఆశీర్వాదం వున్నంతవరకు.. పది మంది చంద్రబాబులొచ్చినా.. వెయ్యిమంది సోము వీర్రాజులు కలిసి వచ్చినా... ఆయన్ని ఏమీ చేయలేరని, కనీసం తాకలేరని కొండా రాజీవ్‌గాంధీ స్పష్టం చేశారు.

# అవినీతికి అడ్డా.. లైంగిక వేధింపులు ఓ లెక్క...!

5వపేజీ తరువాయి

ఖజానా సేవలో సేవలు అందుకుంటున్నారు. ప్రతి బిల్లు కూడా సీఎంఎస్‌ఎస్ ద్వారా బిల్లులు పంపుతారు. అవినీతికి అవకాశం లేకుండా నిరంతరం పర్యవేక్షించవలసిన ఉపఖజానా అధికారి అవినీతికి పాల్పడుతుంటే ఎవరితో చెప్పుకోవాలని ఉద్యోగులు లబోదిబో మంటున్నారు. విశ్రాంత ఉద్యోగులు చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఒక రేట్ నిర్ణయించారు. ఉద్యోగులు పదవీ విరమణ చేస్తే పదిశాతం నిధులు చేరయితడపాల్సిందే. లేదంటే బిల్లులో లోపాలు వున్నాయని పక్కన పెట్టేస్తారు. తనకు అనుకూలంగా వున్న ఉద్యోగులకు, ఉద్యోగం చిన్నదైనా పెద్దపీట వేస్తారు. ఈ విషయంలో జిల్లా అధికారి కూడా ఎస్టీవోను మందలించినట్టు సమాచారం. ఈ మధ్యకాలంలో ఒకరిని లంచం గురించి వేధిస్తుంటే చోడవరం ఎస్టీవోపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై జిల్లా ఖజానా అధికారి సుభాషిని చోడవరం వచ్చి విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు.

### లైంగిక వేధింపులకు తెరలేపిన చోడవరం ఉపఖజానా శాఖ

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న చోడవరం ఉపఖజానా శాఖ ఇప్పుడు తాజాగా లైంగిక వేధింపులకు తెరలేపిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. చోడవరం సబ్‌ట్రెజరీలో తనను లైంగికంగా వేధిస్తున్నారంటూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసు ్తన్న ఒక మహిళ ఉద్యోగిని ఆవేదన వ్యక్తం చేశారు. కె.కోటపాడు మండలం పనిచేస్తున్న మహిళ ఉద్యోగిని లైంగిక వేధింపులకు గురి చేస్తూ సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆమె బిల్లు పట్టుకురావాలని మెడికల్ ఆఫీసర్లతో మాట్లాడినట్టు సమాచారం. మాటల్లో చెప్పుకోలేని విధంగా ప్రవర్తించేవాడిని ఈ పథకాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకోవాలనిపించేదని ఈ సందర్భంగా కన్నీరు, మున్నీరుగా వాపోయారు. ఈ విషయాన్ని అనేకసార్లు వైద్య ఆరోగ్యశాఖ మినిస్ట్రీ రియల్ స్టాఫ్ అసోసియేషన్‌కు ఎన్జీవో సంఘాలకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వేధింపులు ఎక్కువ కావడంతో నా భర్తతో కలిసి రాష్ట్ర ట్రెజరీ శాఖ డైరెక్టర్ మోహనరావుకు నా పరిస్థితిని వివరించి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ట్రెజరీ అధికారి ఆదేశాల మేరకు బుధవారం అనకాపల్లి జిల్లా ట్రెజరీ కార్యాలయంలో అనకాపల్లి ట్రెజరీ అధికారి సుభాషిని విచారణ జరిపామని పై అధికారులకు నివేదిక పంపుతామని తెలియజేశారు.

### చోడవరం ఉపఖజానా శాఖాధికారి వివరణ

చోడవరం ఉపఖజానా శాఖ అధికారి రామారావును వివరణ కోరగా నేను ఎలాంటి లైంగిక వేధింపులు గాని అవినీతికి పాల్పడ్డలేదని కొందరు కావాలనే దురుద్దేశ్యంతో తనపై బురద జల్లుతున్నారని ఆయన వివరించారు. చోడవరంలో తను సస్పెండ్ అయితే నా సీటుపై కొంతమంది వ్యామోహంతో ఈ అభూయిత్యాలకు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించారు.

# 98వ వార్డులో బిజెపి ఆధ్వర్యంలో పట్టభద్రులు ఓట్లు రిజిస్ట్రేషన్

సింహచలం ప్రభాతవార్త

98వ వార్డులో బిజేపి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సి ఓటర్లు రిఇజస్ట్రేషన్ కార్యక్రమం బుధవారం స్థానిక కల్యాణమండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎమ్మెల్సి పి.వి.ఎన్.మాధవ్ పాల్గొని ఓటరుప్రక్రియ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు బసవ. అప్పలనాయుడు, రాష్ట్ర ఎస్సిమోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాధవి చార్లస్, పూడిపెద్దశర్మ ,పవన్‌కుమార్ తదితరలు పాల్గొన్నారు.

# 61వ వార్డు వెంకన్నపాలెం నీటి సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ సుధ



గాజువాక, అక్టోబర్19, ప్రభాతవార్త

పశ్చిమనియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ ఆదేశాల మేరకు 61వ వార్డు వెంకన్నపాలెం గ్రామ ప్రజల నీటి సమస్యను పరిష్కార దిశగా బుధవారం పైప్ లైన్ నిర్మాణం కొరకు కార్పొరేటర్ కొణతాల సుధ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన వార్డులో ఎటువంటి సమస్య ఉన్న నేరుగా తెలిపాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ కనకరాజు, నాయకులు పిలకరామ్మోహన్‌రెడ్డి, దాడి సత్యనారాయణ, సీహెచ్ నూకరాజు, భూషఅప్పలరెడ్డి, సోను, పాండు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్థిక రంగంలో విద్యార్థులకు అవగాహన అవసరం

విశాఖపట్నం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



భావి పౌరులను తీర్చిదిద్దడంలో యూనియన్ బ్యాంక్ పోషిస్తున్న నిర్మాణాత్మక పాత్ర ప్రశంసనీయమని ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాద రెడ్డి అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం జోనల్ కార్యాలయ పరిధిలో బ్యాంకు నిర్వహించిన యూ-జీనియస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆర్థిక రంగంలో అనునిత్యము వస్తున్న మార్పుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల పాత్ర ఎంతైనా ఉందని అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ వద్దాది కృష్ణమోహన్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి పొదుపుని ప్రోత్సహించడం ద్వారా పరోక్షంగా జాతి ఆర్థిక నిర్మాణానికి దోహదం చేసిన వారవుతారని ఈ ప్రయత్నంలో యూనియన్ బ్యాంకు కృషి అభినందనీయమని అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం, ఫీల్డ్ జనరల్ మేనేజర్, కెయస్‌డి శివ వరప్రసాద్ మాట్లాడుతూ తమ జోన్ పరిధిలో 500 శాఖల ద్వారా సుమారు 67 వేల కోట్ల వ్యాపారాన్ని చేస్తున్నామని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వివిధ రకాలైన రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. గురుప్రణామ్ అనే ప్రత్యేక పథకం ద్వారా తక్కువ వడ్డీకే ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజులు లేకుండా విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారికి రుణాలు అందజేస్తున్నామన్నారు. యూ జీనియస్ క్విజ్ ప్రోగ్రాంలో శ్రీకాకుళం, విశాఖపట్నం విజయనగరం, కాకినాడ రాజమండ్రికి చెందిన 123 పాఠశాలలకు చెందిన 492 విద్యార్థులు పాల్గొనగా విశాఖపట్నం స్థాయి విజేతగా అల్వార్ దాస్ స్కూల్, ఎమ్‌విపి కాలనీ స్కూలు వాళ్ళు నిలిచారు. నవంబర్‌లో ముంబైలో జరిగే పోటీలో ఈ విద్యార్థులు పాల్గొంటారని దేశవ్యాప్త పోటీల్లో ఫైనల్ విజేతలు నిర్ణయిస్తారని కార్యక్రమం కన్వీనర్ యూనియన్ బ్యాంక్ ఆఫీసర్ చీఫ్ మేనేజర్ సన్యాసి రాజా తెలియజేశారు. డిప్యూటీ జోనల్ హెడ్ గుణానంద్ గాంధీ విశాఖపట్నం రీజనల్ హెడ్, నటరాజ్, ఎల్ కే సుధాకర్, ఎజీఎం, బీబీ లంక ఎజీఎం నరేష్ కుమార్ ఎజీఎం ఫీల్డ్ జనరల్ మేనేజర్ ఆఫీస్ సిబ్బంది, బ్రాంచీల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జాయింట్ డైరెక్టర్

పి.ఎం పాలెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

డా.టి.సుశీల, జాయింట్ డైరెక్టర్, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ (కుటుంబ డాక్టర్ విధానం) రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారి విశాఖపట్నం జిల్లాలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల గంభీరం వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సందర్శించి వైద్యులు, ఏ.ఎన్.ఎం.లు, ఆశా కార్యకర్తలకు కుటుంబ డాక్టర్ విధానంలో వారి విధి విధానాలను తెలియచేశారు. దీనిలో భాగంగా కుసులువాడ, బోని వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను సందర్శించి వారితో పరికరాలు, మందులు తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. సిబ్బంది అందరిని కుటుంబ డాక్టర్ విధానం మీద ముందస్తుగా ఏ విధంగా విధులు నిర్వర్తించాలని తెలియచేశారు. రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ గల పద్మనాభం, మద్ది, శివటం వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లని సందర్శించి అక్కడ కావాల్సిన మందులు, పరికరాలు గురించి సిబ్బందితో చర్చించారు. బీటా టాం, టాం ద్వారా ప్రజలందరికీ కుటుంబ డాక్టర్ విధా నం గూర్చి తెలియచేయాలని సూచించారు. శశిభూషణ్, డి.పి.ఒ, ఎన్.హెచ్.ఎం, వైద్యులు పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

పీఎం పాలెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

కమీషనర్, వైద్య ఆరోగ్య శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ, జిల్లా కలెక్టర్, విశాఖపట్నం వారి ఆదేశాలను అనుసరించి అనకాపల్లి జిల్లాలో పట్టణ ఆరోగ్య కేంద్రాలలో 5 మెడికల్ ఆఫీసర్స్ పోస్టులకు ఎం.బి.బి.ఎస్ విద్యార్హత, ఎం.సి.ఐ గుర్తింపు లేదా సమాన అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. ఈ ఉద్యోగమునకు పారితోషకం నెలకి రూ.48,145 దీనికి రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించునని తెలిపారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు వారి విద్యార్హత ధృవ పత్రాలతో పాటు ఒక జత జెరాక్స్ కాపీతో ఈ నెల 22న సాయంత్రం 5గం.ల లోపు విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో సమర్పించగలరని తెలిపారు.

## జీవో నెంబర్ 52ను రద్దు చేయాలి

**బోయవాల్మీకి, బెంతు ఒరియాను ఎస్టీ జాబితాలో చేర్పించేందుకు**
**రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వన్‌మెన్ కమిషన్‌ను వ్యతిరేకించాలి**
**-గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స డిమాండ్**

పాడేరు, అక్టోబర్19, ప్రభాతవార్త

బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వన్ మెన్ కమిషన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్‌ని రాష్ట్ర ప్రభుత్వం నియమించి మూడు నెలల్లో నివేదిక సమర్పించాలని జీవో నెంబర్ 52ను జారీ చేసిందని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స పేర్కొన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బోయవాల్మీకి, భెంతు ఒరియా ప్రజల సంస్కృతి సాంప్రదాయాల, ఆచార వ్యవహారాలు, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార్య ఆహారాలకు విరుద్ధ మన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం బోయవాల్మీకిని ఎస్టీ జాతిలో చేర్పించడానికి ఒన్మెన్ కమిషన్ నియమించి, నివేదికను అసెంబ్లీలో ఆమోదం నిమిత్తం చేసిన తీర్మానంపై గిరిజనులు నిరసన వ్యక్తం చేశారు. గిరిజనులు నిరసనకు తలొగ్గిన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానంను ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయలేక పోయిందని గుర్తు చేశారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానంను వ్యతిరేకిస్తూ భారత రాష్ట్రపతికి గిరిజన సంఘం ఫిర్యాదు చేయడంతో నాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వము తదుపరి చర్యలకు పూనుకోలేదన్నారు. బోయ వాల్మీకి, బెంతు ఒరియా స్థానిక గిరిజన తెగల భాషా సంస్కృతి ఆచార్య వ్యవహారాలు సంబంధం లేదని రాజకీయ ప్రయోజనం, అవకాశవద రాజకీయాలతో గిరిజన తెగలలో బోయ వాల్మీకి, బెంతు ఒరియను విలీనంకు ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించడం దారుణమన్నారు. వన్‌మెన్ కమిషన్‌ను గిరిజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడ రిటైర్ ఐ.ఏ.ఎస్ అధికారి శర్మతో వన్‌మెన్ కమిషన్‌ను బెంతు ఒరియా కోసం నియమించడాన్ని సీతంపేట, పార్వతీపురం మన్యంలో గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకించారని అప్పలనర్స అన్నారు.

## పట్టణంలో ఆహార నాణ్యతా తనిఖీలు చేపట్టాలి

యలమంచిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో చూసుకున్నట్లయితే సుమారు 7 రెస్టారెంట్లు, 5 భోజనం హోటళ్ళు, 5 ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఉదయం, సాయంత్రం పట్టణ ప్రజలకు సరఫరా చేసే అల్పాహార దుకాణాలైతే అనేకమున్నాయి. అయితే ప్రస్తుతం ఏ ఇంట్లో చూసినా సర్వ సాధారణంగా సమయాభావం వలనో లేదో ఉద్యోగ దృష్ట్యా ఖాళీ లేకనో హోటళ్ల మీదే అధిక మొత్తంలో ఆధారపడుతున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం 100కి 90శాతం ప్రజలు బయట హోటళ్లలోనే ఆహారాన్ని కొనుక్కుని తినడమనేది ప్రస్తుతం సర్వ సాధారణమైపోయినటువంటి విషయం. ఎవరు జీవించాలన్నా ఆహారం అత్యవసరం. ఆరోగ్యకర ఆహార భద్రత ప్రతి ఒక్కరి హక్కని తెలుసు. అసలు పట్టణ మున్సిపాలిటీలో 5 సంవత్సరాల క్రితం శానిటరీ ఇన్‌స్పెక్టర్స్‌కే ఆహార నాణ్యతను పరిశీలించే అధికారులు ఉండేవి. ప్రస్తుతం వారికి ఆ అధికారులు లేవు. దీనితో జిల్లా అధికారి మాత్రమే తనిఖీ చేస్తుంటారు. హోటళ్లలో తయారు చేసే ఆహార పదార్థాలలో నాణ్యత లోపించిందని తెలిసినప్పటికీ ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. రెస్టారెంట్లు, మెస్‌లు, చిన్న చిన్న హోటళ్ల అందించే ఆహార పదార్థాల నాణ్యతపై నియంత్రణ విధించేవారిని ఎలా చేరుకోవాలో తెలియడం లేదని పలువురు వాపో తున్నారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా హోటళ్లు, రెస్టారెంట్లు ఆహారం అందించని పక్షంలో ఫుడ్ అండ్ సేఫ్టీ స్టాండర్డ్స్‌ని తనిఖీ చేసేదెవరు. ఏదైనా రెస్టారెంట్‌కు వెళ్ళినప్పుడు లేదా ఫుడ్ ఆర్డర్ చేసినప్పుడు కానీ వారు తగిన నాణ్యతా ప్రమాణాలను పాటించడం లేదనిపిస్తే, వినియోగదారులెవరికి ఫిర్యాదు చేయాలి? అనే సందేహం పట్టణ ప్రజల్లో మీమాంసగా ఉంది. సాధారణంగా చూసుకున్నట్లయితే ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు ఒక్క రూపాయి లేదా 2 రూపాయలు పెంచిన వెంటనే అడ్డు అదుపు లేకుండా హోటళ్లలో విక్రయించే ఆహార పదార్థాలు ధరలు కూడా ఒక్కసారిగా రూ.5ల పై చిలుకే అమాంతం పెంచేస్తుంటారు. అయితే దానికి తగ్గా నాణ్యతనైతే పాటించడం లేదని దీనిపై జిల్లాలో సంబంధిత అధికారులు హోటళ్ళు, రెస్టారెంట్లని తనిఖీ చేసి వినియోగదారులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని, అలాగే ఆహార పదార్థాలు విక్రయించే యజమానులు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కాంటాక్ట్ నెంబర్లను దుకాణాలలో కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## భర్త కనబడటం లేదనీ భార్య ఫిర్యాదు

తగరపువలస,అక్టోబర్18ప్రభాతవార్త

తన భర్త గత 15 రోజుల నుండి కన్పించడం లేదనీ ఆయన భార్య కదిరి యశోద ఫిర్యాదు ఇచ్చినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం భీమిలి తోటవీధికి చెందిన కదిరి వాసు (36)ఈనెల 13 న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో స్కూటీపై తోటవీధి వైపు వెళుతుండగా వాళ్ళ బంధువులు డబ్బులు బాకీ విషయంలో వాసుని కొట్టారు. దాంతో ఆ విషయం తన భార్యకు చెప్పడంతో వేరేవారికి చెప్పినచ్చజెపుతామనీ ఆమె చెప్పింది. అయితే మరుసటి రోజు ఉదయం 5గంటలకు ఆమె చూసేసరికి వాసు అకస్మాత్తుగా కనిపించకుండా పోయాడు. దాంతోచుట్టుపక్కల బంధువులు ఇళ్ళల్లో ఎంత వెతికిన కనబడ లేదు. దాంతో ఈనెల 17న యశోద భీమిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిర్లక్ష్యం నీడలో జగనన్న గోరుముద్ద పథకం

యలమంచిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకం ఎంత నిర్లక్ష్యంగా జరుగుతుందో, దీనిని అధికారులు గానీ అక్కడ పర్యవేక్షిస్తున్న ప్రధానోపాధ్యాయుడు గానీ ఉపాధ్యాయులు గాని ఎవరు పట్టించుకునే స్థితిలో లేరు. యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకంలో విద్యార్థులకు తయారు చేస్తున్న ఆహారంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి కానీ ప్రధానోపాధ్యాయుడు గానీ ఉపాధ్యాయులు గాని ఎవరు పట్టించుకోకపోవడంతో జగనన్న గోరుముద్ద నిర్వాహకులు వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. పాఠశాలలో 40 మంది పిల్లలకు గాను రెండు క్యారెట్లు రెండు ఉల్లిపాయలు కొద్దిగా పది పచ్చిమిరప కాయలతో ఆహారం తయారు చేస్తున్నారు. ఇది ఎంత దారుణమైన పరిస్థితితో, పచ్చి మిరపకాయలు పాడైపోయి ఉన్నాయని దీనిపై అక్కడ ఉన్న నిర్వాహకులను సంప్రదించగా వారి దగ్గర నుంచి సరైన సమాధానం లభించలేదని అక్కడే ఉన్న ప్రధానోపాధ్యాయుడు ట్రైనింగ్‌లో ఉండగా స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలికి మధ్యాహ్నం మెనూ కూడా తెలియని పరిస్థితుల్లో ఉన్నారని ఉపాధ్యాయులు ఒక మెనూ చెప్పగా జగనన్న గోరుముద్ద నిర్వాహకులు ఒక మెనూ చెబుతున్నారని ఇక్కడ పాఠశాలలో అసలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని నిర్వాహకులు గాని అధికారులు గానీ ఎవరూ పట్టించుకోవడంతో ఎవరికి నచ్చినట్లు వారు వ్యవహరిస్తున్నారని స్థానికులు, తల్లిదండ్రులు వాపోతున్నారు.

## నేటి నుండి అనంతుని పవిత్రోత్సవాలు ప్రారంభం

పద్మనాభం అక్టోబర్ 19ప్రభాతవార్త



పవిత్ర గోస్తనీ నది తీరాన వెలసిన అనంత పద్మనాభ స్వామి పవిత్రోత్సవాలు శుక్రవారం నుండి మూడు రోజులపాటు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా తమిళనాడులో శ్రీరంగ క్షేత్రం నుంచి రప్పించిన పట్టు పవిత్రముల సమర్పణ వంటి విశేష కార్యక్రమంలో అర్చక స్వాములు పండితులచే ప్రత్యేక హెూమాలు నిర్వహించ బడునని అలాగే శుక్రవారం సాయంత్రం పుట్ట బంగారం కార్యక్రమం నిర్వహించబడునని 23వ తారీఖున స్వామి వారికి శాంతి కల్యాణ మహెూత్సవము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పద్మనాభం పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల హాజరై స్వామివారి ఉత్సవాలను తిలకించి ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## నీటి సమస్యకు పరిష్కారం

ఆనందపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త




మండలంలోని వేములవలస పంచాయితీ వైఎస్సార్ కాలనీ కుటుంబాలకు ఎట్టకేలకు త్రాగునీటి సమస్య పరిష్కారం అయ్యింది. వాటర్ ట్యాంక్ నుండి కుళాయిలకు నీరు రాక గత వారం రోజులుగా నరకయాతన పడ్డారు. ఈ విషయాన్ని స్థానిక పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన స్పందించి పాత మోటర్‌ను మార్చి కొత్త మోటార్‌ను అనుసంధానం చేయించారు. దీంతో కాలనీవాసులు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అతని వెంట ఉన్న ఎలక్ట్రీషియన్ ఎర్రాజి స్వామి నాయుడును కూడా అభినందించారు.

## నిరుపేద ఆర్యవైశ్యులకు వడ్డీ లేని రుణాలు

మాడుగుల, అక్టోబర్ 19 ప్రభాతవార్త



అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద ఆర్యవైశ్యులకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను బుధవారం చోడవరం వాసవి క్లబ్ ద్వారా ఐదుగురు చిరు వ్యాపారులకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున అందజేశారు. సెల్ఫ్ ఎంప్లాయి మెంట్ పథకం కింద ఐదుగురు సభ్యులకు చెక్కులను బుధవారం చోడవరం శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా గవర్నర్ శ్రీనాథ శ్రీను చేతుల మీదు గా అందజేశారు. ఈ మొత్తాన్ని సద్దినపరుచుకొని సకాలంలో తిరిగి చెల్లించాలని సభ్యులకు సూచించారు. జిల్లా వైస్ గవర్నర్ శ్రీనాథ్ మధు, రీజనల్ చైర్మన్ బలబద్రుని రాజేష్, చోడవరం క్లబ్ పూర్వపు అధ్యక్షులు పసుమర్తి హరిబాబు, జిల్లా ఇన్‌చార్జ్ పసుమర్తి లక్ష్మణరావు, క్లబ్ ప్రెసిడెంట్ పూసర్ల సతీష్, సెక్రటరీ పసుమర్తి అశోక్, ట్రెజరర్ బోగవెల్లి గణేష్, సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మంచినీటి కొళాయిలు

ఆనందపురం అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని మామిడి గ్రామపంచాయితీ పరిధిలో ఎన్‌జిఆర్ పురం ఎస్టి కాలనీలో 4 లక్షలు పంచాయితీ నిధులతో ఏర్పాటుచేసిన ఇంటింటికీ కుళాయిలను పంచాయితీ సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు (చంటి) ప్రారంభించారు. కాలనీలో మంచినీటి బోరు, ట్యాంక్ ఏర్పాటు చేసి ఇంటింటికి పైపులైన్లు ద్వారా మంచినీటి అందిస్తున్నామన్నారు. కోళాయిలు ఏర్పాటుతో సుమారు 50 కుటుంబాలకు మంచినీటి అందిస్తున్నామన్నారు. మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ఐటిలో క్లీన్ ఇండియా 2.0

ఆనందపురం 19 అక్టోబర్ ప్రభాతవార్త




మండలంలోని సొంత్యాం వద్ద గల నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో క్లీన్ ఇండియా 2.0 కార్యక్రమం చేపట్టారు. భారత ప్రభుత్వం క్లీన్ ఇండియా 2.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపక బృం దం కళాశాల లోపల పరిసరాల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మురుగు దాస్ మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ అందరి ఆశయం అని, ప్రతీ విద్యార్థి బాధ్యతగా స్వచ్ఛ భారత్‌లో పాల్గొవాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుండి సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ హరి కృష్ణ, డీన్ డాక్టర్. శర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని సత్కరించిన బిజెపి నాయకురాలు

మాడుగుల అక్టోబర్ 19 ప్రభాతవార్త



ప్రభుత్వ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు బుధవారం మాడుగుల పంచాయతీలో రెండో రోజు గడపగడపలో పర్యటించారు. దానిలో భాగంగా రావి చెట్టు జంక్షన్ వద్ద గడప కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు మండల సంతోష్ సుబ్బలక్ష్మి, వాసు ఇంటి వద్దకు వచ్చేసరికి వారు ఉప ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి అభినందించారు. ముఖ్యంగా రావిచెట్టు జంక్షన్ వద్ద గల పురాతన పాఠశాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాడుగుల అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు.

## మార్కెట్ కమిటీ ద్వారా మెరుగైన సేవలు

**కొలువు దీరిన మార్కెట్ కమిటీ పాలకవర్గం -హాజరైన ఎంపీ సత్యవతి, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ**

చోడవరం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. మార్కెట్ కమిటీ యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్‌గా యేడువాక వెంకట సత్యారావు, ఉపాధ్యక్షులుగా రాజాన నర్సింహులు డైరెక్టర్లతో వ్యవసాయ శాఖ ఏడీ రవీంద్రనాథ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల రైతులకు సహాయ సహకారాలు అందించాలని, ఆర్బీకేల ద్వారా రైతులకు అందుతున్న విత్తనాలు ఎరువులు ఎలా అందుతున్నాయో తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, కొత్త పాలకవర్గం ద్వారా రైతులకు మరింత సేవలు అందించడమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పాలకవర్గం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలియచేయడానికి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన యేడువాక సత్యారావు ఉదాహరణ అన్నారు. బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తు రైతులకు మరింత సేవలు అందించాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన యేడువాక సత్యారావు ప్రమాణస్వీకారం చేయడానికి తన గ్రామం గోవాడ నుండి మోటార్ సైకిళ్ళు, కార్లు, ఆటోలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక స్వయంభూ విఘ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అనేక మంది వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఏడువాక సత్యారావుని పెద్ద ఎత్తున సత్కరించారు. అలాగే ఎంపి, ఎంఎల్ఏలను కూడా ఘనంగా సత్కరించారు. సత్యారావు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ద్వారా మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు.



## గోడిచెర్ల వద్ద ఘోర ప్రమాదం

**కుమార్తె మృతి తండ్రికి తీవ్రగాయాలు -విషాదంలో జానకాయపేట**

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని గోడిచెర్ల వద్ద బుధవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. జానకయ్య పేటకు చెందిన కురందాసు నాగలక్ష్మి 37సం.లు ఈమెకు ఆరోగ్యం బాలేదని తండ్రి కుండ్ల వెంకటేశ్వరరావు కాకినాడ జిల్లా తుని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. తన బైక్‌పై కుమార్తె నాగలక్ష్మి తీసుకెళ్తుండగా గుడిచర్ల వద్దకు వచ్చేసరికి తుని వైపు వస్తున్న లారీ అదుపుతప్పి ఢీకొట్టింది. ఆ సమయంలో వెనుక ఉన్న నాగలక్ష్మి పడిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నాగలక్ష్మి మృతిచెందగా తండ్రి వెంకటేశ్వరరావుకు తీవ్రంగా గాయపడ్డాడు. కుమార్తె ఆరోగ్యం బాలేదని తీసుకెళ్తుంటే ఈ విధంగా చూస్తానని అనుకోలేదని మృతదేహం మీద పడి భోరున విలపించాడు. నాగలక్ష్మి జానకిరావుపేట వార్డు సభ్యురాలు గా ఉన్నారు. సంఘ టన విషయం తెలిసిన వెంటనే ఎస్సై శిరీష హైవే సిబ్బంది చేరుకొని పరిస్థితిని తెలుసుకున్నారు. కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉండగా నాగలక్ష్మి చనిపోయిన విషయం తెలుసుకున్న జాన కయ్యపేట గ్రామం విషాదం అలముకుంది. తండ్రిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. గాయ పడిన తండ్రిని తుని ఆసుపత్రికి తరలించారు.

## పర్యవేక్షణ ఉండాలి : ఎండిఓ

నక్కపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని అన్ని అభివృద్ధి పనులకు సంబంధించి నిరంతర పర్యవేక్షణ ఉండా లని ఎండిఓ దెందుకూరు సీతా రామరాజు సూచించారు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న పథకాల విషయమై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా కృషి చేయడంతో పాటు ప్రతి ఒక్క పథకం సకాలంలో పూర్తి కావాలని నిర్మాణాలు కూడా పూర్తి చేయాలని అవన్నీ పూర్తి కావాలంటే మండల అధికారులందరూ ఒక టీం వర్క్‌గా ముందుకు సాగాలని కోరారు. ఈవోపీఆర్డి వెంకట్ నారాయణ హౌసింగ్ ఏఈ రామకృష్ణ ఉన్నారు.

## మత్స్యగెడ్డ పరివాహక ప్రాంతాల్లో తప్పని తెప్పలపై ప్రయాణం

ముంచంగిపుట్టు, అక్టోబర్ 19 ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో ప్రవహిస్తున్న మత్స్యగెడ్డ పరివాహక ప్రాంతాల్లో ఆదివాసి గిరిజనులకు తెప్పలపై ప్రయాణం తప్పడం లేదు. ఏ చిన్న అవసరం వచ్చినా తెప్పదాటి వెళ్లాల్సిందే. జోలాపుట్టు జలపాతం ఉగ్రరూపం దాల్చింది. పలు గ్రామాలు చుట్టూ నీరుచేరడంతో దీవిని తలపిస్తోంది. గొడుగులపుట్టు గొడ్డిపుట్టు పడాలపుట్టు కుమర్తిపుట్టు గ్రామాల నుంచి తెప్పలపై రాకపోకలు సాగిస్తున్నారు. వీరు పండించిన దినుసులు అమ్మాలన్నా నిత్యావసర వస్తువులు కొనాలన్నా ముంచంగిపుట్టు వారపు సంతకు వెళ్లి తీరాల్సిందే. సుజనపేట నుంచి తారు రోడ్డు ఉన్న వారపు సంతకు 20 కి.మీ ప్రయాణించాలి. ప్రమాదం అని తెలిసినా తెప్పలపైన అయితే తక్కువ సమయంలో చేరుకోవచ్చునని గిరిజనులు తక్కువ సమయంలో చేరుకోవచ్చునని భావిస్తున్నారు. కుమ్మరిపుట్టు వద్ద బ్రిడ్జి నిర్మించాలని ఈ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు.

## వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గాల

**సోషల్ మీడియా విభాగ కమిటీ కన్వీనర్లు, కో-కన్వీనర్ల నియామకం**

విశాఖపట్నం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా విభాగ కమిటీ కన్వీనర్లు, కో-కన్వీనర్లను ఆ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం రాత్రి విడుదల చేసింది. విశాఖపట్నం జిల్లా భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్‌గా భాగం స్వాతి సుధాకర్‌ను నియామకం చేయగా, కో-కన్వీనర్లగా బాలకృష్ణ చైతన్య, కోరాడ అప్పలస్వామి, శిరపు వంశీరెడ్డి, శంకరరావులను నియామకం చేశారు. విశాఖ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్‌గా గరికిన వెంకట్, కో-కన్వీనర్లగా బండారు భవాని శంకర్, విష్ణు వర్ధన్, కిలాని రాంప్రసాద్, గరికిన రాధాకృష్ణలను, విశాఖ దక్షిణ నియోజకవర్గం కన్వీనర్‌గా జల్లి రాజశేఖర్, కో-కన్వీనర్లగా నెల్లి వంశీ, నమ్మి భరత్, సిరిపురపు అన్నమాని, సారిపల్లి సంతోష్ కుమార్‌లను నియామకం చేశారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం కన్వీనర్‌గా గర్బాపు అనిల్ శర్మ, కో-కన్వీనర్లగా షేక్ అబ్దుల్ ఖాదర్, బెందుర్తి డానియల్ ఫిన్నే, కుంచం శివకుమార్, ఎల్లపు మహి వైఎస్సార్, విశాఖ పశ్చిమ నియోజవకర్గం కన్వీనర్‌గా మడక శ్రీనివాస్, కో-కన్వీనర్లగా గుదల బాబూరావు, నాగెరెడ్డి కిరణ్‌రెడ్డి, తంతిటి సంపత్‌కుమార్, రాపేటి రాంప్రసాద్, గాజువాక నియోజకవర్గం కన్వీనర్‌గా రెయ్యి జగదీష్‌రెడ్డి, కో-కన్వీనర్లగా మదల మణికంఠ, షాహిద్ హుస్సేన్ షేక్, మోహన్ వైజాగ్, ప్రసాద్ కల్లూరిలను నియామకం చేస్తూ వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ప్రకటనను విడుదల చేసింది.

## మెడికల్ కళశాల సమీపంలోనే జగనన్న స్మార్ట్ విలేజ్ -చర్యలు చేపట్టిన అధికారులు

మాకవరపాలెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని బీమబోయినపాలె ం రెవిన్యూ పరిదిలోని జగనన్న స్మార్ట్ విలేజ్ నిర్మాణానికి అధికార యంత్రాంగానికి చర్యలు చేపట్టారు. ఈమేరకు బుదవారం నర్సీపట్నం అర్‌డిఓ భవానీ ప్రసాద్ తహశీల్దార్ ప్రసాద్‌రావుతో కలిసి స్థల పరిశీలన చేసారు. మెడికల్ కళాశాల సేకరించిన భూములకు అనుకొని ఉన్న 38ఎకారాల డి.పట్టా భూములను తీసుకునేందుకు చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించి సర్వే సిబ్బందితో అర్‌డిఓ ఈభూములను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శంకర్‌రావు మండల సర్వేయర్ విఅర్‌ఓ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే

ఇచ్ఛాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలో శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు సుడిగాలిపర్యటన నిర్వహించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో కలిసి ఈదుపురంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. బాలకృష్ణాపురంలో సామాజిక భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంపి ల్యాడ్ నిధులతో కేశుపురం, సన్యాసిపుట్టుగలో సామాజిక భవన నిర్మాణానికి, తిప్పన పుట్టుగలో సామాజిక భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంతోటూరులో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. మశాఖపురంలో సామాజిక భవన నిర్మాణానికి మున్సిపాలిటీ రత్తకన్నలో సామాజిక భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. లొద్దపుట్టిలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు మెండ దానునాయుడు, సాడి సహదేవరెడ్డి, మేరుగు నారాయణ, సుభాష్‌రౌళో, ఆశి లీలారాణి, నందికి జాని తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ ఏరియా ఆసుపత్రిలో క్లీన్ ఇండియా

పాలకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పాలకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్లీన్ ఇండియా కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ సేవా విభాగం 1. 2 యూనిట్ల ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ జి.జనార్ధననాయుడు అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాలకొండ ఏరియా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా వుంచేందుకు విద్యార్దినీ విద్యార్థులు తమ వంతు కృషిచేశారు. నిత్యం పరిశుభ్రంగా వుంటే వ్యాధుల బారిన పడే అవకాశముండదని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ రవీంద్రకుమార్, నర్సింగ్ సూపరింటిండెంట్ సోఫియా తమ సిబ్బందితో విద్యార్దినీ విద్యార్థులతో కలసి ఏరియా ఆసుపత్రిని పరిశుభ్రంగా వుంచేందుకు సహకరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు బి.రాజు, బి.ప్రభాకరరావు, కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరావు, ఎన్.శంకర్‌బాబు అధ్యాపకలు, ఇతర సిబ్బంది, ఏరియా ఆసుప త్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

పాలకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గంలోని పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, బూత్‌లెవెల్ అధికారులను వెంటనే నియమించాలని పాలకొండ టిడిపి నియోజవకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ అధికారులను కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో తమ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి పార్టీ జయకేతనం ఎగురవేయాలన్నారు. మండలంలోని ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్‌ను గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించేలా చూడాలని కార్యకర్తలను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, మండల అధ్యక్షులు గండి రామినాయుడు, మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, మాజీ ఆసుపత్రి అభివృద్ధి సంఘ చైర్మన్ వెన్నపు శ్రీనివాసరావు, పార్లమెంట్ కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు జాడ శ్రీధర్, సిరిపురపు జగదీష్, మాచర్ల నందీశ్వరరావు, యామక అప్పలనాయుడు, కోట సంగం నాయుడు, వాకముడి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళాపురంలో వైద్యశిబిరం

పాలకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పాలకొండ మండలం పెదమంగళాపురం గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో, నాయకులు కూరంగి నాగేశ్వరరావు సమక్షంలో ఉచిత వైద్యశిబిరం బుధవారం జరిగింది. గ్రామ జనసేన నాయకులు జల్లు సోంబాబు వైద్యశిబిరం ఏర్పాటు చేయగా దాదాపు 150 మంది రోగులు ఈ వైద్యశిబిరంలో పాల్గొన్నారు. షుగర్, బిపి, గుండెకు సంబంధించిన వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలు వున్నా, దీర్ఘకాలిక సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తేవాలని, వారికి జనసేన పార్టీ అండగా వుండి తగిన వైద్యసౌకర్యాలు కల్పించేందుకు కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాలకొండ మండలం జనసేన నాయకులు పాల్గొన్నారు.

## లుంబూరు గృహనిర్మాణాలను పరిశీలించిన సబ్‌కలెక్టర్

పాలకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పాలకొండ పట్టణంలోని లుంబూరుకు సమీపంలో నిర్మాణాలు జరుగుతున్న గృహనిర్మాణాలను పాలకొండ సబ్‌కలెక్టర్ నూర్ కొమర్ బుధవారం పరిశీలించారు. నిరుపేదలకు అందిస్తున్న జగనన్న గృహనిర్మాణ పథకాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే లుంబూరు లేఅవుట్లలో మౌళిక సదుపాయాలు, రహదారులపై గృహనిర్మాణ అధికారులతో కాసేపు మాట్లాడారు. వర్షాకాలం కావడంతో రహదారులు లేకపోవడం గమనించిన ఆయన ముందుగా ఈ నిర్మాణాల్లో రహదారి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఇంటర్నెరోడ్లను ఏర్పాటు చేస్తే లబ్దిదారులు నిర్మాణాలకు సంబంధించిన మెటీరియల్ సిమెంట్, ఇటుక, ఇనుము వంటివి రవాణా చేసుకునేందుకు వీలు కలుగుతుందని ఇఇ రమేష్‌కు తెలిపారు. అలాగే విద్యుత్, నీటి సౌకర్యంపై ఆరా తీశారు. జగనన్న కాలనీలో పలు లోటుపాట్లు ఉన్నాయని నివారించే చర్యలు చేపట్టాలని పలు సూచనలు అందించారు. లేఅవుట్‌లో డ్రైనేజీ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని, ప్రతి ఒక్క నిరుపేదకు సొంతింటి కళ నెరవేరేలా చర్యలు తీసుకోవాలని సబ్‌కలెక్టర్ కొమర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో ఆయనతో పాటు తహశీల్దార్ పి.సోమేశ్వరరావు, హౌసింగ్ ఎఇ మాధవరావు, పాలకొండ సచివాలయాలకు సంబంధించి ఇంజనీర్లు స్వాతి, బంగ్రరాజు, శార్వాణి, రవళి, రవి, మున్సిపల్ ఇంజనీర్లు దేవిప్రసాద్, కృష్ణ తేజ తదితర సిబ్బంది ఉన్నారు.

## పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

సీతంపేట,అక్టోబర్ 19 ప్రభాతవార్తః



పట్టభద్రులు అందరూ ఓటును నమోదు చేసుకోవాలని ఐటిడిఎ పీవో బి నవ్య అన్నారు.బుధవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పాలకొండ నియోజకవర్గ పరిధిలోని డిజిటల్ అసిస్టెంట్లు,బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు 2019 అక్టోబర్ 30నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారందరూ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు.సచివాలయ సిబ్బంది అందరూ అర్హులైన వారు ఓటు నమోదు చేసుకొనేలా అవగాహన కల్పించాలని సూచించారు.నవంబర్ 7వ తేదీలోగా అందరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు.ప్రతీ మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో ఓటు నమోదుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసామని,ఆయా కేంద్రాలకు వెళ్లి ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.గతంలో నమోదు చేసుకున్న ఓటరు లిస్ట్ పూర్తిగా రద్దు అయ్యిందని,పట్టభద్రులు అందరూ కొత్తగా తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డిజిటల్ అసిస్టెంటులు,విఆర్ఓలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్‌కు సిరిపురం విద్యార్థులు ఎంపిక

సంతకవిటి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం వెంకటరావు తెలిపారు. ఈ నెల 21 నుంచి 23 వరకు అల్లూరి సీతారామరాజు స్టేడియం, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. అండర్ 14 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెం, 600 మీటర్ల పరుగు పందెంను బీర సోనియా, షాట్‌పుట్ త్రోకు అండర్ 16 విభాగంలో పాలవలస రాజ్‌కుమార్, 100 మీటర్లు, 300 మీటర్ల పరుగుపందెంకు పాండ్రంగి శ్రీలత 300 మీటర్ల పరుగుపందెం, 800 మీటర్ల పరుగు పందెంనకు ఎంపికైనట్లు పీడీ తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను ఉపాధ్యాయులు మహాలక్ష్మి, ఆదినారాయణ, వెంకటరావు, వసంతలక్ష్మి, శ్రీనివాసరావు, అప్పలరాజు, శ్రీనివాసం, రంగమ్మ, ఎస్ఎంసి చైర్మన్ కర్రి రాజేష్ తదితరులు అభినందించారు.

## ప్రాంతీయ పౌర నౌకాయాన భద్రతను మెరుగుపర్చడానికి ఆస్ట్రేలియా చర్యలు

సరుబుజ్జిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ప్రాంతీయ పౌర నౌకాయాన భద్రతను మెరుగు పర్చడానికి ఆస్ట్రేలియా నౌకాయానం చర్యలు తీసుకుంటుందని ఆ దేశ నేవీ అధికారులు తెలిపారు. కమాండర్ మారిటైమ్ బోర్డర్ కమాండ్ /కమాండర్ జాయింట్ ఏజెన్సీ టాస్క్‌ఫోర్స్ ఆపరేషన్ సావరిన్ బోర్డర్స్, ఆర్ఎఎన్ రియర్ అడ్మిరల్, జస్టిన్ జోన్స్ సిఎస్‌ఈ భారతదేశంలో పర్యటిస్తున్న వేళ వారు నగరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పౌర నౌకాయాన భద్రతకు సంబంధించి ఆస్ట్రేలియా యొక్క నిబద్ధతను మరోమారు పునరుద్ఘాటించారు. అక్టోబర్14న రియర్ అడ్మిరల్ జోన్స్, ఢిల్లీలో జరగనున్న హెడ్స్ ఆఫ్ ఆసియన్ కోస్ట్ గార్డ్ ఏజెన్సీస్ మీటింగ్‌లో పాల్గొన్నారన్నారు. అలాగే పౌర నౌకాయన భద్రతకు సంబంధించి ప్రాంతీయ భాగస్వాములతోకలిసి పని చేయనున్నారన్నారు. ఆస్ట్రేలియా యొక్క వ్యూహాత్మక భాగస్వాములతో సమావేశం ద్వారా ఆ తరహా భాగస్వామ్యాల శక్తిని వెల్లడించడంతో పాటుగా ప్రస్తుత చర్యలు మరియు సమాచార మార్పిడి సామర్థ్యం గురించి వెల్లడించారు.

## మూడు నెలలకే ఊడుతున్న రోడ్డు

ఆమదాలవలస, అక్టోబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలో ఒకటవ వార్డు పరిధిలో గల పార్వతీశంపేట ఆర్అండ్‌బి రోడ్డు మూడు నెలలకే పెచ్చులూడుతుంది. 1.5 కిలోమీటర్ల పరిధిలో నిర్మించిన రహదారి అధ్వాన్నంగా మారింది. రోడ్డు మొత్తం గోతులు మయంగా మారి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. ఈ రహదారి మరమ్మతు పనులు ఆగస్టు నెలలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం తనయుడు తమ్మినేని చిరంజీవినాగ్ వివాహం సందర్భంగా పట్టణానికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రావడంతో ఈ రహదారి పనులు వేగవంతంగా నిర్వహించారు. హుటాహుటిన పనులు నిర్వహించడం వలన ఆర్అండ్‌బి అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన రహదారి అంతా గోతులమయంగా మారి ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. రహదారి పనులను పర్యవేక్షించాల్సిన ఆర్అండ్‌బి జెఇ అందుబాటులో లేకపోవడం వలన ఈ పనులు అస్తవ్యస్తంగా జరిగినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఆర్అండ్‌బి నుంచి లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఈ రహదారి పనులు నాణ్యత లేకపోవడంతో వర్షాలకు కొట్టుకుపోతున్నాయి. రోడ్డు నిర్మించే సమయంలో జెఈ పర్యవేక్షణ లేకపోవడం, రాత్రి వేళ వర్షాలు పడుతున్న సమయంలో ఇష్టారాజ్యంగా రహదారి పనులు చేయడం వలన ఈ దుస్థితి దాపురించిందని పలువురు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణం రాత్రి వేళ చేయడం వలన పనులు నాణ్యత లేవని ప్రయాణికులు కూడా మండి పడుతున్నారు. ఆర్అండ్‌బి శాఖ, కాంట్రాక్టర్ సమన్వయ లోపం వలన ఇలాంటి రహదారులు నిర్మాణాలు జరుగుతున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు.

## అంగన్వాడీ పోస్టు అమ్మేసారని వార్డు సభ్యుడు రాజీనామా

సంతబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



తన వార్డు పరిధిలో ఉన్న అంగన్వాడీ కార్యకర్త పోస్టు అమ్మేసారని సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు రెయ్యి ఆనందరావు బుధవారం తన సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓ ఉమాసుందరికి, పంచాయతీ కార్యదర్శి ఢిల్లేశ్వరరావుకు అందజేశారు. సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలోని నగిరిపెంటలో ఇటీవల అంగన్వాడీ కార్యకర్త పోస్టు మంజూరుకాగా అప్పటి నుంచి అదే గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త కుటుంబానికి ఆ పోస్టు ఇవ్వాలని నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ శ్రీనివాస్‌ను కోరానని అన్నారు. అలాగే ఇటీవల గడప గడపకు దువ్వాడ నగిరిపెంట గ్రామం వచ్చినప్పుడు కూడా తాను దగ్గరుండి ఇక్కడి వీరు నిజమైన కార్యకర్తలు అని కూడా చెప్పానని మండల స్థాయి నాయకులు వరకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితే ఆఖరి నిమిషంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వ్యక్తికి కాకుండా స్థానిక నాయకులు టీడీపీ వ్యక్తికితో తెర వెనుక ఒప్పందం కుదుర్చుకుని ఆ పోస్టు ఇవ్వడంపై మనస్థాపం చెంది రాజీనామా చేశానన్నారు.

## ఎమ్మెల్యే కళావతిని పరామర్శించిన రాజకీయ ప్రముఖులు

వీరఘట్టం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి మాతృమూర్తి శాంతకుమారి దొరమాసి ఇటీవల మృతి చెందారన్న విషయం తెలుసుకున్న విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఎమ్మెల్సీలు పాలవలస విక్రాంత్, వరుదు కళ్యాణి, రాజాం, బొబ్బిలి ఎమ్మెల్యే కంబాల జోగులు, శంబంగి వెంకట చిన్నప్పలనాయుడులు బుధవారం మండలంలోని వండువ గ్రామం చేరుకుని కళావతిని పరామర్శించారు. మృతికి గల కరాణాలను అడిగి తెలుసుకుని తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా శాంతమ్మ దొరమాసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆమెకు మనోధైర్యాన్ని కల్పించారు. వీరితో పాటు ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు, వైకాపా సీనియర్ నాయకులు పాలవలస దవళేశ్వరరావు, ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి, ఉమామహేశ్వరరావు, సర్పంచ్ మిడితాన కళ్యాణి, సీనియర్ నాయకులు నీలాం సత్యంనాయుడు తదితరులు ఉన్నారు.

## స్పందన ఫిర్యాదుపై దేవదాయశాఖశాఖ అధికారిణి విచారణ

వీరఘట్టం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



వీరఘట్టం మేజర్‌పంచాయతీలోని శ్రీరమా సహిత సత్యన్నారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో అక్రమ కట్టడాలు చేపట్టారని ఇటీవల ఆలయ అర్చకుడు ఎస్.సతీష్‌శర్మ పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదుపై దేవాదాయశాఖ అధికారిణి కె.ఎల్.సుధారాణి బుధవారం ఆలయ ప్రాంగణంలో విచారణ చేపట్టారు. అయితే ఈ విచారణకు ఫిర్యాదుదారుడైన అర్చకుడు సతీష్‌శర్మ గైర్హాజరయ్యారు. ఆయన ఉద్దేశపూర్వకంగానే విచారణకు రాలేదనే విషయం స్పష్టంగా కనిపిస్తోందని సుధారణి అన్నారు. ఈ ఆలయ ప్రాంగణంలో డి.శంకర్ జయదేవ్ అనే వ్యక్తి అక్రమ కట్టడం చేపట్టారని ఫిర్యాదులో ఉండడంతో సదరు వ్యక్తిని పిలిపించి మాట్లాడారు. ఇక్కడ గత మూడు దశాబ్దాలుగా అయ్యాప్ప సన్నిధానం ఉందని, అప్పటిలో స్థల దాతల అనుమతితోనే ఇక్కడ రేకుల షెడ్ నిర్మించామని, అప్పటి నుంచి ఈ షెడ్‌లోనే ప్రతిఏటా మాలధారణ చేస్తున్నామని, ఇటీవల రేకుల షెడ్ శిధిలం కావడంతో పక్కా బిల్డింగ్ నిర్మించామని శంకర్ జయదేవ్‌తోపాటు ఈ విచారణకు వందల సంఖ్యలో హాజరైన అయ్యప్ప భక్తులు, గ్రామ ప్రజలు తెలిపారన్నారు. దీంతో ఆలయ స్థలదాతలను కూడా పలిపించి విచారణ చేయగా ఈ గుడికి 1.45 ఎకరాల భూమిని తాము అప్పట్లో ఇచ్చామని ఇక్కడ అయ్యప్పస్వామి సన్నిధానం నిర్మించేందుకు వారికి ఎటువంటి అభ్యంతరం లేదని స్థలదాత పేర్కొన్నారన్నారు. ఈ విచారణ నివేదికను జిల్లాకలెక్టర్ నిషాంత్ కుమార్‌కు సమర్పించి తదుపరి చర్యలు చేపడతామని ఆమె తెలిపారు.

## సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి ట్రైనింగ్ ఐఎఎస్ బృందం విస్తృత పర్యటన

మెళియాపుట్టి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉల్లసపేట గ్రామం దగ్గర ఉద్దానం వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌ను టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి మరియు ట్రైనింగ్ ఐఎఎస్‌లు సందర్శించారు. పనులు వేగవంతం చేయాలని సూచించారు. మండలంలోని వివిధ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరు వు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భవనాలను వేగవంగా పూర్తి చేయాలని సం బంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం సూచించిన పనులను అలసత్వం వహిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరోజిని, ఎంపిడిఓ చంద్రకుమారి, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కీలకమైన దశ ఇంటర్మీడియెట్

కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



విద్యార్థులకు కీలకమైన దశ ఇంటర్మీడియెట్ అని మండలంలోని మంచాలపేట గ్రామం దగ్గరలో ఉన్న ఆదిత్య ప్రైవేట్ జూనియర్ కళాశాల డైరెక్టర్ కల్లి బాలకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం కళాశాలలో ప్రెషర్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దశలోనే అత్యంత శ్రద్ధతో చదివి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన విద్యార్థులను కోరారు. అనంతరం కళాశాల నుంచి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరంలో అధిక మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందిన పలువురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ మేరకు ఎంపిసి గ్రూపులో జామి మౌనిక వెయ్యి మార్కులకు గాను 975 మార్కులు సాధించింది. అలాగే కల్లేపల్లి గార్గేయ గ్రహణ్‌కుమార్ 970మార్కులు సాధించాడు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో బొద్దాన ఊపేంద్ర వెయ్యిమార్కులకు గాను 974 మార్కులు సాధించగా కొర్రాయి రజని 971 మార్కులు సాధించి కళాశాలకు టాపర్లుగా నిలిచారు. వీరంతా ఉన్నత విద్యల్లో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## మరమ్మతు నిధులు మంజూరు చేయాలి

మందస, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మందస మండలంలో లోహారిబంద పంచాయతీ దున్నవూరు పంచాయతీ పరిధిలో ఉన్న సుమారు 14 గ్రామాలను కలుపుతూ సోంపేట మండలం రాణిగాం నుంచి ఎర్రముక్కాం వరకు సుమారు 8 గ్రామాలకు ఉపయోగంలో ఉన్న ఈ రోడ్డు ప్రతి వంద మీటర్లకి గుంతలుగా మారియున్నది. సుమారు 24 గ్రామాలకు నిత్యావసరంగా ఉన్న ఈ రోడ్డుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని నాలుగు పంచాయతీల సర్పంచ్‌లు శేషగరి, కృష్ణారావు, ఈశ్వరి, తాళ్లభద్ర ఎంపీటీసీ సరోజిని కోరారు. ఈ రోడ్డు మరమ్మతులు జరిగితే విద్యార్థులు కళాశాలలకు అవలీలగా వెళ్లగలరని యువకులు కోరారు.

## రైతులకు అవగాహన సదస్సు

మందస, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మందస మండలం చాపరాయి పంచాయతీ కొండలోగాం గ్రామంలో కృషి విజ్ఞాన్ కేంద్రం ఆమదాలవలస నుంచి డాక్టర్ హరికుమార్, డాక్టర్ అనూష, స్థానిక హార్టికల్చర్ ఆఫీసర్ శంకర్‌దాసు రైతులకు జీడి, కొబ్బరిచెట్లుకు పురుగుల మందులను ఎలా వాడాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పంటలను ఎలా పండించాలో, ఎలా కాపాడుకోవాలో నేర్చుకున్నారు. స్థానిక జెడ్పీటిసి చంద్రమ్మతో పాటు సర్పంచ్ సుధాకర్, గ్రామ ఆర్టికల్చర్ శ్రీరాములు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణవేణికి రూ.10 వేలు ఆర్థికసహాయం

కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన రొక్కం కృష్ణవేణి అనారోగ్యంతో బాధ పడుతున్నారని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఆమె నివాసానికి వెళ్లి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన శ్రీరామ భక్తులు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరానీ టీషాపు అప్పలరాజు, గంగులు, తదితరులు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## సిరుసువాడలో సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం

కొత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని సిరుసువాడ గ్రామంలో స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు సవర సావిత్రమ్మ ఆధ్వర్యంలో బుధవారం సచివాలయ సిబ్బందితో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో ఇంత వరకు జరిగిన అభివృద్ధి గురించి సమీక్ష చేపట్టారు. ప్రధానంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అమలు గురించి చర్చించి గ్రామస్తుల నుంచి వారి అభిప్రాయాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో ఉన్న ప్రధాన సమస్యలను పలువురు గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయుటకు అవసరమైన చర్యలు త్వరలోనే చేపడతామని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. వీరితో పాటు సచివాలయ సిబ్బందితో ప్రత్యేకంగా సమీక్ష జరిపారు. కార్యక్రమంలో ఎంపిపి సవర సావిత్రమ్మ, ఎంపిడిఓ బి.చిన్నమ్మడు, వైస్ ఎంపిపి ఎల్.తులసీ వరప్రసాదరావు, సర్పంచ్ పోలినాయుడు, ఎంపిటిసి అజయ్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నగిరి కటకంలో ఉచిత పశు వైద్యశిబిరం

జలుమూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని నగిరికటకం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరంను అచ్యుతాపురం పశువైద్యాధికారి సంతోష్‌కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎడి లోకనాథం కొన్ని పశువులను తనిఖీలు చేసి పశువుల యజమానులకు కొన్ని సూచనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా తగు సూచనలు, మందులు వాడితే ఆ వ్యాధిని నివారించవచ్చునని తెలిపారు. సుమారు 60 పశువులు చూలు తనిఖీలు నిర్వహించినట్లు పశువైద్యాధికారి సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.రాజారావు, విఎస్ అల్లాడ నారాయణమూర్తి, మొబైల్ వెహికల్ వైద్యాధికారి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తుంగాం సచివాలయాన్ని ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

సంతబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం చిన్న తుంగాం సచివాలయాన్ని ఎంపీడీఓ ఉమాసుందరి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, రికార్డులు పరిశీలించారు. అలాగే ఒకొ క్కక శాఖకి సంబంధించి సమీక్ష చేసి జాబ్ చార్ట్ అమలుపై సూచనలు ఇచ్చారు. ప్రతి రోజూ విధిగా స్పందన కార్యక్రమం నిర్వహించాలని, స్పందన ప్రాముఖ్యత వివరించారు. సంక్షేమ పథకాలు, ఆయుస్మాన్ భారత్, జగనన్న కాలనీ ఇళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ లైబ్రరీ, బల్క్ మిల్క్ సెంటర్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, విజయకుమార్, కెబిఎస్ రామదాసు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మెళియాపుట్టి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డిశాంతి అన్నారు. సిరియాఖండి సచివాలయం పరిధిలో గల ముకుందపురం, రంగంవీధి, ముకుందపురం, సిరియాకండి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆమె నిర్వహిచారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గూర్చి ప్రజలకు విపులంగా వివరిస్తూ ఎటువంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకు రావాలని పేర్కొన్నారు. అంతే గాకుండా ప్రజలు పడుతున్న కష్టాలను నేరుగా చూడడానికి ముఖ్యమంత్రి జగనన్న తమ వద్దకు పంపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎంపీపీ ఈశ్వరమ్మ, ఉదయ్, ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 108లో తల్లిబిడ్డలు క్షేమం

వంగర, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యంజిల్లా గరుగుబిల్లి మండలంలోని శివ్వం గ్రామానికి చెందిన రెట్టంగి కరుణకి మంగళవారం అర్ధరాత్రి రెండవ కాన్పు పురిటి నొప్పులురావడంతో ఆశ కార్యకర్త 108కి సమాచారం అందించడంతో ఆ సమయానికి గరుగుబిల్లి 108 అందుబాటులో లేకపోవడం వలన వంగర 108 అంబులెన్స్‌కు సమాచారం అందడంతో సిబ్బంది ఈఎంటి జగదీష్, పైలెట్ సంతోష్‌లు హుటాహుటిన స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని ఆ తల్లి పరిస్థితి తెలుసుకుని దగ్గరలో ఉన్న హాస్పిటల్‌కి తరలిస్తున్న సమయంలో అప్పటికే నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లోనే డెలివరీ చేయడంతో మార్గమధ్యంలో కరుణ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డ పుట్టడంతోనే ప్రేగుతాడు మెడలో వేసుకుని జన్మించడం, బిడ్డలో కదలికలు తక్కువగా ఉన్నాయని తెలుసుకుని బేబిని నియోనెటల్ కేర్ ద్వారా ఆక్సిజన్ అందించడంతో కొంత సమయానికి ఆ బిడ్డ ఆరోగ్య స్థితి మెరుగు పడడం వలన దగ్గరలో ఉన్న గరుగుబిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అత్యవసర సమయానికి వంగర 108 స్పందించి తొందరగా రావడం వలన రెండు నిండు ప్రాణాలను కాపాడినవారయ్యారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు అధిక ప్రాధాన్యత

కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళిలో పారిశుద్ధ్యం మెరుగుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. బుధవారం ప్రకాష్‌నగర్‌కాలనీలో మురికి కాలువల్లో పేరుకుపోయిన మురికిని కార్మికుల చేత తొలగించారు. అలాగే ప్రజారోగ్యం దృష్ట్యా క్లోరినేషన్ వంటి కార్యక్రమాలు కూడా ముమ్మరంగా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇఓ ఆర్ యోగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## సిబ్బందికి ఆర్థిక క్రమశిక్షణ అవసరం

ఆమదాలవలస, అక్టోబర్ 19 ప్రభాతవార్త



గ్రామీణ స్వయంశక్తి సంఘాల మహిళల ఆర్థిక అవసరాలకు గ్రామ సంఘాలు, మండల సమాఖ్య నుంచి తీసుకున్న అప్పుల రీపేమెంట్ శతశాతం ఉండాలని సిబ్బంది అందరికి ఆర్థిక క్రమశిక్షణ అవసరమని వైఎస్సార్ క్రాంతి పథం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రవికుమార్ తెలిపారు. బుధవారం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన విఓఎలు కమ్యూనిటీ సిఆర్‌పిలు, సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతినెలా గ్రామ సంఘం సమావేశంలోనే లోన్ రీపేమెంట్ షెడ్యూలును సభ్యులందరికీ తెలియజేయాలని గ్రామ సంఘం సమావేశంలోనే రశీదు ఇచ్చి వసూలు జరపాలని, నగదు పుస్తకంలో నమోదు చేసి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు లావాదేవీలు జరపవద్దని ఆన్‌లైన్, చెక్కు రూపంలో లావాదేవీలు జరగాలని సూచించారు. ప్రతి నెలా 10వ తేదీలోగా ప్రతి గ్రామ సంఘం నుంచి డిమాండు కలెక్షన్, బ్యాలెన్స్ వివరాలు ఖచ్చితంగా మండల సమైఖ్యకు తెలపాలని వివరించారు. డిపిఎం ఐబి మోహనరావు మాట్లాడుతూ సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమాఖ్య పాటించాల్సిన కట్టుబాట్లును వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం కూర్మారావుతో పాటు మండల సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, కార్యదర్శి బొడ్డేపల్లి వేణమ్మ, కోశాధికారి రేణుక, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## రియల్‌మీ కేర్ సర్వీస్ సిస్టమ్ ప్రారంభం

బలగ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

అత్యంత విశ్వసనీయమైన టెక్నాలజీ బ్రాండ్‌రియల్‌మీ వినియోగదారుల కోసం ఎండ్‌టు ఎండ్ కస్టమర్ సపోర్ట్ కోసం రియల్‌మీ కేర్ సర్వీస్ సిస్టమ్‌ను ప్రారంభించినట్లు రియల్‌మీ ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్ ప్రెసిడెంట్, సీఈఓ మాధవ్ షేత్ తెలిపారు. భారతదేశంలోని రియల్‌మీ 70 మిలియన్ పైగా వినియోగదారులు ఇప్పుడు వాట్సాఫ్ నుంచి సోషల్ మీడియా వరకు దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా సేవా కేంద్రాల వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ టచ్-పాయింట్‌లలో కస్టమర్ సేవలను సులభంగా యాక్సెస్ చేయవచ్చని వివరించారు.

## ఎన్ని పార్టీలు కలిసినా జగన్‌ను ఎదుర్కోలేరు : ఎమ్మెల్యే అప్పలనర్సయ్య

గజపతినగరం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్రంలోని టిడిపి, జనసేన పార్టీయే కాకుండా మిగతా పార్టీలన్నీ కూడా కలిసినా జగన్మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేదని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. బుధవారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన అదినేత పవన్ కల్యాణ్ టిడిపి అదినేత చంద్రబాబునాయుడులకు తమ అదినేత జగనో మ్రహన్‌రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనే ధైర్యం లేక జత కట్టారన్నారు. టిడిపి, జనసేన పార్టీ ప్యాకేజి పార్టీ అని మళ్లీ నిరూపితమైందన్నారు. ఒక రాజకీయ పార్టీకి ఉండే లక్ష్యం, ఆశయం పవన్‌పార్టీకి లేద న్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలతో యువతను తప్పుదోవ పట్టించి వారి జీవితాలను నాశనం చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకుడికి ఉండే లక్షణాలు పవన్ కల్యాణ్‌లో లేవన్నారు. వికేంద్రీకరణలోని అభివృదిధ సాధ్యమన్నారు. అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే తమ ప్రభుత్వ అబిమత మన్నారు. విశాఖ గర్జనలో జనసేన, టిడిపిలకు దిమ్మదిరిగిపోయిందని, దానిని ప్రజల మనసును మళ్ళించేందుకు రెండు పార్టీ కుట్ర పన్నుతున్నాయన్నారు. ఉత్తరాంధ్ర టిడిపి నాయకులను భీ కొడుతు న్నారన్నారు. ప్రతి గ్రామంలో విశాఖ పరిపాలన రాజదాని కావాలంటూ ఉద్యమం మొదలవుతున్నారు. ఉత్తరా ంధ్రలో మేదావులు మౌనం వీడి బయలకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ టీసీ గారతవుడు, మండలాధ్యక్షులు బూడి వెంకటరావు, వైకాపా నాయకులు కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాథరావు, పల్లి సంజీవరావు, సామంత్రుల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సర్కార్ సర్పంచ్‌ల నిధులు స్వాహా చేస్తోంది

సాలూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త



సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభు త్వం గ్రామ సర్పంచ్‌లు గెలిచిన ఆనందం కొన్నాళ్ళు కూడా లేకుండా సర్పంచ్‌ల నిధులను వారి ఖాతాలో వేసిన మరుక్షణ మే స్వాహా చేయడాన్ని సర్పంచ్ లు తీవ్రంగా నిరసిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి ఆరోపించారు. బుధవారం ఉదయం ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం సర్పంచ్‌లకు నిధులు మంజూరు చేయకపోగా, కేంద్రం ఇచ్చిన నిధులను కూడా సర్పంచ్‌ల ఖాతాలలో ఉంచకుండా దొంగలించడాన్ని సర్పంచ్‌లందరూ తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ఈ కారణంగా గ్రామాలలో మౌళిక సదుపాయాలు ఏం చేయలేకపోతున్నామని బాధడుతున్నారు. ప్రతి ఏడాది సర్పంచ్‌ల ఖాతాలలో వేయాల్సిన అభివృద్ధి నిధులను, కరెంటు బిల్లులు పేరుతో నిధులను ప్రభుత్వం స్వాహా చేస్తూ మళ్ళీ కెంటు బిల్లులు వారికే పంపించడాన్ని ఏమనుకోవాలని, ఇది చాలా విచిత్రంగా విడ్డూరంగా ఉందని ప్రశ్నించారు. ఆర్థిక సంఘం నిధులను కూడా జగన్ ప్రభుత్వం సర్పంచ్‌లకు చెప్పకుండా తీసేయడాన్ని దొంగతనమే అంటారని, కనుక గ్రామ స్వరాజ్యాన్ని నిలబెట్టుటకు నిధులను వారి ఖాతాలలో వేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు సంతోషి, కొత్తల సత్యవతి, ఆముదాల నలిని, గెద్ద పైడిరాజమ్మ, ఎంపిటిసిలు అప్పికొండ రమాదేవి, కోటదాలమ్మ పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా

బొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి తనవంతు కృషి చేయడం జరుగుతుందని ఎంపిపి చల్లచలంనాయుడు అన్నారు. స్థానిక సిహెచ్‌సిలో బుధవారం వైద్యాధికారి ఎల్. సత్యనారాయణ అధ్యక్షతన సిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒపిపి చల్లచలంనాయుడు మాట్లాడుతూ రోగులకు వైద్య సిబ్బంది అందు బాటులో ఉండాలన్నారు. అలాగే ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అలాగే ఆసుపత్రి పట్ల రోగుల సంతృప్తి స్థాయిని పెంచేందుకు సిబ్బంది మంచి ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని అన్నారు. వైద్యాధికారితోపాటు సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన కోరారు. సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. వైద్యాదికారి ఎల్.సత్యనారాయణ మాట్లాడుతూ పిహెచ్‌సికి ఇరవై నాలుగు గంటలు వైద్యసేవలు అందిస్తున్నామని తెలియజేశారు. అవ్వా తాతలకు వచ్చిన కంటి అద్దాలను ఎంపిపి చల్ల చేతుల మీదుగా ఆప్తాల్మిక్ ఆఫీ సర్ బాలాజీ పాణిగ్రహికి అందజేశారు. వైస్ ఎంపిపి జి.ఈశ్వరరావు, సర్పంచ్ బొండపల్లి ఈశ్వరరావు, ఎంపిటిసి బండారు శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కోల వెంకటరమణ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సతివాడ ఆధార్ కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ అంబళ్ల సుధారాణి

నెల్లిమర్ల, అక్టోబరు 19 ప్రభాతవార్త



మండలంలోని సతివాడ గ్రామ సచివాలయంలో అందుబాటులోనికి వచ్చిన ఆధార్ కేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అంబళ్ల సుధారాణి సూచిం చారు. ఆ సచివాలయంలో ఆధార్ కేంద్రాన్ని ఆమె బుధవారం లాంఛ నంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధార్ సేవల కోసం ఇంత కాలం సుదూరంలో ఉన్న జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. కొత్త ఆధార్ కార్డు మంజూరు,వయసు, పేరు మార్పులు, చిరునామా మార్పులు, ఫొటో అప్‌డేట్ తదితర సేవలు ఇక నుంచి సచివాలయంలోనే అందుబాటులోకి వచ్చాయని ఆమె వివరించారు.సచివాలయ సిబ్బంది ప్రజలతో మర్యాదగా వ్యవహరించి, ఒద్దుతో విధులను నిర్వర్తించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యులు అంబళ్ల శ్రీరాములునాయుడు, సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ, సచివాలయ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రోన్ల సర్వేతో రైతులకు ఎంతో దోహదం

పాచిపెంట, అక్టోబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం కోసం రాష్ట్రంలో ప్రతిష్ట సర్వే భూముల ఏర్పాటు చేసి డ్రోన్ల సర్వే చేయా భూముల సర్వే చేయడంతో రైతులు ఎంతో లాభదాయకంగా ఉంటుందని కోటికెలా సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొట్టుకుపోయిన రెవెన్యూపరిధిలో గల రైతుల భూములను బుధవారం డ్రోన్ల ద్వారా సర్వే చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. జగన్మోహన్‌రెడ్డి నూతన రూపం ఏర్పాటు చేసిన ఈ సర్వే రైతులకు వరమని ఆయన అన్నారు. గత కొద్ది నెలలుగా మండలంలో ఈ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వే కార్యక్రమంలో విఆర్ఓ సర్వేయర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు మోడల్ స్కూల్ విద్యార్థులు

మెంటాడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని పెద మేడపల్లి మోడల్‌స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్‌లో కె.త్రావణి జావలిన్‌త్రో, ఎల్.గాయత్రి డిస్కస్ త్రో, ఆర్.రమ, ఆర్.తులసి, కె.రమ్య షాట్‌పుట్, కొండరు స్టాండ్‌బై లోను పూర్వ విద్యార్థులు కూడా ఎంపికయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చింతల రాజేష్ తెలియజేశారు. గత నెలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన రాష్ట్ర పోటీలకు ఎంపిక య్యారని ఈ నెల ఏలూరు వేదికగా జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారని పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా లంకి సుమంత్ తెలియజేశారు. వీరిని వేణుగోపాలరావు, సివిక్స్, గాయత్రి గణిత ఉపాధ్యాయులని ఎంతగానో అభినందిస్తూ ఇంకా మెరుగైన ఫలితాలను సాధించే విధంగా కృషి చేయాలని తగు సూచనలు సహాకారాలు ఎప్పుడూ అందిస్తామని ఉపాధ్యాయులందరూ ప్రకటించారు. గ్రామ ప్రజలు పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. వీరు ఇంకా మెరుగైన ఫలితాలను సాధించే విధంగా తర్ఫీదు ఇమ్మని వ్యాయామ ఉపాధ్యాయునికి ప్రధాన పాధ్యాయుడు ప్రభాస్ సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

## టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన వారిపై చర్యలేవి

చీపురుపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై వైకాపా పార్టీకి చెందిన గుండాలు దాడి చేసి నేటికి సంవత్సరం అయ్యింది. ఈ దాడికి సంబ దించి ఒక అరెస్టుగాని, ఒక కేసు గాని, కనీసం విచారణ గాని కూడా ఈ పోలీసులు గాని, ప్రభుత్వం గాని చేయ లేకపోయింది. ప్రధాన ప్రతి పక్ష పార్టీ పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుడి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. తెదెపా ప్రభుత్వ హయాంలో చంద్ర బాబునాయుడు నాయకత్వంలో ఇటువంటి సంఘటనలు ఎప్పుడు చోటు చేసుకోలేదు. మేము కనుక ఇటు వంటి మార్గంలో వెళ్ళాలి అనుకుని ఉంటే జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రంలో తిరిగే వారా అని ప్రశ్నిస్తున్నాము. జగన్ గత మూడేళ్ల పాలనలో ఈ విధంగా అరాచకాలతో రాష్ట్రాన్ని పరిపాలించారు. ప్రజలు కూడా మీకు ఎవరు కూడా ఓటు వేసే పరిస్థితి రాబోతున్నదని విషయం దగ్గరలోనే ఉందని, ప్రజలు మళ్ళీ తెలుగుదేశానికి పట్టం కడతారని విజయనగరం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు.

## ఒకటో తేదీకి ఉయ్యాల కంబాల ఉత్సవాలు వాయిదా

విజయనగరం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా వచ్చే మంగళవారం జరగాల్సిన ఉయ్యాల కంబాల ఉత్సవం సూర్యగ్రహణం కారణంగా వాయిదా వేయడం జరిగిందని అమ్మవారి ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు తెలిపారు. తెప్పోత్సవం విజయవంతంగా ముగిసిన అనంతరం పూజారి మాట్లాడుతూ ఈ ఏడది ఉయ్యాల కంబాల ఉత్సవాన్ని నవంబర్ నెల 1వ తేదిన నిర్వహిస్తామని వెల్లడించారు. అలాగే 2వ తేదిన చండీ హోమంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయన్నారు.

## డిపిఓ ఇందిరా రమణ లోటు తీరనిది

### జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ -ఘనంగా నివాళులర్పించిన జిల్లా యంత్రాంగం



విజయనగరం (ప్రభాతవార్త)

ఎంతో క్రమశిక్షణ, అంకితభావం గల జిల్లా పంచాయితీ అధికారి ఇందిరా రమణ ఆకస్మిక మరణం తీవ్ర బాధాకరమని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. ఆమె లేని లోటు తీర్చలేనిదని ఆయన పేర్కొన్నారు. ఇందిరా రమణకు జిల్లా యంత్రాంగం బుధవారం ఘనంగా నివాళులర్పించింది. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆమె చిత్రపటానికి వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జేసీ మయూర్ అశోక్ మాట్లాడుతూ జిల్లా పంచాయితీ అధికారి ఆకస్మిక మరణం నమ్మశక్యం కానిదన్నారు. ఆమె అంకితభావం గల అధికారిణి అని, కొద్ది కాలంలోనే డిపిఓగా ఆ శాఖపై తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. అధికారులు ఎంతో కష్టపడి పని చేస్తున్నారని, తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు మాట్లాడుతూ ఇందిరా రమణ ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఇలాంటి సంఘటన ఎంతో దురదృష్టకరమని, ఇప్పటికీ నమ్మశక్యంగా లేదని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సిఇఓ డాక్టర్ ఎం.అశోక్ కుమార్, మెప్మా పిడి సుధాకరరావు, మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు మాట్లాడారు. ఇందిరా రమణతో తమకున్న అనుబంధాన్ని, విధి నిర్వహణ పట్ల ఆమె అంకితభావాన్ని వివరించారు. వివిధ శాఖల అధికారులు, పంచాయితీ శాఖ సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.

## వైసీపీతో ఇక బహిరంగ యుద్ధమే

### వచ్చే ఎన్నికల్లో జనసేన జెండా ఎగురవేద్దాం -జనసేన జిల్లా నాయకులు మర్రాపు సురేష్

విజయనగరం (ప్రభాతవార్త)



జనవాణి కార్యక్రమం కోసం ఉత్తరాంధ్ర పర్యటనకు వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాన్‌కు స్వాగతం పలికిన జననీరాజనం చూసి ఓర్వలేకే వైఎస్ఆర్‌సీపీ నాయకులు జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకోవడం జరిగిందని జనసేన జిల్లా నాయకులు మర్రాపు సురేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ నాయకులు పట్టిన ఉత్త రాంధ్ర గర్జన విఫలమవడంతో జనసేనపైన, నాయ కులపైన, జనసైనుకులపైన బురద చల్లే ప్రయత్నాలు చేసి, అక్రమ కేసులు బనాయించి అధికార మధంతో ఐపిఎస్ అధికారులను పావుల్లా వాడుకొని అధికా రాన్ని దుర్వినియోగపాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన భయపడేది లేదని, అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మేమంతా యుద్ధానికి సిద్ధమని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ జగన్మోహన్‌రెడ్డిలా జైలు నుండి రాలేదని, ప్రజల నుండి బలమైన సిద్ధాంతాలతో వచ్చిన నాయ కుడని అన్నారు. అందుకే జనసేనలో ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ లేకపోయినా ప్రభుత్వాన ఇన ముచ్చె మటలు పట్టిస్తున్నారని మర్రాపు సురేష్ అన్నారు.

### అమరావతి రైతుల పాదయాత్రపై జరిగిన సంఘటనపై



## రాష్ట్ర డీజీపీ సమాధానం చెప్పాలి

### లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ

విజయనగరం (ప్రభాతవార్త)

అమరావతి రైతులు తమ నిరసనలో భాగంగా అమరావతి నుండి అరసవల్లి వరకూ చేస్తున్న మహా పాదయాత్రపై మంగళవారం వైకాపా ఎంపీ మర్గాని భరత్ ఆధ్వర్యంలోని పార్టీ శ్రేణులు రాజమహేంద్రవరంలో పోలీసుల సమక్షంలోనే రైతులపై రాళ్లు, డీజిల్ పాకెట్లు, మంచినీళ్ల పాకెట్లు, జెండా కర్రలు విసురుతూ చేసిన వీరంగంపై రాష్ట్ర డీజీపీ కె.వి.రాజేంద్రనాధ్ రెడ్డి ప్రజలకు వెంటనే సమాధానం చెప్పాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి డిమాండ్ చేశారు. బుధవారం విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సాక్షాత్తు రాష్ట్ర ఎంపీ ఇటువంటి రెచ్చగొట్టే పనులు చేస్తుంటే పోలీసుశాఖ అధినేత ఏమి చర్యలు తీసుకోకుంటే అమరావతి రైతులు ఎలా తమ పాదయాత్ర చెయ్యాలని, రైతుల పాదయాత్రకి రాష్ట్ర హైకోర్టు అనుమతి ఇచ్చి లాభమేమిటని భీశెట్టి ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయాల్లో ఎంతో సున్నితమైన ఈ సమస్యపై పోలీసులు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రజలు వర్గాలుగా చీలిపోయి రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, పాదయాత్రలో ఉద్రిక్తత చోటు చేసుకునే అవకాశం ఉందని తెలిసి కూడా పోలీసు ఉన్నతాధికారులు సంఘటన స్థలం వద్ద లేకపోవడమేమిటని ప్రశ్నించారు. మహా పాదయాత్ర పశ్చిమ గోదావరి జిల్లాలోకి ప్రవేశం జరిగిన మరుక్షణం నుండే వైకాపా నాయకులు అడుగడుగునా అవరోధాలు సృష్టించడం జరుగుతోందన్నారు. అధికారులు తెలిసి కూడా ఉదాసీనంగా ఉండడం మంచిది కాదని, పాదయాత్ర అరసవల్లి చేరే వరకూ రైతులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా పోలీసులు చూడాలని కోరారు. ఈ నెల 16న ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవంతంగా నిర్వహించినందుకు పార్టీ నాయకులు పూల మొక్కను అందించి భీశెట్టిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అల్లంశెట్టి నాగభూషణం, తాత్రాజు రాజారావు, మొల్లేటి నాయుడు, పొలుపర్తి అప్పారావు, శిమ్మ శ్రీను, పి.ఎల్.ఎన్.రాజు, బోర రమేష్, రవితేజ, బంగార్రాజు, ఆదేశ్వర రావు, చంద్రరావు, కోరాడ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఆర్చరీ చాంపియన్‌షిప్ ముగింపు

పార్వతీపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



42వ జాతీయ జూనియర్ ఆర్చరీ చాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు బుధవారం ముగిశాయి. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న 42వ జాతీయ జూనియర్ ఆర్చరీ చాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి పోటీలు ముగింపు వేడుకలను అడిషనల్ ఎస్.పి ఒ.దిలీప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాస్ఫూర్తితో అడితే విజయం చేకూరుతుందన్నారు. మంచి శిక్షణ తీసుకుని, చక్కని ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని విజయం సాదించాలన్నారు. రాష్ట్ర ఆర్చరీ సెక్రటరీ చెరుకూరి సత్యంనారాయణ మాట్లాడుతూ 1972లో ఆర్చరీ అకాడమీ, 1997లో రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ ఏర్పాటైందని దీని కృషితో నేడు రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. ప్రతి జాతీయ జట్టులో కూడా రాష్ట్ర క్రీడాకారులు ఉంటున్నారని తెలిపారు. జిల్లా క్రీడల చీఫ్‌కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జూనియర్ బాలురు, బాలికలు, ఇండికన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ పోటీలకు జరిగిన ఎంపిక కార్యక్రమం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా ఆర్చరీ అసోసియేషన్, చెరుకూరి ఒల్గా ఆర్చరీ అకాడమీ సంయుక్తంగా నిర్వహించాయని ఇందులో ఎంపికైన వారు నవంబర్ 3 నుంచి 12 వరకు గోవాలో ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే జాతీయ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. అనంతరం వివిధ అంశాలలో ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్, మెమెంటోలు అందజేశారు. ఈ క్యాక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.రామకృష్ణ, ఎం.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయండి

వేపాడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

సకాలంలో సిలబస్ పూర్తి చేసే విద్యార్థినులను పరీక్షలకు సిద్ధం చేయాలని ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ జిల్లా సమన్వయ అధికారి బి.చంద్రావతి అన్నారు. మండలంలోని బక్కునాయుడుపేటలో గల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలను ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను, ఉపాధ్యాయుల రికార్డులను పరిశీలించారు. అలాగే వంటకాలను పరిశీలించి విద్యార్థులతో ఆమె సహపంక్తి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణితో పాటు టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రావతి మాట్లాడుతూ ఎఫ్‌ఎ 1 పరీక్షలకు సరైన మార్గాదర్శకాలు ఇవ్వాలని సూచించారు. అలాగే పాఠశాల విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు. ఇటీవల విజయనగరంలో జరిగిన శ్రీ పైడితలమ్మ అమ్మవారి జాతరలో దింసా నృత్యం చేసిన బాలికలకు 2500 రూపాయల నగుదు బహుమతిని ఆమె అందజేశారు. అలాగే మండల విద్యాశాఖ సమకూర్చి 60 టాయిలెట్ బకెట్లను బాలికలకు అందజేశారు.

## వెంకటరావును పరామర్శించిన జడ్పీ చైర్మన్ చినశ్రీను



గరివిడి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

కొండపాలెం వైసిపి నాయకుడు బొంపల్లి వెంకట రావు కుటుంబాన్ని జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బుధవారం పరామ ర్శించారు. వెంకటరావు మాతృ మూర్తి నూకమ్మ సోమవారం మృతి చెందారు. ఆమెకు సంతా పం తెలిపి కుటుంబానికి తన సానుభూతిని తెలిపారు. జడ్పీచైర్మన్ వెంట జడ్పీటీసీ వాకాడ శ్రీను, వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వరరావు, బమ్మిడి అప్పలస్వామి, పి.కుమార్, వలిరెడ్డి లక్ష్మణ, గేదెల ఆదినారాయణ, పుక్కెళ్ళ నాగేశ్వరరావు, బమ్మిడి కార్తీక్, వాల్లె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యాప్ లోన్లకు దూరంగా ఉండాలి

రామభద్రపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని నాయుడువలస గ్రామంలో ఎస్.ఐ సురేంద్రనాయుడు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లోన్‌యాప్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. గుట్కా, పేకాట వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఇలాంటి చెడు కార్యక్రమాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాల న్నారు. యువత డబ్బులకు, ఉద్యోగాలిస్తామన్న వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

## ఆకస్మిక తనిఖీ

శృంగవరపుకోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని దర్మవరం గ్రామంలో బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల-2, అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సం దర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి, బాధ్యతతో వ్యవహరిం చాలన్నారు. ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శకులన్నారు. విద్యార్థుల చదువు సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వ విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తూ అధిక నిధులు కేటాయిస్తుందని దానికనుగుణంగా తమ బాద్యతను గుర్తెరిగి వ్యహరించాలని అన్నారు. విద్యార్థుల చదువు సామర్థ్యాలను పరీక్షించి, అవి మెరుగుపరించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలకు రూ.11.60 లక్షల రూపాయలతో మంజరు కాబడునటువంఇ నాడు -నేడు పనులు ప్రగతిని చూశారు. పాఠశాల ఆవరణలో శిథిలావస్థలో ఉన్న పాత భవనాలను తొలగించడానికి సత్వర చర్యలు తీసుకోవాల్సిందిగా ఉపాధ్యాయుడుని మండల ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. త్వరలోనే మళ్ళీ పాఠశాలను సందర్శిస్తానని అప్పటికి మార్పు తప్పక కనిపించాలని ఉపాధ్యాయుడిని ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి వారికి సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దర్మవరం గ్రామ సర్పంచ గాలి సన్యాసయ్య ఎంపిటిసి గాలి కనకమహలక్ష్మి, దర్మవరం ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ, స్థానిక పెద్దలు జోగారావు, కిట్టుబాబు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మతులు

విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)

విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మయూర్ జంక్షన్ నుంచి రైల్వే స్టేషన్ మీదుగా సిఎంఆర్ జంక్షన్‌కు వెళ్లే రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ఈ నెల 17వ తేదీన 'మయూర్ జంక్షన్-సిఎంఆర్ జంక్షన్ రోడ్డు నిర్మాణ పనుల్లో అవకతవకలు' అనే వార్తలో వచ్చిన కథనంపై నగరపాలక సంస్థ ఇంజ నీరింగ్ అధికారులు స్పందించారు. ఈమేరకు అక్కడక్కడ దెబ్బతిన్న రోడ్డు పనులు చేపట్టారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ కార్డులు మంజూరు చేయాలి



విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ కార్డులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.రామ చంద్రరావు, కంది వెంకటరమణలు కోరా రు. బుధవారం విలేకరులతో వారు మాట్లా డుతూ ఇటీవల రెగ్యులైజేషన్ అయిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా నెల సరి 225 రూపాయల ప్రీమియం ఈహెచ్‌ఎస్ కోసం జీతంలో వసూలు చేస్తున్నారని చెప్పారు. అయితే వారికి ఈహెచ్‌ఎస్ కార్డులు మంజూరు కాకపోవడం వల్ల వైద్య సదుపాయం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరు ప్రభుత్వ ఉద్యోగులు అనే నెపంతో ఉద్యోగంలో చేరినప్పటి నుంచి వీరితో పాటు వీరి కుటుంబాలకు చెందిన ఆరోగ్య శ్రీ కార్డులన కూడా రద్దు చేసారని చెప్పారు. దీనివల్ల గత మూడేళ్లుగా ఆరోగ్యశ్రీ ద్వారాగానీ అటు ఈహెచ్‌ఎస్ ద్వారా గానీ వైద్య సదుపాయం పొందలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల కార్డులు వచ్చే వరకు మెడికల్ బిల్లు పెట్టుకుని రియంబర్స్‌మెంట్ చేసుకునే అవకాశం కల్పించాలని రామచంద్రరరావు, వెంకటరమణ కోరారు.

## ఇంటిముందే వైఎస్సార్ పథకాలు

కురుపాం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి ఇంటి ముందే ప్రభుత్వ పథకాలు అందిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. బుధవారం మండలంలో రాస్తా కుటుంబాయిలో గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిం చారు. గత ప్రభుత్వంలో ఏ పని ఉన్న కార్యాలయాల చుట్టూ తిరిగేవారని ఈ ప్రభుత్వంలో అదికారులు మీ సమస్యలు తెలుసుకునేందుకు మీ ఇంటికి వస్తున్నారని అన్నారు. అలాగే రాజకీయ నాయకులు వెంట తిరిగి పనులు చేయించుకునే వారని నేటి ప్రభుత్వంలో మీ సమస్యలు తెలుసుకునేందుకు మీ గడపగడపకు వస్తున్నారన్నారు. ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, ఎంపిటిసిలు రంగారావు, సోమయాజులు, బంగారునాయుడు, మాజీ ఎంపిపి ఇందిరా, కురుపాం ఉప సర్పంచ్ ఆదిల్, వైఎస్సార్ పార్టీ అధికార ప్రతినిది శెట్టి నాగేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్‌కల్యాణ్‌కు చంద్రబాబునాయుడు దాసోహం : కొలగట్ల



విజయనగరం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, జనసేన అదినేత పవన్ కల్యాణ్‌తో కలవడానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఎద్దేవా చేశారు. స్థానికం గా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్‌కల్యాణ్‌కు చంద్రబాబునాయుడు దాసోహం అయిపోయారని అన్నారు. స్వర్గీయ ఎన్టీరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఉంటూ పౌరషాన్ని కోల్పోయిన అచేతనా వస్థలో పవన్‌కల్యాన్‌తో కలవడంతో బాబు రాజకీయంగా అనర్హుడిగా మిగిలారని అన్నారు. గతంలో మంచి పాలన అందివ్వలేక చేతులెత్తేసిన చంద్రబాబు నేడు ప్రతిపక్ష పాత్రకి కూడా పనికి రాకుండా పోయారని ఆరోపించారు. పవన్‌కల్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయాలని ఆయన అబిమానులు కోరుతున్న సమయంలో ఆ మాటలకు చంద్రబాబు పరోక్షంగా సహకరిస్తూ దాసోహం అయిపోయారన్నారు. త్వర లో పవన్‌కల్యాణ్ నాయకత్వంలో చంద్రబాబు నడిచే పరిస్థితులు దాపురించాయని ఎద్దేవా చేశారు. ఎన్ని పార్టీలు కలిసినా, ఎంతమంది ప్రజాదరణ మెండుగా గల జగన్మోహన్‌రెడ్డిని ఎదురించే సత్తా, దమ్ము ఎవరికీ లేదన్నారు. కేంద్రాసుపత్రికి మహరాజు పేరును తొలగించామనవడం అర్థరహితమన్నారు. ఇప్పటికీ ఆసుపత్రికి స్థలాన్ని అశోక్‌గజపతిరాజు ఇచ్చారన్న ప్రశ్నకు జవాబు చెప్పడం లేదన్నారు. చంద్రబాబు, లోకేష్, అశోక్‌గజపతిరాజులకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి ఇచ్చిన స్థలం వివరాలు చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యుటీ మేయర్ రేవతి దేవి, వైసిపి నగర అద్యక్షులు ఆశపు వేణు, 17 డివిజన్ కార్పొరేటర్ సుజాత, జోనల్ ఇన్‌చార్జి బోడింగి ఈశ్వరరావు, కె.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల విలువైన హెల్త్ సిటీ స్థలం కబ్జాకు యత్నం!

### అడ్డుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు - చోద్యం చూస్తున్న ఏపీఐడీసీ, రెవెన్యూ అధికారులు

విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)



నగరంలోని హెల్త్ సిటీ కోసం కేటాయించిన కోట్ల రూపాయల విలువ చేసే అత్యంత విలువైన ప్రభుత్వ స్థలాన్ని చదును చేసి కబ్జా చేసేందుకు అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు ప్రయత్నం చేస్తుండగా నగరపాలక సంస్థ ప్లానింగ్ అధికారులు అడ్డుకున్నారు. సుమారు ఐదున్నర ఎకరాల విసీర్ణంలో ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు చదును చేస్తుండగా నిలపుదల చేశారు. ఈ కబ్జా వ్యవహారం నగరంలో తీవ్ర చర్చనీయాంశమైంది. మండల రెవిన్యూ కార్యాలయానికి సమీపంలో ఉన్న ఈ స్థలం కబ్జా జరుగుతున్నా రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... నగరంలో ఎన్‌సిఎస్ సినిమా థియేటర్ వెనుక పంచముఖ ఆంజ నేయ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న టౌన్ సర్వే నెంబర్ (టిఎస్) 145లో సుమారు 5.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలాన్ని (చెరువు గర్భాన్ని) హెల్త్ సిటీ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ దవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఐడిసి)కి ఎనిమిది నెలలు క్రితం అప్పగించారు. అప్పట్లో ఈ స్థలాన్ని జిల్లా కలెక్టర్ సూర్యకుమారి పరిశీలించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉండడం వలన జిల్లా కలెక్టర్ సిఫార్సుల మేరకు, మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం మేరకు ఈ స్థలాన్ని హెల్త్ సిటీకి అప్పగించేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని ఎన్‌ఓసి ఇచ్చారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన స్థలం కావడం వలన మున్సిపల్ అధికారులకు స్థలానికి ఎటువంటి సంబంధం లేదు. ఈ స్థలాన్ని కాపాడవలసిన రెవెన్యూ అధికారులు కానీ, స్థలాన్ని తీసుకున్న ఏపీఐడీసీ అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో కబ్జాదారుల కన్ను విలువైన స్థలంపై పడింది. జిల్లా కలెక్టర్ సూర్యకుమారి స్వయంగా పరిశీలించి హెల్త్ సిటీ కోసం ఈ స్థలాన్ని ఇచ్చినప్పటికీ కలెక్టర్ ఆదేశాలు అమలు కాకపోవడం పట్ల అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఈ స్థలం కబ్జాకు గురవుతున్నా రెవెన్యూ అధికారులకు చీమకుట్టినట్లయినా లేకపోవడం అత్యంత బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీగా ఉన్న స్థలాన్ని చదును చేసేందుకు స్థానిక అధికార పార్టీకి చెందిన నాయకుడు ప్రయత్నిస్తుండగా అడ్డుకోవడానికి వెళ్లిన టౌన్ ప్లానింగ్ అధికారులకు, పెళ్లి నిమిత్తం ఈ స్థలాన్ని చదును చేస్తున్నట్లు ఆ నాయకుడు ఒక విచిత్రమైన సమాధానం చెప్పాడు. స్థలాన్ని అడ్డుకున్న ప్లానింగ్ అధికారులు తదుపరి చర్యలు నిమిత్తం ఈ విషయాన్ని కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు దృష్టికి అసిస్టెంట్ సిటీప్లానర్ పి.అమ్మాజీరావు తీసుకువెళ్లారు. మండల రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు



**అల్లిపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

బురుజుపేటలో వేంచేసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలోని హుండీలు బుధవారం లెక్కింపు జరిగింది. 45వ రోజులకు గాను హుండీలో వచ్చిన నగదు, బంగారం, వెండి తదితర వివరాలను వెల్లడించారు. నగదు హుండీలో 29 లక్షల 25వేల 447 రూపాయలు, బంగారం 61 గ్రాములో వంద మిల్లీ గ్రాములు, వెండి ఒక కేజీ 10 గ్రాములుగా ఫారన్ కర్నెన్సి యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా 6డాలర్స్, సింగపూర్ 1డాలర్, యుఏఈ 10దిర్రామ్స్ వచ్చినట్లుగా హుండీల లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారిణి కె శిరీష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలు బి అనురాధ, ఎస్ సతీష్, వి మారుతిప్రసాద్, ఎన్ ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం, ఆలయ సహాయకార్యనిర్వాహాధికారి వి రాంబాబు, విశాఖపట్నం దేవాదాయ ధర్మదాయ శాఖ తనిఖీదార్ బి వసంతకుమార్, హరిసేవ సంఘం సభ్యులు, యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహాయ మేనేజర్ కె పవన్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 49వ వార్డులో కె కె రాజు, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు పర్యటన

**అల్లిపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



జీవీఎంసీ 49వ వార్డు పరిధి ఏఎస్ఆర్ నగర్ తదితర మురికివాడల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు కలిసి బుధవారం ఉదయం విస్తృత పర్యటన చేపట్టారు. ఆయా గ్రామాల్లో పర్యటించిన కమిషనర్ పారిశుద్ధ్య పనుల నిర్వహణపై గృహ యాజమానులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రధాన గెడ్డలను



పరిశీలించిన ఆయన గెడ్డలపై ఆక్రమణలను గుర్తించారు. ఈ విషయాన్ని కె కె రాజు కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. స్పందించిన ఆయన రెవెన్యూ అధికారులను సమన్వ యపరుస్తూ టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మురికివాడల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయా ప్రాంతాల్లో ఉన్న గెడ్డలు, కల్వర్టులు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఆయా ప్రాంతాల్లో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్ నిర్వహించాలని కమిషనర్ రాజాబాబును కెకె రాజు కోరారు. అదేవిధంగా నిరంతరం ఆయా ప్రాంతాల్లో సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య పనులపై పూర్తి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, సి ఎం హెచ్ వో శాస్త్రి, జీవీఎంసీ జోన్ -5 కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, టౌన్ ప్లానింగ్ అధికారి అరుణవల్లి, ఈఈ శ్రీనివాస్, ఏ ఈ గణేష్, ఐ రవికుమార్, సరస్వతమ్మ, అదిరెడ్డి, శ్రీను, ఢిల్లీరావు, సుధాకర్, రామకృష్ణ, శివప్రసాద్, శంకర్, శ్రీరాములు, ఉమామహేశ్వరరావు కన్నయ్య, అప్పారావు, కె రామకృష్ణ, కిషోర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైపిసి విద్యార్థులకు ఫిజియోథెరపిలో ప్రవేశం

**రుషికొండ, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంకు అనుబంధంగా గల గీతం స్కూల్ ఆఫ్ ఫిజియోథెరపి ద్వారా నిర్వహిస్తున్న బ్యాచలర్ ఆఫ్ ఫిజియోథెరపి కోర్సులో బైపిసి విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్టు స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మాధురి కాశీ తెలిపారు. ఇంటర్మీడియట్ తత్సమాన పరీక్షల్లో బయాలజీ, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో 60శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి బ్యాచలర్ ఆఫ్ ఫిజియోథెరపి కోర్సులో ప్రవేశాలు, కల్పిస్తామన్నారు. నీట్‌లో అర్హత సాధించిన వారు సహితం నేరుగా ప్రవేశం పొందవచ్చునన్నారు. పూర్తి సమాచారం కోసం విద్యార్థులు గీతం స్కూల్ ఆఫ్ ఫిజియోథెరపిని సంప్రదదించాల్సిందిగా (ఫోన్ 8880884000) సూచించారు.

## ఓటు మన భవిష్యత్

### పోస్టర్ ఆవిష్కరించిన విశాఖ కలెక్టర్ ఏ.మల్లికార్జున్




**అల్లిపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

ఓటు మన హక్కే కాదు మన బాధ్యత కూడా అని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు గాను జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు డబ్బీరు కుమారస్వామి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని ప్రతీ ఒక్క పట్టభద్రుడు తప్పనిసరిగా తన ఓటు హక్కును పొందాలని ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటు వేయాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి క్యాంపెయిన్ చేయడం జరిగింది. విశాఖపట్నం ఉత్తరాంధ్ర అన్ని జిల్లాలో కూడా ఈ కాంప్యెయిన్ చేయడం జరుగుతుందని కుమారస్వామి తెలిపారు. అదేవిధంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖపట్నం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజుగౌడ్ మాట్లాడుతూ మనీ, మద్యంలకు లొంగిపోకుండా ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వారణాసి అన్నాజీ రావు మాట్లాడుతూ ప్రతి గ్రాడ్యుయేట్ మహిళ కూడా ఓటరుగా నమోదు చేసుకొని మహిళలందరూ కూడా పూర్తిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ లీడర్ డాక్టర్ వెంకట్ నాయుడు, నాయకురాలు విజయ వినీత కోణాల రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు నక్క పద్మ, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి, వెంకట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

★ **I, KONATHALA VARA LAXMI** W/o Konathala Durga Prasad Rao R/o 1-91-14/3, LIG 173/5, SEC:5, MVP Colony, Vizag chan ging my name from Konathala Vara Laxmi To Konathala Vara Lakshmi henceforth being called as **KONATHALA VARA LAKSHMI** for all purposes.

**(Ro.No.35327)**

★ **I, CHEEDARLA DURGA PRASAD** S/o. Cheedarala Lakshmi Kantam R/o 30-3-3, F.No. 12, Raaga Suvasa Apts., Assam Gardens, Daba gardens, Vizag Changing My Name From Cheedarla Durga Prasad To Cheedarala Durga Prasad S/o Cheedarla Lakshmi Kantam Henceforth Being Called As **CHEEDARALA DURGA PRASAD** For All Purposes.

**(Ro.No.35367)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

**అల్లిపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు బుధవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయానికి విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకు స్వయంగా విన్నవించారు. వారివద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలు, దరఖాస్తులు తీసుకుకని అధికారులతో మాట్లాడి కొనిన వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు,



కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, డైరెక్టర్స్ ఆళ్ళ శివగణేష్ నూకురాజు, సంపంగి శ్రీను, వార్డ ఇంచార్జ్ పీలా నీలిరవి, మరియు కె చిన్న యరంశెట్టి శ్రీను, కృపా తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు, కాలువలకు శంకుస్థాపన

**ఆరిలోవ, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ, లక్ష్మీనగర్‌లో బుధవారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో సీసీ రోడ్లు, కాలువలకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరై పూజ కార్యక్రమాలతో సుమారు 33.5 లక్షల జీవీయంసీ నిధులతో రోడ్లు, కాలువాలు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ ఏఈ అప్పాజీ, వర్క్ ఇన్స్‌స్పెటర్ ప్రసాద్, వైకాపా నాయకులు బి.వెంకటరెడ్డి, బేతా దుర్గారావు, పాడ్రంకి శ్రీనివాస్, పిల్లి వీర్రాజు, కాకర గోవింద్ తదితరులు పాల్గొన్నారు.




అమరావతిలో ఏపిఈడబ్ల్యుఐడిసి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఏపిఈడబ్ల్యుఐడిసి చైర్మన్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మళ్ల విజయప్రసాద్ (అల్లిపురం, ప్రభాతవార్త)

## మాడుగుల సచివాలయంలో రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



**అల్లిపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

మాడుగుల నియోజకవర్గం మాడుగుల సచివాలయంలో బుధవారం రెండవ రోజు రెండవ విడతగా గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ కొనసాగుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ గ్రామిణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. మాడుగుల సచివాలయంలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటలవరకు సాగిన గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటి వారిని ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీస్తూ ముందుకు సాగుతున్నారు.



## బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత

**ఆరిలోవ, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



స్థానిక 11వ వార్డు రాజీవ్‌నగర్‌లో నివాసముండే తిరుమలరాజు శివవర్మప్రసాద్(40) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. దీంతో వైఎస్సార్ భీమా పథకం ద్వారా తక్షణ సాహాయం కింద బుధవారం వారి కుటుంబ సభ్యులుకు 10 వేలు రూపాయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వెల్ఫేర్ సెక్రటరీ అప్పలనాయుడు, రాష్ట్ర నగరాలు కమిటీ డైరెక్టర్ కె. మోహాన్‌రావు, సత్యనారాయణ, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బొని శ్రీను, మైనారిటీ సెల్ జహంగీర్, గోపి, బూత్ కన్వీనర్ ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు

## బాధ్యత గల పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నేదే మా ఆశయం

### విశాఖ వేలీ ప్రధానాచార్యులు డా॥ ఈశ్వరి ప్రభాకర్

**ఆరిలోవ, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



సమాజాభివృద్ధికై తమవంతు బాధ్యతను బాధ్యతగల పౌరులుగా మా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నేదే మా పాఠశాల యొక్క ఆశయమని విశాఖ వేలీ ప్రధానాచార్యులు డా॥ ఈశ్వరి ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం విశాఖ వేలీ పాఠశాలలో ది జాయ్ ఆఫ్ గివింగ్ వీక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ ఈశ్వరి ప్రభాకర్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ కు మేము సైతమంటూ అన్నీ రంగాలతో పాటు సేవా రంగంలో కూడా విశాఖ వేలీ విద్యార్థులు ముందడుగు వేశారని, గతంలో కంటే మెరుగైన సేవా మార్గమును ఎంచుకొని నగరంలో అనేక స్వచ్ఛంద సంస్థలకు బియ్యం, పప్పులు, పుస్తకాలు మొదలైనవి అందించారన్నారు. మా విద్యార్థులు ఇదే విధంగా ప్రతి ఏడాది ఉదారతను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞానానంద ఆశ్రమం, శాంతి ఆశ్రమం, జామ్యా ఫైజుల్ మదారస ఆశ్రమం, బాబా ఆశ్రమం, ఎస్ఓఎస్ , రెడ్ క్రాస్ వసతి గృహం సంస్థల నిర్వాహాకులు హాజరయ్యారు.

## ప్రభుత్వ భవనాల నిర్మాణానికి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన కెకె రాజు

**అల్లిపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



54వ వార్డు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటిస్తున్నప్పుడు గమనించిన పలు సమస్యలపై విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు బుధవారం కలెక్టర్ ఏ.మల్లికార్జునకి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా 1086308 నెంబర్ గల సచివాలయం పరిధి నుంచి సచివాలయం భవనం దూరంగా ఉండడంతో ప్రజలకు ఏ సమస్య ఉన్న ఇబ్బంది పడుతున్నామని చాలామంది విన్నవించారు. ఈ విషయమై స్థానికులతో చర్చించిన అనంతరం ప్రసుత్తం 54వ వార్డు జ్యోతినగర్‌లో ఒక మహిళ ప్రభుత్వానికి ధానంగా ఇచ్చినటువంటి 550 అడుగుల చదరపు గజాలు విస్తీర్ణంలో ప్రస్తుతం 1086307, 1086308 సచివాలయం అంగన్వాడీ కేంద్రం, వార్డు కార్యాలయానికి ఉపయోగిస్తే బాగుంటుందని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు కలెక్టర్‌కు సూచిస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ విషయమే కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

## రైతుల పాదయాత్ర ఆదరణ చూస్తూ తట్టుకోలేకపోతున్న ప్రభుత్వం



**అనకాపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

అమరావతి రైతులు పాద యాత్రకు వస్తున్న అమరావతి రైతులు పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి వైసీపీ ప్రభుత్వానికి వణుకు పడుతుందని వారి పార్టీ శ్రేణులకు ఉసిగొలిపి కొన్ని ప్రాంతాల్లో దాడులు చేయించడం వైసీపీ ధమనకాండకు నిదర్శనం అని మాజీ శాసనమండలి సభ్యులు అనకాలపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధా నాగజగదీష్ తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి దాడి ముసలి నాయుడు, జగన్‌రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మూడు ముక్కల రాజధాని అధికారం శాసనసభకు లేదని తెలిసి కూడా జగన్‌రెడ్డి వికేంద్రీకరణ పేరుతో మూడు ప్రాంతాల్లో ప్రాంతీయ కుల విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఉత్తరాంధ్రలో భూదందాల దోపిడీ నుంచి సంక్షేమ పథకాలు కోతల నుంచి ప్రజలపై వేసిన పన్నులు బాదుడు నుంచి తన ముఠా ఆరాచకాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే కుట్రలో భాగమేనని గుడివాడ పాలకొల్లు తణుకు, నిడదవోలు, నిన్న రాజమండ్రిలో ఏటీఎం బ్యాచ్‌లను ఏర్పాటు చేసి అమరావతి మహిళా రైతులపై వాటర్ బాటిల్స్ చెప్పులు, రాళ్ళుకిరోసిన్ బోటిల్స్ వేసి ఆరాచకం భయాందోళన కలిగించి యాత్రను భగ్నం చేయడానికి పార్లమెంటు సభ్యుడైన మార్గాన భారత్ దగ్గర ఉంచి పోలీసులు సహకారంతో దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీరామ్మూర్తి అన్నారు. రాష్ట్రంలో అనేకమైన సమస్యలు ఉన్నప్పటికి వైకసీపీ ప్రభుత్వం వాటిని గాలికి వదిలివేసి 1050 రోజులుగా అమరావతి రైతులు చేస్తున్న పోరాటానికి సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వం పాలకుల గర్జనల చేయడం భారతదేశం మొత్తం మీద ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వంలోనే చూస్తున్నామని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఏ ప్రాంతానికి వెళ్ళిన ప్రజలను చూసి భయపడుతూ బారిగేట్లు ఏర్పాటు చేసుకొని రోడ్డుకి ఇరుపక్కల దేరాలు ఏర్పాటు చేసుకొని షాపులు మూయించి పాఠశాలలకు సెలవులు ప్రకటించి ఇంత దీనస్థితిలో ముఖ్యమం త్రి పర్యటన జరుగుతున్నాయి. అంటే ప్రజా వ్యతిరేకతను ఎక్కడ చవి చూడవలసి వస్తుందో అన్న ఆందోళనతో జగన్‌రెడ్డి ఉన్నారని నాగజగదీష్ అన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. అమరావతి రైతులకు ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేస్తున్నారని నాగజగదీష్ అన్నారు. అమరావతి రైతులకు ప్రజాస్వామ్యవాదుల అన్ని రాజకీయ పక్షాలు సంఘీభావం తెలుపుతున్నారని దీన్ని చూసి ఓర్వలేకే మాఫియా ముఠాలు పేటీఎం బ్యాచిలను ఏర్పాటుచేసుకొని భగ్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని రాష్ట్రీ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల ప్రజలు అమరావతిని రాజధానిగా మద్దతు పలుకుతున్నారని వైసీపీ మంత్రులు శాసనసభ్యులు పార్టీ శ్రేణులు కూడా వారి అంతరాత్మయుగా అమరావతి రాజధానిగా ఉండాలని కోరుకుంటున్నారని ఒక్క జగన్‌రెడ్డి ఒత్తిడి వల్లే ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని జగదీష్ శ్రీరామ్మూర్తి ముసిలినాయుడు వ్యాఖ్యానించారు.

## ఏయూను సందర్శించిన అమెరికన్ కాన్సులేట్ అధికారులు

### ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డితో భేటీ



**ఏయూ, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

ఆంధ్ర విశ్వ విద్యాయాన్ని అమెరికన్ కాన్సులేట్ అధికారులు బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డితో వీరు భేటీ అయ్యారు. ఏయూలో ఉన్నత విద్య సర్టిఫికేట్ల జారీ విధానం భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై చర్చించారు. ఏయూ సర్టిఫికేట్‌ల జారీలో అనుసరిస్తున్న భద్రత ప్రమాణాలు ప్రత్యేకతలను వీసీ ప్రసాద్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా అమెరికన్ కాన్సులేట్ స్పెషల్ ఏజెంట్ ఓవర్సీస్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ అధికారిణి ఎరిన్ ఇ ఫిషర్ మాట్లాడుతూ వీసాల మంజూరులో సర్టిఫికేట్లు జారీకి ఏయూ చేపడుతున్న చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, అభినందించారు. ఏయూ నుంచి విలువైన సూచనలు తాము ఆహ్వానిస్తున్నాయన్నారు. ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకమైన యాప్‌ను కాన్సులేట్ తయారు చేయాలని సూచించారు. కాన్సులేట్‌కు దరఖాస్తు చేసే సంబంధిత విద్యార్థి సర్టిఫికేట్లను యాప్‌లో ఆప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. తద్వారా తనిఖీ పరిశీలన వంటివి సులభమవుతాయన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణ మోహన్. పాలకమండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్స్ వి విజయలక్ష్మి, పేరి శ్రీనివాసరావు, ఎస్ కె భట్టి, డీన్ ఆచార్య ఎన్ కిషోర్ బాబు, ఆచార్య గిరిజా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**APGVB**

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**

రిటైల్ అస్సెట్స్, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రలైజ్డ్ క్రెడిట్ సెంటర్, విశాఖపట్నం. ఫోన్ : 8331019298.
ఇ-మెయిల్ : rasmec9906@apgvbank.in

**స్వాధీనత ప్రకటన** రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రిటైల్ అస్సెట్స్ అండ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రలైజ్డ్ క్రెడిట్ సెంటర్ (RASMECCC), విశాఖపట్నం** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(2) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : శ్రీ మొహమ్మద్ అబ్దుల్ రజక్, తండ్రి. ఎమ్‌డి అలీ ముర్తాజా (లేటు),** డి నెం.20-103-5, గొల్ల వీధి, ఎవిఎన్ కాలేజీ దగ్గర, చెంగలరావు పేట, విశాఖపట్నం-530001. **మరియు :** డోర్ నెం.8-92/13, ఫ్లాట్ నెం.3, రెండవ అంతస్తు, గోల్డెన్ రెసిడెన్సీ, హెచ్.పి.సి.ఎల్ లే-అవుట్, బక్కన్నపాలెం, పి.ఎమ్.పాలెం, విశాఖపట్నం-530048 **(పోతినమల్లయ్యపాలెం బ్రాంచి - ఖాతా నెం.73137684131)** వారి బకాయి సొమ్ము **తేది.13.06.2022** నాటికి చెల్లించవలసిన బకాయిలు **రూ.3,66,209/- (అక్షరాల మూడు లక్షల అరవై ఆరు వేల రెండు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) + 14.06.2022** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా వారిని కోరుతూ **తేది.14.06.2022** న **డిమాండ్ నోటీసును** జారీ చేసినారు మరియు **తేది.30.06.2022** న సంక్షిప్త డిమాండ్ నోటీసును పత్రికలలో ప్రచురించినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.15.10.2022 న నిర్మాణాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.13.06.2022** నాటికి చెల్లించవలసిన బకాయిలు **రూ.3,66,209/- (అక్షరాల మూడు లక్షల అరవై ఆరు వేల రెండు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) + 14.06.2022** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవితో సహా **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రిటైల్ అస్సెట్స్ అండ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రలైజ్డ్ క్రెడిట్ సెంటర్ (RASMECCC), విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఇందుమూలముగా ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు ప్రకారం ఋణగ్రహీత తమ తనఖా ఆస్తిని విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లాలోని రూరల్ మండలం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వారి పరిధిలోని బక్కన్నపాలెం గ్రామం యొక్క సర్వే నెంలు.77/3,4,5, 78/3ఎ, 3బి, 3సి,4,5,6, 7ఎ, 9,12, 80/1ఎ, 2ఎ, 2బి, 3బి, 5ఎ, 5బి, 81/6,8,9,10,11,12,13 ప్రకారం ఉడా ఆమోదిత లే-అవుట్ ఎల్.పి.నెం.23/91 లోని ప్లాట్ నెంలు.92 & 93 వద్ద గల 622 చ॥గ॥లు విస్తీర్ణంలోని 31 చ॥గ॥లు లేదా 25.9 చ॥మీ॥లు గల అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న **"గోల్డెన్ రెసిడెన్సీ"** నందు రెండవ అంతస్తులోని డోర్ నెం.8-92/13 లోని 690 చ॥అ॥లు విస్తీర్ణంలోని (బాల్కనీలు మరియు కామన్ ఏరియాలతో కలిపి) ఫ్లాట్ నెం.3 తో గల అసెస్‌మెంట్ నెం.100009/11045, విద్యుత్‌సేవా కనెక్షన్ నెం.116597పి019005720 మరియు 100 చ॥అ॥లు కార్ పార్కింగ్ ఏరియాతో కలదు. **ప్లాట్ నెం.92 యొక్క హద్దులు : తూర్పు** : 30 అ॥ల రోడ్డు, **పడమర** : ప్లాట్ నెం.101, **ఉత్తరం** : ప్లాట్ నెం.93, **దక్షిణం** : ప్లాట్ నెం.91. **ప్లాట్ నెం.93 యొక్క హద్దులు : తూర్పు** : 30 అ॥ల రోడ్డు, **పడమర** : ప్లాట్ నెం.100, **ఉత్తరం** : ప్లాట్ నెం.94, **దక్షిణం** : ప్లాట్ నెం.92. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్-3 యొక్క హద్దులు : తూర్పు** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఫ్లాట్ నెం.3 మరియు 4 యొక్క ఉమ్మడి గోడ, **ఉత్తరం** : ప్రవేశం, కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై.

తేది : **15.10.2022**
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

## సీతమ్‌లో ఇండక్షన్ ప్రోగ్రాం

**మాధవధార, అక్టోబర్ 19 ప్రభాతవార్త**




సీతమ్‌లో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ అలజంగి ఉదయ్ కుమార్‌చే డిజైన్ యువర్ ఫ్యూచర్ అనే అంశంపై సెషన్ నిర్వహించడమైనది. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ బంగారు భవిష్యత్ కోసం ముందుస్తు ప్రణాళిక వేసుకోవాలని, అందరికీ సమానంగానే నైపుణ్యాలు కలవని, ప్రతిఒక్కరూ తమ లక్ష్యాలను చేరుకోగల శక్తి, సామర్థ్యాలు కలిగి ఉన్నారని, ప్రతి ఒక్కరూ కృషి, పట్టుదల, లక్ష్యాన్ని చేరుకోవాలనే ఆకాంక్ష, కఠోర పరిశ్రమ ఉంటే భవిష్యత్తుకు బంగారు బాట వేసుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని అన్నారు. విద్యార్థులకు లక్ష్యాలను నిర్దేశించుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, నైపుణ్యాలకు పదునుపెట్టడం, కెరీర్ ప్లానింగ్ మొదలైన అంశాలపై ఉదయ్ కుమార్ అవగాహన కలిగించారు. డా.శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి సెషన్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ్మూర్తి, అధ్యాపకులు, ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యారంగ సమస్యలకు ప్రభుత్వ విధానాలే కారణం :యూటీఎఫ్

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



గత కొద్ది సవత్సరాలుగా గిరిజన విద్యా రంగంలో విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్ విమర్శించారు. అక్టోబర్ 17 నుంచి 22 వరకు గిరిజన విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం జీపు జాతా మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా పాడేరు ఐటీడీఏ పరిధిలోని ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల్లో ఉన్న ఆశ్రమ పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వి.మహేష్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం స్థాపించబడిన ఆశ్రమ పాఠశాలల్లో కనీసం మౌళిక సదుపాయాలు లేకపోవడం, ఉపాధ్యాయులను, వార్డెన్లను, ఏ.ఎన్.మ్, కుక్, కమాటి, ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్‌లను నాన్ టీచింగ్ స్టాఫ్ ఏమి లేకుండా నాణ్యమైన విద్య అందించడం ఎలా సాధ్యమో ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రభుత్వ విధానాల వల్ల గిరిజన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నాటి మెస్ చార్జిలని అమలు చేయడం అంటే విద్యార్థులను పస్తులతో పడుకోబెట్టడం, నాణ్యమైన ఆహారం లేకుండా చేయటం వల్ల మంచి చదువు ఎలా వస్తుందో చెప్పాలని కోరారు. పాడేరు ఐటీడీఏ పరిధిలో 680 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని ఒకే ఉపాధ్యాయునితో బోధన, బోధనేతర పనులు నిర్వహించడం కష్టంగా ఉందని చెప్పారు. 1, 2వ తరగతి విద్యార్థులకు మాతృభాషైన గిరిజన భాషతో అనుసంధానం చేసి బోధించడం ద్వారానే విషయం అవగాహన పెంపొందించే భాషా వాలంటీర్లను ఈ సంవత్సరం నియమించకపోగా గత సంవత్సరం బకాయిలను కూడా చెల్లించకపోవడం గిరిజన భాష మీద, చదువు మీద సవత తల్లి ప్రేమ ప్రభుత్వం చూపుతుందని విమర్శించారు. రాష్ట్రంలో 500 పైగా ఉన్న ఉన్నత పాఠశాలలో పండిట్, పీఈటీల పోస్టులను అప్గ్రేడ్ చేయకుండా ఆర్థిక శాఖ కొర్రీ పేరుతో తాత్సారం చేస్తుందని విమర్శించారు. జీవో నెంబర్ 3ని సుప్రీంకోర్టు కొట్టివేస్తే దాని అమలు కోసం ప్రయత్నం చేయకపోవడం వల్ల పాఠశాలలో ప్రమోషన్ ప్రక్రియ ఆగిపోయిందని ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు డీఈవో పోస్టులు మూడు డివై ఈవో పోస్టులు అలాగే ఏజెన్సీ మండలాల్లో ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటి నియామకం కోసం చిత్తశుద్ధితో ప్రభుత్వం జీవో నెంబర్ 3 పునఃరుద్ధరించడానికి కావలసిన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.ధర్మారావు మాట్లాడుతూ రాష్ట్రంలో సీ.ఆర్.టిలకు గతంలో 12 నెలలు జీతం ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు 10 నెలలకే పరిమితం చేయటం అలాగే 12 సీఎల్ మాత్రమే మంజూరు చేయడం వారిచేత వెట్టి చాకిరి చేయించుకోవడమేనని జీపు జాతా సందర్భంగా విమర్శించారు. పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్.రాంబాబు, పి.దేముడు, బాబూరావు, జిల్లా కార్యదర్శి రఘునాథ్, ముంచంగిపుట్టు మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు పుండరీ, వెంకట లక్ష్మీ, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

**దారెల సర్పంచ్ పాండురంగ స్వామి**

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలంలో గల ప్రభుత్వ బాలికల పాఠశాల-1, ప్రభుత్వ పాఠశాల-2ను తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో బలరాం ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులకు ఓటరు నమోదు పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం దారెల సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రతి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటును నమోదు చేసుకోవాలని గత తెలుగుదేశం పార్టీ హయాంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చేవారని గిరిజన ప్రాంతంలో చదువుకునే వారికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం వలన ఎంతో మంది పేద విద్యార్థులు వెళ్లి చదువుకునే అవకాశం గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు జరిగిందని కానీ నేడు కనీసం పట్టించుకునే స్థితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని పాంగి పాండురంగ స్వామి ఎద్దేవా చేశారు. మండల అధ్యక్షుడు బలరాం, మండల జనరల్ సెక్రటరీ కె.జగన్నాథ్, దారెల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, వనబసింగి సర్పంచ్ వి లక్ష్మణ్, టిడిపి సీనియర్ నాయకులు బాబూజీ, రఘుపతినాయుడు, ఆర్ కొండలరావు, మండల టీఎన్ ఎస్‌ఎఫ్‌ప్రతినిధి ఎం.చిన్నిబాబు, సోమేష్, పి.కామేష్, జె.రామారావు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుబ్బరాజు వర్మ కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే

**యలమంచిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



యలమంచిలి నుండి ఏటికొప్పాక వెళ్లే దారిలో ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన ఉన్న నేల బావిలో కారు పడి మరణించిన పి.సుబ్బరాజు వర్మ కుటుంబ సభ్యులను యలమంచిలి నియోజక వర్గ ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు బుధవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా తనకు సుబ్బరాజువర్మతో ఉన్న సన్నిహిత సంబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. అన్ని విధాల సుబ్బరాజు వర్మ కుటుంబానికి అండగా ఉంటానని, ఎవరూ అధైర్య పడవలసిన అవసరం లేదని ఆయన కుటుంబ సభ్యులతో అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, రూరల్ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము తదితరులు ఉన్నారు.

## డివైడర్‌ని ఢీకొని బైకిస్టు మృతి

**యలమంచిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మండలంలో కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద బుధవారం నాడు జాతీయ రహదారిపై జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో సింగంపల్లి గౌరీ శంకర్(18) మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. ఈ ఘటనపై రూరల్ ఇన్‌ఛార్జ్ ఎస్సై కె.సావిత్రినాయుడు ఇచ్చిన వివరాలు ప్రకారం విశాఖపట్నం జిల్లా గాజువాకకి చెందిన సింగంపల్లి గౌరీ శంకర్, రెడ్డి సాయికృష్ణ ప్రసాద్‌లు ద్విచక్రవాహనంపై గాజువాక నుంచి కాకినాడ వెళ్తున్నప్పుడు తెల్లవారుజామున యలమంచిలి మండలం కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద గల జాతీయ రహదారిపై ఉన్న డివైడర్‌ని ఢీకొనడంతో గౌరీ శంకర్ అక్కడికక్కడే మృతి చెందగా వాడ పీపురుపల్లికి చెందిన రెడ్డి సాయి కృష్ణ ప్రసాద్‌కి గాయాలవ్వడంతో యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు.

## రూ.20వేలు విలువ చేసే కల్తీ నిత్యావసర సరుకులు స్వాధీనం

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



లక్ష్మీపురం వారపు సంతలో ప్రజల మధ్య కాల్చివేసిన నిత్యావసర సరుకులు మండల పరిధిలో గల మారుమూల లక్ష్మీపురం పంచాయితీ కేంద్రంలో బుధవారం జరిగిన వారపుసంతలో ముంచింగిపుట్టు మండల వినియోగదారుల సంఘం అధ్యక్షుడు సోనియా ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో కల్తీ సరుకులు అయినా వంట నూనె, ఖైనీలు, గుట్కాలు, కల్తీ పానీయాలు, కల్తీ కారము, సమయం దాటిపోయిన నిత్యావసర సరుకులను స్వాధీనపరచుకుని లక్ష్మీపురం పంచాయితీ సర్పంచ్ కొర్ర త్రినాథ్, గ్రామ సచివాలయం సిబ్బంది, ప్రజల సమక్షంలో కల్తీ నిత్యావసర సరుకుల కాల్చివేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ త్రినాథ్ మాట్లాడుతూ ఒడిస్సా రాష్ట్రం జోలపుట్ గ్రామాలకు చెందిన నిత్యావసర సరుకుల వ్యాపారం చేసే వ్యాపారస్తులు అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని కల్తీ సరుకులు అమ్మడంతో గిరిజన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ నిత్యావసర సరుకులపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని, సమయం దాటిపోయిన సరుకులను అమ్మరాదని అటువంటి వ్యాపారస్తులకు పై చర్యలు తప్పవని ఆయన అన్నారు. అనంతరం వినియోగదారుల గఫుడ్ విజిలెన్స్ మండల అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వారపు సంతల్లో అమాయక గిరిజన ప్రజలను ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారస్తులు కల్తీ నిత్యావసర సరుకులు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని అలాంటి వాటిని గుర్తించి చర్యలు చేపడతామన్నారు. దీంట్లో భాగంగానే సుమారు రూ.20 వేల నిత్యావసర సరుకులైన వంట నూనె, కారం, కల్తీ పనియాలు, పప్పులు, పాడైన, ఉప్పు బెల్లం, నూనె,తదితర నిత్యావసర సరుకులు స్వాధీనపరచుకొని ప్రజల మధ్య కాల్చి బూడిద చేశామన్నారు. వ్యాపారస్తులు తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలతో పాటు కేసులు తప్పవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల ఫుడ్ విజిలెన్స్ సూర్య జ్యోతి, ఫుడ్ అడ్వైజర్‌లు కాంతారావు మోహన్, రేయ్యాలా, నాగభూషన్, సంఘ సభ్యులు బి.పూర్ణారావు, గాశిరం, వైసీపీ నేత సాధురం నీలకంఠం, బుంగ పుట్, లక్ష్మీపురం గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్నీ పరిరక్షించుకోవాలి

**పాడేరు, అక్టోబర్ 19,ప్రభాతవార్త**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు మినిస్టర్ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మోయాస్, ఏయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం యూనిట్ వన్ టూ ఆధ్వర్యంలో, నెహ్రూ యువకేంద్రం విశాఖపట్నం వారి సౌజన్యంతో కళాశాలలో క్లీన్ ఇండియా క్యాంపెయిన్ 2.0 ప్రోగ్రామ్‌ను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వలుము చిట్టి అబ్బాయి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పరిసరాలను శుభ్రపరుచుకోవాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని, స్వచ్ఛభారత్‌లో యువత పాల్గొనాలని సూచించారు. వాలంటీర్లు కళాశాల మైదానంలో పిచ్చి మొక్కలను గార్డెన్లను శుభ్రం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి రమేష్ జి గౌరీ శంకర్‌రావు మాట్లాడుతూ ఈ నెలలో ముఖ్యమైన పబ్లిక్ స్థలాలలో బస్‌స్టేషన్ గవర్నమెంట్ హాస్పిటల్ కళాశాల క్యాంపస్ మార్కెట్స్ మెయిన్ రోడ్స్ ముఖ్యమైన టూరిస్ట్ స్థలాలను వాలంటీర్లచే క్లీన్ ఇండియా క్యాంపెయిన్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టిఎన్ రసూల్ సీనియర్ అధ్యాపకులు ఏ మురళీధర్‌రావు డా.వి రమేష్ బాబు నెహ్రూ యువ కేంద్రం సమన్వయకర్త శివ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మావోల కంచుకోటలో ఏఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఆకస్మిక పర్యటన

**గిరిజన ప్రజల భవిష్యత్తుకు సహకరిస్తాం:ఎఎస్పి**

**నర్సీపట్నం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలో మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన మావోయిస్టుల కంచుకోటలుగా పేరుగాంచిన గ్రామాలలో గత మూడు రోజులుగా చింతపల్లి ఏఎస్పీ కొమ్ము ప్రతాప్ శివ కిషోర్ పర్యటించారు. గూడెం కొత్తవీధి మండలం గాలికొండ పంచాయితీలో గల మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన సువ్వపల్లి, చిన్న బూసికొండ, పెదబూసి కొండ, బత్తునూరు, లేతమర్రి, పాత్రుని గుంట, గాలికొండ వంటి ప్రాంతాలలో పర్యటించి గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా పోలీసు శాఖ, ఇతర ప్రభుత్వ శాఖలు అందిస్తున్నటువంటి సబ్సిడీలను ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కూడా దోహదపడాలని దీని కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉంటుందని ఏఎస్‌పి తెలిపారు. ప్రజలెవరు చట్ట విరుద్ధమైన మావోయిస్టు కార్యకలాపాలకు పాల్పడవద్దని మావోయిస్టులకు సహకరిస్తే చట్టపరమైన చర్యలు చేపడుతూ జైలుకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామస్తులకు ఉచితంగా మెడిసిన్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. సీలేరు ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో బిజెపి నాయకుడిపై దాడి

**మెనూ అమలుకై ప్రశ్నించినందుకే దాడి చేశారంటున్న చిరంజీవి**

**గూడెంకొత్తవీధి అక్టోబర్ 19 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం లక్కవరపుపేట పంచాయితీకే కోడిసింగి గ్రామంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవిపై దాడి జరిగింది. వివరాల్లోకి వెళ్తే తమ స్థానిక గ్రామమైన కే.కోడిసింగి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్నటువంటి మెనూ విషయమై సంబంధిత అంగన్వాడీ టీచర్‌ని ప్రశ్నించగా నువ్వెవరు ప్రశ్నించడానికి అనే ఉద్దేశంతో అంగన్వాడి టీచర్ కుమారుడైనటువంటి వ్యక్తి అమానుషంగా దాడి చేయడం జరిగింది. స్వల్ప గాయాలతో ఉన్నటువంటి బోండ్ల చిరంజీవిని గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన గూడెంకొత్తవీధి ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం జీకేవీధి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేసి దాడికి పాల్పడిన వారిని శిక్షిస్తామని అన్నారు.

## మండలంలో పౌరసరఫరాల శాఖ ఎండి సుడిగాలి పర్యటన

**చింతపల్లి (నర్సీపట్నం)అక్టోబర్ 19 ప్రభాతవార్త**



పౌర సరఫరాల శాఖ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ ప్రతాప్ రెడ్డి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. తొలుత మండలంలోని గొందిపాకల పంచాయతీ కేంద్రంలో ఆ శాఖ చింతపల్లి మేనేజర్ సింహా చలంతో కలిసి పర్యటించిన ఆయన గొందిపాకలలో కాఫీ బెడ్లు (కల్లాలను)ను క్షుణ్ణంగా పరిశీలించారు. కాఫీ పార్సిమెంట్ రూ.270, చెర్రీ రూ.135లుగా రాష్ట్ర ప్రభుత్వం ధర నిర్ణయించిందని, అడవి తేనే రూ.175 నుంచి రూ.200 ధరలు పెంచి నట్లు ఆయన వివరించారు. అనంతరం స్థానిక డివిజనల్ మేనేజర్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. అదేవిధంగా పౌరసరఫరాల శాఖ గోడౌన్‌లను తనిఖీ చేశారు. గోడౌన్‌లో బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అదే క్రమంలో గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రధానోపాధ్యాయుడు కొండలరావు, వసతి గృహ నిర్వాహకురాలు నూకరత్నంలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న మెనూ సక్రమంగా అందించాలని ఆయన సూచించారు. విద్యార్థినులకు రక్త పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహ పరిస్థితులపై ఆరా తీశారు. తమ శాఖ ద్వారా ఆశ్రమ వసతిగృహ పాఠశాలలకు అందిస్తున్న సరుకులు వసతి గృహ నిర్వాహకులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలలకు గ్యాస్ పంపిణీ విషయంలో పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల వరకు సుమారు రూ. 50 లక్షల 32 వేల సొమ్ము బాకీ ఉందని, కనీసం 30 లక్షలైనా అడ్వాన్స్‌గా ఇవ్వాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. నెల రోజులలో ఐటిడిఏ నుంచి సొమ్ము జమ కాకపోతే వచ్చే నెల నుంచి పాఠశాలలకు గ్యాస్ పూర్తిగా నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు మేనేజర్ సింహాచలం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మ్యూటేషన్‌కి కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు అవసరం : సర్పంచ్ పుష్పలత

**చింతపల్లి(నర్సీపట్నం)అక్టోబర్ 19 ప్రభాతవార్త**



భూమి హక్కుదారులు మ్యుటేషన్ చేసుకునే ముందు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు అవసరమని చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. వీఆర్వో కృష్ణారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొట్టడం కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ యజమాని మృతి చెందితే వారసులకు భూమి పొందాలంటే కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలతో మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకుంటే సులభతరంగా ఆ పట్టాలను విడదీసి హక్కు దారులుగా వారసులు పట్టాలు పొందవచ్చని అన్నారు. మరి కొంతమందికి రెండు ఎకరాలకు బదులుగా నాలుగు లేక ఐదు ఎకరాలు చొప్పున సాంకేతిక సమస్య వలన నమోదయిందని, మరలా ఇటువంటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ఉండాలంటే స్థానిక తహాశీల్దార్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, వీఆర్వో కృష్ణారావులు మాట్లాడుతూ ఈ సమస్యలు మండలంలో ప్రతి పంచాయితీలో ఉన్నాయని, ఈ సమస్యలను ఎప్పటికప్పుడు తమ శాఖ ఉన్నత అధికారులు, కింద స్థాయి ఉద్యోగులతో సమీక్షించి పునరావృత్తం కాకుండా చూస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు చిందాడ జయలక్ష్మి, గ్రామ వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

## 16 తులాల బంగారు ఆభరణాలు రికవరీ

**నర్సీపట్నం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలోని డి.రాఘవేంద్రరావు ఇంట్లో జరిగిన చోరీకి సంబంధించి ఆరు లక్షల రిలీవ్ చేసే బంగారు ఆభరణాలను రికవరీ చేశామని డిఎస్పి ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 17న రాఘవేంద్రరావు ఇంట్లో చోరీ జరిగిందన్నారు. బాధితుడు 16 తులాల బంగారు ఆభరణాలు 22000 నగదు ఐపాడ్ పోయినట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. కేసు నమోదు చేసి పట్టిన సీఐ గణేష్ ప్రత్యేక టీం ఏర్పాటు చేసి దొంగతనం జరిగిన ఒక రోజు వ్యవధిలోనే రికవరీ చేశామన్నారు. పాత నేరస్తుడు కోండ్రపు శ్రీనివాసరావుని విచారించగా చోరీకి పాల్పడినట్లు అంగీకరించిన అన్నారు. అతను వద్దనుండి 34 తులాల బంగారు ఆభరణాలు, సెల్ఫోను 22,000 నగదు రికవరీ చేశామన్నారు. బాధితుడు ఎన్ని తులాల ఆభరణాలు పోయే అవగాహన లేక ఫిర్యాదు ఇచ్చినప్పటికీ దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి నుండి 34 తులాల బంగారం రికవరీ చేసి ఇచ్చేమన్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించమన్నారు.

## గిరిజన రైతులు గిట్టు బాటు ధరకు కాఫీ విక్రయాలు

**కాఫీ బోర్డు ఉపసంచాలకులు అశోక్**

**పాడేరు, అక్టోబరు 19 ప్రభాతవార్త**



మార్కెట్టులో మంచి ధర పలికినపుడే కాఫీ ఉత్పత్తులను విక్రయించాలని కాఫీ బోర్డు ఉప సంచాలకులు అశోక్ అన్నారు. ఐటిడిఏ కాఫీ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరు కార్యాలయపు సమావేశ మందిరంలో గురువారం పాడేరు మండలంలో కాఫీ సాగు చేస్తున్న రైతులకు లైజాన్ వర్కర్లకు ఉద్యానవన సహాయకులతో కాఫీ విక్రయాలు, మార్కెట్టు సదుపాయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్చిమెంటు కాఫీ ధర బెంగుళూరులో రూ.314లుగా ఉందన్నారు. అరబికా రకం రూ.180లు నుండి రూ.184లు ధర పలుకుతోందన్నారు. దళారులకు విక్రయిస్తే గిట్టుబాటు ధర రాదని చెప్పారు. ఏజెన్సీలో 1 లక్ష 25 వేల మంది రైతులు కాఫీ సాగు చేస్తున్నారని చెప్పారు. ప్రూనింగ్, హేండ్లింగ్, కల్చర్ పనులు సకాలంలో చేస్తే మంచి దిగుబడులు వస్తాయని చెప్పారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ నంద్ మాట్లాడుతూ మైక్రోఫైనాన్స్ రుణాలు తీసుకోకుండా బ్యాంకుల నుండి వ్యవసాయ రుణాలు పొందాలని సూచించారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లిస్తే బ్యాంకులు రుణాలు ఇస్తాయని చెప్పారు. కాఫీని డ్రై చేసి విక్రయిస్తే మంచి ధర వస్తుందన్నారు. జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార రావు, కాఫీ ఎడి శరత్, కాఫీ ఎఇఓ అప్పనాయుడు, కాఫీ రైతులు, లైజాన వర్కర్లు, ఉద్యాన వన సహాయకులు పాల్గొన్నారు.

## జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో గ్లోబల్ ఎథిక్స్ డే

**తగరపువలస,అక్టోబర్ 19 ప్రభాతవార్త**



తగరపువలస, బంగ్లామెట్ట జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో హెచ్.ఎం. రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో గ్లోబల్ ఎథిక్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ ఎథిక్స్ డే అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, పాఠశాలలు, సంస్థలకు నైతికతను మంచి కోసం, వారి దైనందిన జీవితంలో నైతికతను శక్తివంతం చేయడంలో తమ నిబద్ధతను ప్రదర్శించడానికి ఒక అవకాశమనీ అన్నారు. విద్యార్థులు తమ స్వంత గ్లోబల్ ఎథిక్స్ డే కార్యకలాపాలను రూపొందించడం. డిబేట్లు, ప్యానెల్ చర్చలు నిర్వహించడం, వీడియోలను భాగస్వామ్యం చేయడం, కథనాలను ప్రచురించడం, ఇంటర్వ్యూలు తదితర విషయాలను నిర్వహిస్తారని తెలిపారు. గ్లోబల్ ఎథిక్స్ డే సోషల్ మీడియా ప్రచారాలను ప్రారంభించడం, పర్యావరణ పరిశుభ్రత, కాన్వాసింగ్, ఫిల్మ్ ఫెస్టివల్స్ వంటివి ఉంటాయని చెప్పారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికల మానసా దేవి, నాంది టీచర్ పి.ఉషారాణి, ఉపాధ్యాయులు ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-మండల రూరల్ టిడిపి అధ్యక్షులు డి.ఏ.ఎన్.రాజు**

**భీమునిపట్నం, అక్టోబర్ 19, ప్రభాత్ణవార్త**



తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిని గాడు చిన్ని కుమారి లక్ష్మి గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని మండల తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షులు డి.ఏ.ఎన్.రాజు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మండల రూరల్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపీ పాలనలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు తెలియచేసి, ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. నవంబర్ 7తో ఓటరు నమోదు కార్యక్రమం ముగియనున్నందున మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి పట్టభద్రుల ఓటర్లను, ఉత్తరాంధ్ర జిల్లాలలో ఉన్న వారి బంధువులను కూడా గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించాలని అన్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండి ఉద్యోగం, ఉపాధి నిమిత్తం వలస వచ్చిన వారిని గుర్తించి ఓటర్లు గా నమోదు చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులకు పలు సూచనలు చేశారు. రూరల్ టిడిపి నాయకులు సరగడ అప్పారావు, పరశురామ్, అనిల్ ప్రసాద్, కోరాడ రమణ, పతివాడ రాంబాబు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్‌లకు నిరసనగా అంబేద్కర్ విగ్రహంకు వినతిపత్రం

**తగరపువలస,అక్టోబర్19ప్రభాతవార్త**



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విశాఖపట్నం పర్యటనలో భాగంగా జనసేన నాయకులను అక్రమంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా అరెస్టు చేసినందుకు జనసేన నాయకులు ఆధ్వర్యంలో తగరపువలస డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అక్రమ అరెస్టులను ఖండిస్తూ వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రోజుకి రోజుకి ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోతుందని చెప్పారు. రాజ్యాంగేతర శక్తిగా మారిన ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం భావ్యం కాదని తెలిపారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌కి సమస్యలను విన్నవించుకుకోవడానికి వచ్చామని తెలిపారు. అరెస్ట్ చేసిన ఇన్‌చార్జి సందీప్ పంచకర్లని, జనసేన నాయకులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు శాఖరి శ్రీనివాస్, బి.వి కృష్ణయ్య, పోతిన అనురాధ, కొయ్య శ్రీను, రామోజీ, సతీష్, నవిరి, రాజు, నందిక రోహిత్ రెడ్డి, చంద్ర సత్యనారాయణ, శంకర్ రెడ్డి, పాపారావు, ఉమ్మడి మోగ్గయ్య, గుడివాడ, కిరణ్, బొడు రాజు, భువనేశ్వరి, మైలపల్లి అనిల్, గోవింద్ బాలు, తమ్మిన అప్పలరాజు, కొనా నాని, రాంజీ సతీష్, ప్రశాంత్ గట్టుపల్లి, ఆకుల అభి, బాయిన ఆనంద్, జనసైనికులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో అవకతవకలు
# కౌంటింగ్ వేళ శశిథరూర్ సంచలనం

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో పోలైన ఓట్ల లెక్కింపు ఢిల్లీ ఎఐసిసి కార్యాలయంలో చురుగ్గా జరుగుతోంది. ఈ సమయంలో అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి శశిథరూర్ సంచలనం రేపారు. ఇప్పటి వరకూ ఎన్నికల్లో అధిష్ఠానం పక్షపాతం లేకుండా ఇద్దరు అభ్యర్థుల్ని సమానంగానే చూసింది, ఎన్నికలు సజావుగానే జరిగాయని చెప్పుకుంటూ వస్తున్న థరూర్, అకస్మాత్తుగా సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి శశి థరూర్ ఎన్నికల ఏజెంట్ సల్మాన్ సోజ్ బుధవారం కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీకి లేఖ రాశారు. ఇందులో పలు ఆరోపణలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో అధ్యక్ష ఎన్నికల నిర్వహణలో చాలా తీవ్రమైన అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. యూపిలో పోలైన ఓట్లు చెల్లనివిగా ప్రకటించాలని ఆయన కోరారు. దీంతో ఈ వ్యవహారం కౌంటింగ్ వేళ కలకలం రేపుతోంది.



కౌంటింగ్ ప్రారంభమైన వెంటనే థరూర్ టీమ్ ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు చేసింది. తాము నిరంతరం ఎన్నికల అథారిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ ఆఫీసుతో నిరంతరం టచ్‌లో ఉన్నట్లు తెలిపింది. ఎన్నికల్లో పలు సమస్యలపై ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు వెల్లడించింది. తాజాగా మిస్త్రీకి రాసిన లేఖలో థరూర్ ఎన్నికల బృందం యుపిలో ఎన్నికల నిర్వహణలో చాలా తీవ్రమైన అవకతవకలను మీ దృష్టికి తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలిపింది. యుపిలో జరిగిన పోలింగ్‌లో విశ్వసనీయత, సమగ్రత లేదని తెలిపింది. అయితే మల్లికార్జున్ ఖర్గే, ఆయన మద్దతుదారులు యుపిలో ఎన్నికల అక్రమాలకు పాల్పడిన అంశంపై తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని కూడా థరూర్ టీమ్ వెల్లడించింది. ఈ విషయం కూడా ఖర్గేకు తెలియదని, తెలిస్తే ఆయన అనుమతించబోరని కూడా థరూర్ బృందం పేర్కొంది. కాంగ్రెస్‌కు చాలా ముఖ్యమైన ఈ అధ్యక్ష ఎన్నికలను కలుషితం చేసేందుకు ఖర్గే ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరని, కానీ ఆయన అనుచరులు మాత్రం ఇలా చేశారని తెలిపింది.

# బాణాసంచాలపై ఢిల్లీలో నిషేధం



## ఉల్లంఘనులకు జరిమానా, జైలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఢిల్లీప్రభుత్వం దీపావళి సందర్భంగా బాణాసంచా పేల్చుళ్లపై నిషేధంప్రకటించింది. పర్యావరణ శాఖ మంత్రి గోపాల్‌రాయ్ ఇందుకు సంబంధించి వివరాలను వెల్లడిస్తూ ఉల్లంఘనలకు పాల్పడితే జైలు, 200 జరిమానా కూడా ఉల్లంఘనులకు విధిస్తారని తెలిపారు. బాణాసంచాల ఉత్పత్తి, నిల్వ, విక్రయాలు కూడా ఢిల్లీలో శిక్షార్హమైన నేరంగాపరిగణిస్తామన్నారు. ఐదువేల రూపాయలవరకూ జరిమానా విధించే అవకాశాలున్నాయని, విచారణజరిగితే పేలుడు సామగ్రి చట్టం సెక్షన్ 9బి ప్రకారం మూడేళ్ల జైలుశిక్షకూడా విధిస్తారని అన్నారు. గత సెప్టెంబరులో ఢిల్లీప్రభుత్వం తయారీపై పూర్తి నిషేధం ప్రకటించింది. అన్ని రకాల దీపావళి సామగ్రిపై జనవరి ఒకటవ తేదీ వరకూ పూర్తిస్థాయిలో నిషేధం ప్రకటించింది. దీపావళి పండుగ క్రాకర్లపై ప్రత్యేక బ్యాన్‌ప్రకటించింది. గడచిన రెండేళ్లుగా ఇది కొనసాగుతూనే ఉంది. పటాసులు కాదు దీపాలు వెలిగించండి అన్న నినాదంతోప్రచారం కల్పిస్తున్నట్లు మంత్రి గోపాల్‌రాయ్ వెల్లడించారు. 21వ తేదీనుంచే ఈప్రచారంజరుగుతుందని, ఢిల్లీప్రభుత్వం ఇందుకు సంబంధించి కానట్‌ప్లేస్‌లోని సెంట్రల్ పార్కులో 51వేల దీపాలు వెలిగించనున్నట్లు తెలిపారు. ఐపిసి ప్రకారం అయితే 200 జరిమానా ఆరునెలల జైలు ఉంటుందని, పేలుడుసామగ్రి చట్టంప్రకారం అయితే మూడేళ్ల జైలు ఐదువేలవరకూ జరిమానా కూడా ఉంటుందని హెచ్చరించారు. మొత్తం 408 బృందాలు ఇందుకు సంబంధించి తనిఖీలు చేస్తాయన్నారు. ఢిల్లీపోలీసులు 210 బృందాలను ఏసిపిల నేతృత్వంలో ఏర్పాటుచేస్తే రెవెన్యూవిభాగం 165 బృందాలను ఏర్పాటుచేసింది. ఢిల్లీ వాతావరణ కాలుష్యనివారణకమిటీ 33 టీమ్‌లను ఏర్పాటుచేసింది. ఇప్పటివరకూ ఉత్తర్వులు ఉల్లంఘించిన కేసులు 188 వరకూ వచ్చాయని, 2917 కిలోల బాణాసంచా సామగ్రిని స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అలాగే వేరువేరు సంఘటనల్లో ఢిల్లీపోలీసులు దీపావళి సామగ్రి కింద 1400 కిలోల సామగ్రిని స్వాధీనంచేసుకుని ఐదుగురిని అరెస్టుచేశారు. వాయవ్య పోలీస్, ఆగ్నేయపోలీస్, దక్షిణ జిల్లాల్లో మరింత పర్యవేక్షణ చేస్తున్నట్లు మంత్రి గోపాల్‌రాయ్ వివరించారు. కన్హయ్యనగర్‌నుంచి కూడా సమాచారం అందడంతో దాడులునిర్వహించారు. ఈకేసులో మోహిత్ గుప్తా అనే 22 ఏళ్ల యువకుడిని త్రీనగర్‌నుంచి అదుపులోకి తీసుకున్నారు.

# దేశ రక్షణలో దీసా స్థావరం కీలకం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** భారత్-పాక్ సరిహద్దులకు సమీపంలోని దీసా వద్ద త్వరలో ఏర్పాటుకానున్న వాయుసేన స్థావరం దేశ రక్షణలో కీలకంగా మారుతుందని ప్రధాని మోడీ అన్నారు.



ఆయన బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో డిఫెన్స్ ఎక్స్ పో-2022ను ప్రారంభించారు. భారతీయుల వ్యాపార నైపుణ్యాలపై ప్రపంచవానికి ఉన్న నమ్మకాన్ని ఇది బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. భారత్-ఆఫ్రికా దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా మిషన్ డిఫ్‌స్పేస్ అనే కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. అంతరిక్షానికి సంబంధించిన రక్షణ ఏర్పాట్ల కోసం దీనిని మొదలుపెట్టారు. అంతరిక్ష విభాగంలో మన రక్షణ దళాలకు అవసరాలను తీర్చేందుకు సృజనాత్మక పరిష్కారాలు కనుగొనేందుకు దీనిని ఏర్పాటు చేశారు. బుధవారం అక్టోబరు 19 నుంచి గాంధీనగర్లఓ మొదలైన డిఫెన్స్ ఎక్స్‌పో అక్టోబరు 22వ తేదీ వరకు కొనసాగనుంది. దాదాపు రూ.వెయ్యి కోట్ల ఖర్చుతో ఉత్తర గుజరాత్‌లోని బనాసకంఠ జిల్లాలో దీసా వద్ద వాయుసేన నిర్మిస్తున్న స్థావరానికి ప్రధాని వర్చ్యువల్ విధానంలో భూమిపూజ చేశారు. భారత దళాలు సమాంతరంగా గగనత, సముద్ర ఆపరేషన్లు నిర్వహించేందుకు ఈ స్థావరం అవకాశం కల్పిస్తుంది. విదేశీదాడులకు వేగంగా స్పందించడానికి వీలు కలుగుతుంది. ఈ ప్రాజెక్టు 21 నెలలో పూర్తికానుంది. ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా పాల్గొన్నారు.

# నరమాంసం తిని 73 రోజులు బతికిన విమాన ప్రయాణికులు

## 50 ఏళ్లనాటి ఉరుగ్వే విమాన ప్రమాదంలో బతికి బైటపడిన తీరు

**మాంటేవిడో(ఉరుగ్వే), అక్టోబరు 19:** ఆండీస్‌పర్వతశ్రేణుల్లో కూలిపోయిన ఆండీస్ విమాన ప్రమాదంలో బతికి బయటపడిన ప్రయాణీకులు తాము నరమాంసం తిని కాలం వెళ్లబుచ్చామని పేర్కొనడం గగుర్పాటుకు గురిచేసింది. 1972 అక్టోబరు 13న జరిగిన ఈ విమానప్రమాదం జరిగి 50 ఏళ్లుపూర్తయిన సందర్భంగా ఆఘటనలో ప్రాణాలతో బయటపడిన 16 మంది ఇటీవల కలుసుకన్నారు. విమానప్రమాదంజరిగిన తర్వాత 72 రోజులపాటు బాధితులుఅక్కడే చిక్కుకుపోయిన వీళ్లు నిజంగామృత్యుంజయులే. తమ ప్రాణాలను నిలుపుకోడానికి నరమాంసం తిన్నామని ఆనాటిఘటనను గుర్తుచేసుకున్నారు.



నరమాంసబక్షణకు తాము విచారించలేదన్నారు. 1972 అక్టోబరు 13న ఉరుగ్వే ఎయిర్‌ఫోర్స్‌కి చెందిన ప్రత్యేక విమానం 571లో రగ్బీ ఆటగాళ్లు, వారి కుటుంబసభ్యులు, స్నేహితులు చిలీకి వెళుతుండగాప్రతికూల వాతావరణం వల్ల ఆండీస్‌పర్వతశ్రేణుల్లో కూలిపోయింది. ఈప్రమాదంజరిగిన వెంటనే 29 మందిప్రనాణాలు కోల్పోయారు. ఘటన రిగిన మూడు వారాల తర్వాత మంచుచరియలు విరిగిపడి గాయాలతో ఊపిరాడక మరో 13 మంది చనిపోయారు. చకానీ మరో 16 మందిమాత్రంమృత్యువుజయించారు. 72 రోజులతర్వాత 1972 డిసెంబరు 23న రక్షణ సిబ్బంది అక్కడకు చేరుకుని ఆ ప్రాంతంనుంచి వీరిని తరలించారు. ఆసమయంలో వీరంతా చనిపోయిన వ్యక్తుల మృతదేహాలనుంచి మాంసం తీసుకుని భుజించినట్లు ఇండిపెడండెంటపత్రిక కథనం వెలుగులోకి వచ్చింది. నిజానికి నరమాంసాన్ని తినాలనే ఆలోచనే భయంకరమైనదని, అసహ్యకరమైనదని, ప్రమాదంనుంచి బయటపడిన 70 ఏళ్ల రామన్ సబెల్లా అనే బాధితుడు వెల్లడించాడు. నోటిలో పెట్టడం కష్టంగా ఉండేది. కానీ మేం అలవాటుచేసుకున్నామని చెప్పాడు. ఆ విమానంలోప్రయాణించిన రాబర్టో కెనెస్సా అనే వైద్యవిద్యార్థిమనం బతకాలంటేమృతదేహాలను తినాలని సూచించడంతో ఇలాచేసామని చెప్పారు. గాజుముక్కను ఉపయోగించి తమ స్నేహితుల మృతదేహాలను కోసిన మొదటి వ్యక్తి అతడేనని అన్నాడు. ఒకరకంగాచెప్పాలంటే మాస్నేహితులు ప్రపంచంలోని మొదటి అవయవదాతల్లో ఒకరని, వారుచనిపోయి మాకు ఆహారంగా సాయపడ్డారని, మమ్మల్ని సజీవంగా ఉంచారని పేర్కొనడం మరింత వింతగొలిపే అంశం.

# స్వీడన్ కొత్త కేబినెట్‌లో అతి పిన్నవయసు మంత్రి

**స్టాక్‌హోమ్,అక్టోబరు 19:** అతిపిన్నవయసులోనే ఆదేశానికి ఒక యువతి మంత్రి అయింది. స్వీడన్‌లో కొలువు తీరిన కొత్తప్రభుత్వంలో రొమినా పూర్మోఖ్తారీ అనే 26 ఏళ్ల యువతి పర్యావరణశాఖమంత్రిగా నియమితులయ్యారు. కొత్త ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ రోమినాను పర్యావరణశాఖకు మంత్రిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. రోమినా పర్యావరణ కార్యకర్త. అదే ఆమెకు పదవిని తెచ్చిపెట్టింది. ఆమె ఇప్పటి వరకూ లిబరల్‌పార్టీ యువజన విభాగానికి అధిపతిగా ఉన్నారు. రాజకీయాల్లో చాలా చురుకుగా ఉన్నారు. ఇంకో ఆసక్తికరమైన విశేషం ఏమిటంటే ప్రస్తుతప్రధాని క్రిస్టర్సన్‌పై ఎన్నో విమర్శలు చేసారు. సోషల్‌మీడియాలో బహిరంగంగానే విమర్శించేది. అయితే రోమినా పార్టీ క్రిస్టర్సన్ పార్టీతోపొత్తుపెట్టుకున్నప్పటినుంచి రోమినా ఆతనికి మద్దతుదారుగా మారింది. స్టాక్‌హోం శివార్లలో ఇరానియన్ సంతతికిచెందిన కుటుంబంలో పుట్టింది. చిన్నప్పటినుంచే చదువుల్లో ఆటపాటల్లోముందుండేది. పర్యావరణరక్షణ కోసం నడుం బిగించింది. తన పట్టుదలతో పర్యావరణం కోసం లక్షలాదిమంది యువతతో



ఉద్యమాన్ని ప్రారంభించింది. పర్యావరణ నష్టాలపై ప్రమాదాలపై పెద్ద ఎత్తున చర్చ రేకెత్తించింది. అనతికాలంలోనే టీనేజ్‌పర్యావరణ వేత్తగా రోమినా గుర్తింపు తెచ్చుకున్నారు. స్వీడన్‌లో సోమవారమే కొత్తపార్టీ ప్రభుత్వం ఏర్పడింది. రైట్‌వింగ్‌పార్టీ, ఇమ్మిగ్రేషన్ వ్యతిరేక పార్టీ డెమొక్రాట్‌లమధ్య ఒప్పందం కుదిరింది.

దాంతో ఈ ఎన్నికల్లో డెమొక్రటిక్‌పార్టీఆఫ్ స్వీడన్‌భారీ విజయం సాధించి రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. క్రిస్టర్‌సన్‌ప్రధానిగా ఎన్నికయ్యారు. వెనువెంటనే మంత్రివర్గం కూడా ఏర్పాటుచేసారు.

# ఆక్రమిత ప్రాంతాల్లో రష్యా సైనికచట్టాల అమలు

**మాస్కో అక్టోబరు 19:** ఉక్రెయిన్‌నుంచి స్వాదీనంచేసుకున్న ప్రాంతాల్లో రష్యా అధ్యక్షుడు సైనిక శాసనాలను అమలుచేస్తున్నట్లుప్రకటించారు. మాస్కో దండయాత్రలో ఇటీవల స్వాధీనంచేసుకున్న



నాలుగు నగరాల్లో సైనిక చర్యలు అమలవుతాయని ఇవన్నీ కూడా రష్యా పరిధిలోనే ఉంటాయని పుతిన్ ప్రకటించారు. సైనిక చట్టాల ప్రకారం చేపట్టే చర్యలను ఆయన స్పష్టంచేయకపోయినప్పటికీ గురువారంనుంచి ఈ చట్టాలు ఈప్రాంతాల్లో అమలవుతాయన్నారు. దీన్నిబట్టిచూస్తే ఈప్రాంతాల్లో శాంతిభద్రతల నిర్వహణకు అధికారులకు తగు ప్రతిపాదనలు పంపించేందుకు సంబంధిత ఏజెన్సీలకు మూడు రోజులు గడువు ఇచ్చారు. అలాగే ప్రాదేశిక రక్షణ విభాగాలను కూడా ఈ నాలుగు ఆక్రమిత ప్రాంతాల్లోను ఏర్పాటుచేస్తారు. సురక్షిత భవిష్యత్తు, రష్యా సెక్యూరిటీ భద్రతపై విస్తృత కార్యాచరణ అమలుచేస్తున్నామని, మా ప్రజలను రక్షించుకునే కార్యాచరణ మాకు ముఖ్యమని పుతిన్ పేర్కొన్నారు. భద్రతా మండలిసమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సైనిక శిక్షణ కేంద్రాల్లో ఉన్న వారంతా ఇపుడు తమకు రష్యా మద్దతు ఉందన్న భావనతో కొనసాగాలని సూచించారు. రష్యా పార్లమెంటు ఎగువసభ పుతిన్ నిర్ణయాన్ని వెంటనే ఆమోదించింది. డోనెట్స్క్, ఖెర్సన్, లుహాన్స్క్, ఝపోరిఝజియా ప్రాంతాల్లో ఈ సైనిక చట్టాలు అమలవుతాయి. ముసాయిదా చట్టం ప్రకారంచూస్తే ప్రయాణాలు, జనసమూహాలుపై ఆంక్షలు ఎక్కువ ఉంటాయి. శాంతిభద్రతల అధికారులకు సెన్సారింగ్ అధికారాలు ఎక్కువ ఉంటాయి.

పుతిన్ ఇందుకు సంబంధించి రష్యా పరిధిలో ఉన్న ఈ ప్రాంతాలకు ప్రత్యేక అధికారాలు ఇచ్చినట్లు కూడా ఎక్కడా చెప్పలేదు. ఈ ఆంక్షలుసైనికచట్టాలతో రష్యా ప్రజల్లో కూడా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇపుడు ఆక్రమిత ప్రాంతాల్లో విధించే చర్యలు ఇకపై రష్యాలో ఉండవన్న గ్యారంటీలేదని ప్రజల్లో వినిపిస్తోంది.

# అన్నాడిఎంకెలో డిప్యూటీ చిచ్చు

**చెన్నై, అక్టోబరు 19:** తమిళనాడు అసెంబ్లీ వద్ద బుధవారం ఉదయం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతిపక్ష నేత ఎడప్పాడి కె పళనిస్వామి (ఇపిఎస్), అన్నాడిఎంకెలో ఆయన అనుకూల వర్గీయులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వాళ్లను రాజారత్నం మైదానంలో నిర్బంధించారు. నల్ల చొక్కాలతో అసెంబ్లీ ఎదుట నిరహార దీక్షకు ఆయన సిద్ధపడిన క్రమంలోనే ఈ పరిణామం చోటు చేసుకుంది. అన్నాడిఎంకె వర్గపోరులో డిప్యూటీ చిచ్చు రాజుకుంది. అన్నాడిఎంకెలోని ఒక వర్గ నేత అయిన పళనిస్వామి, పార్టీ తరపున డిప్యూటీ నేతగా తాజాగా ఆర్బీ ఉదయకుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ క్రమంలో ఓ పన్నీర్ సెల్వం (ఒపిఎస్)ను డిప్యూటీ లీడర్‌గా తొలగించాలని, అసెంబ్లీలో ఓపిఎస్ సీటును తన పక్క నుంచి వేరే చోటుకి మార్చాలని స్పీకర్‌కు లేఖలు రాశాలు పళనిస్వామి. అయినా చర్యలు లేకపోవడంతో స్పీకర్ చర్యను నిరసిస్తూ పళనిస్వామి నిరహార దీక్షకు దిగారు. దీంతో ఇపిఎస్ వర్గీయుల నినాదాల హోరుతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తతకు తెరలేపింది. ఈ క్రమంలోనే శాంతి భద్రతల పరిరక్షణకు పళనిని, ఆయన వర్గీయులను పోలీసులు అదుపులోకి ప్రత్యేక వాహనంలో తీసుకున్నారు. పళనిస్వామి వర్గంలోని ఉదయ్‌కుమార్‌ను తాజాగా అన్నా డిఎంకె ఉప నేతగా కార్యవర్గం ఎన్నుకుంది. మరోవైపు



అసెంబ్లీలో తన పక్కన సీటులో పన్నీర్ సెల్వంను కూర్చోనివొద్దంటూ స్పీకర్‌కు లేఖలు రాశారు పళనిస్వామి. ఈ విషయమై అసెంబ్లీలో వాగ్వాదం చెలరేగగా, మార్షల్స్ సాయంతో ఇపిఎస్‌ను ఆయన ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి స్పీకర్ బయటకు పంపించేశారు. ఇక సీటింగ్ విషయమై తన దృష్టికి ఎవరూ తీసుకురాలేదని, ఆ అంశాన్ని పరిశీలిస్తామని స్పీకర్ చెబుతున్నారు. అయితే పళనిస్వామి మాత్రం అధికార పార్టీ ఆదేశాలతోనే పన్నీర్ సెల్వం వర్గానికి స్పీకర్ అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని ఆరోపిస్తున్నారు.

# 63.10 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు
# 65.74 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 19:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్లీపెరుగుతూ వస్తున్నాయి. బుధవారం నాటికి 63.10కోట్లమందికిపైగా బాధితులున్నట్లు తేలింది. వారిలో చికిత్స పొందుతూ 65.74 లక్షల మంది చనిపోయారు. మరో 38,563 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.21కోట్లకు పైగా కేసులు వచ్చాయి. 1931 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 22.44 కోట్లవరకూ ఉంటే మరో 57.03 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.73 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.47 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 11.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.11 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.22 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.84 లక్షలమంది చని పోయారు. రికవరీలు 18.61 లక్షలవరకూ ఉంటే మరో 45.73 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.43 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.26 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 3.59 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికిపైగా కరోనాసోకి 2,57,749 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,04,963 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,355 మంది చనిపోయారు. రికవరీలు 1.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,80,536 మంది వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## స్వరం మార్చిన బ్రిటన్ హోంశాఖ మంత్రి బ్రేవర్మన్

# భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు బ్రిటన్ ఆత్రుతతో ఉందంటూ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఇటీవల భారత్‌ను కించపరిచేలా మాట్లాడిన బ్రిటన్ హోంశాఖ మంత్రి సుయేలా బ్రేవర్మన్ స్వరం మార్చారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకొనే యత్నం చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకొనేందుకు బ్రిటన్ ఆతృతతో ఉందని పేర్కొన్నారు. యూకెలోని ఇండియా గ్లోబల్ ఫోరం నిర్వహించిన దీపావళి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను హోంశాఖ మంత్రిగా రెండు దేశాల మధ్య భద్రతా పరమైన సహకారానికి విలువ ఇస్తానని తెలిపారు. ఇరు దేశాల్లో దేశీయంగా ఇది కీలకమైన అంశం. అంతేకాదు అంతర్జాతీయంగా ఇండో పసిఫిక్‌లో చాలా ముఖ్యమైందని వెల్లడించారు. బ్రెగ్జిట్ అంటే వీసాలు, వాణిజ్యం విషయంలో యూరోసెంట్రిక్ ఆలోచనా విధానంలో ఉండటం కాదని పేర్కొన్నారు. తాను బ్రిటిష్ ఇండియన్ వర్గానికి చెందినందుకు గర్వపడుతున్నాని చెప్పారు. భారతీయసంతతి వారు బ్రిటన్‌కు చేసిన కృషిని కొనియాడారు. బ్రిటన్ గ్రామాలు, పట్టణాలు,



నగరాలు భారతీయుల వలసలతో సుసంపన్నమయ్యాయని పొగడ్తలతో ముంచెత్తారు. ఆర్థికంగా ఇరుదేశాలు కలిసి పనిచేయాల్సిన ఆవశ్యకత ఉండటంతో వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఆతృతతో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. దీపావళి కార్యక్రమంలో బ్రేర్మన్ పూర్తిగా సంప్రదాయ కట్టుబొట్టుతో హాజర య్యారు. భారత్ నా హృదయంలో ఉంది. నా ఆత్మలో ఉంది. నా రక్తంలో ఉంది. నా తండ్రి మూలాలు అక్కడే ఉన్న గోవాలో ఉన్నాయి. నా తల్లి మూలాలు మద్రాస్‌లో ఉన్నాయి అని ఆమె వ్యాఖ్యానించారు.

# విమానం బిజినెస్ క్లాస్‌లో పాము

**వాషింగ్టన్, అక్టోబరు 19:** ఇంకొద్దిసేపట్లో విమానం ఎయిర్‌పోర్టులో దిగబోతోంది, ప్రయాణికులను త్వరగా సీట్ బెల్ట్ పెట్టుకోమని సిబ్బంది హెచ్చరిస్తున్నారు. ఓ వైపు ఈ హడావుడి కొనసాగుతుండగా, బిజినెస్ క్లాస్‌లో కలకలం రేగింది. అందులో కూర్చున్న ప్రయాణికులు భయంతో కేకలు వేస్తున్నారు. ఏం జరిగిందని సిబ్బంది వెళ్లి చూడగా, అక్కడ పాము కనిపించిందని చెప్పారు. దీంతో విమానం అంతటా భయాందోళన నెలకొంది. అమెరికాలోని యునైటెడ్ ఎయిర్‌లైన్స్ కంపెనీ విమానంలో చోటు చేసుకుంది ఘటన. అయితే విమానం ల్యాండ్ అయ్యాక తమ సిబ్బంది వెళ్లి పామును పట్టుకున్నారని, ఆ తర్వాతే ప్రయాణికులను కిందకి దించామని, అందరూ క్షేమంగా ఉన్నారని ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. అనంతరం విమానంలో క్షుణ్ణంగా తనిఖీ చేశామని అధికారులు వెల్లడించారు. యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ఫ్లోరిడా రాష్ట్రంలోని తంపా నగరం నుంచి న్యూజెర్సీకి బయలుదేరింది. బిజినెస్ క్లాస్‌లో కూర్చున్న ఓ ప్రయాణికుడికి చిన్న పాము కనిపించడంతో భయంతో కేకలు వేశాడు. దీంతో విమానంలో గందరగోళం నెలకొంది. దీనిపై ఎయిర్‌పోర్టు అధికారులకు సమాచారమిచ్చిన పైలట్, విమానాన్ని జాగ్రత్తగా ల్యాండ్ చేశారు. ఇక అప్పటికే ఎయిర్‌పోర్టులో సిద్ధంగా ఉన్న జూ సిబ్బంది విమానంలోకి వెళ్లి పామును పట్టుకున్నారు.

# పరిస్థితులు డిమాండ్‌చేస్తే నితీష్‌కుమార్ బిజెపితో మళ్లీ టైఅప్

## వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ అంచనా



**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌పై సంచలన వ్యాఖ్యలుచేసారు. బిజెపితో నితీష్ ఇప్పటికీ టచ్‌లోనే ఉన్నారని, పరిస్థితులు డిమాండ్‌చేస్తే మళ్లీ బిజెపితో టైఅప్ పెట్టుకోవచ్చని వెల్లడించారు. అయితే కిశోర్ వ్యాఖ్యలను జెడియు మాత్రం ఖండించింది. నేతల్లో సందేహాలు రేకెత్తించేందుకే ప్రశాంత్‌కిశోర్ మైండ్‌గేమ్‌ప్రారంభించారని ఆరోపించారు. బీహార్‌లో కిశోర్ పాదయాత్రనునిర్వహిస్తునన సంగతి తెలిసిందే. క్రియాశీల రాజకీయాల్లో పాల్గొనేందుకు ప్రశాంత్‌కిశోర్ బీహార్‌మొత్తం పాదయాత్ర నిర్వహిస్తున్నారు. నితీష్‌కుమార్ ఇప్పటికీ బిజెపితో సమాచార వ్యవస్థ నడుపుతూనే ఉన్నారని, జెడియు ఎంపి రాజ్యసభ డిప్యూటి ఛైర్‌పర్సన్ హరివంశ్‌తో కీలక టచ్‌లో ఉన్నారని ఆయన అన్నారు. అయితే జెడియు నేతలు మాత్రం నితీష్ ఇకపై ఎన్నటికీ బిజెపితో చేతులు కలపరని స్పష్టంచేసారు. బిజెపికి వ్యతిరేకంగా నితీష్‌కుమార్ ఒక జాతీయ కూటమిని నిర్మిస్తున్నారన్న అపోహల్లో ప్రజలున్నారని అయితే వాస్తవానికి బీహార్‌సిఎం ఇప్పటికీ బిజెపితో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారని అన్నారు. తమ ముఖ్యమంత్రి ఇప్పటికే స్పష్టంగాచెప్పారని, మరోసారి బిజెపితో చేతులు కలిపేదిలేనేలేదని తెగేసి చెప్పారని జెడియు ప్రతినిధి కెసి త్యాగి అన్నారు. నితీస్‌కుమార్‌క్రియాశీలరాజకీయాల్లో 50 ఏళ్లుగా ఉన్నారని, ప్రశాంత్‌కిశోర్ కేవలం ఆరునెలలు క్రితమే రాజకీయాల్లోకి వచ్చారని ఆయన ఇలాంటి తప్పుదోవ పట్టించేప్రకటనలు, వ్యాఖ్యలుచేయడం కేవలం నేతల్లో అపోహలు సృష్టించడానికేనని అన్నారు. అక్టోబరు 2వ తేదీనుంచి కిశోర్ రాష్ట్రంలో పాదయాత్రను ప్రారంభించారు. పశ్చిమచంపారన్‌లో ఉన్న గాంధీ ఆశ్రమ్‌నుంచి ఆయన యాత్రనుప్రారంభించారు. వచ్చే 12 పదిహేనుమాసాల్లో బీహార్‌మొత్తం పాదయాత్రతో చుట్టివస్తానని ఆయన చెప్పారు.

# అధ్యక్షునికి సంపూర్ణసహకారం అందిస్తా: ఖర్గే ప్రత్యర్థి శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లిఖార్జున్‌ఖర్గేను అభినందించిన ప్రత్యర్థి ప్రస్తుత ఎంపి శశిథరూర్ కాంగ్రెస్ ఫార్టీ సంస్థాగత పునరుద్ధరణ నేటినుంచే ప్రారంభం అయిందన ఇభావిస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త పార్టీ అధ్యక్షుడు అందరికంటే సీని యర్, ఎంతో అనుభ వజ్ఞులని, నాయకత్వ లక్షణాలు పుష్క లంగ ఆఉన్నాయ ని, అపారమైన అనుభవశాలి అని పేర్కొన్నారు. ఖర్గే నాయకత్వంలో మేం అంతా కూడా సమిష్టిగా పనిచేసి పార్టీని కొత్తశిఖరాలకు చేరుస్తామని అన్నారు. సుదీర్ఘకాలం పాటు పార్టీ అధ్యక్షురాలిగా పనిచేసిన సోనియా గాంధీకి కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాహుల్‌గాంధీలకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# యుపిలో నిర్భయ తరహా ఘటన

**లక్నో, అక్టోబరు 19:** ఉత్తరప్రదేశ్‌లో నిర్భయ తరహా సామూహిక అత్యాచారం జరిగింది. 38యేళ్ల మహిళపై ఘజియాబాద్‌లో సామూహిక అత్యాచారం కలకలం రేపింది. ఈ ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఢిల్లీ మహిళా కమిషన్ ఘజియాబాద్ పోలీసులకు నోటీసులు జారీచేసింది. ఎఫ్‌ఐఆర్ కాపీతో పాటు అరెస్టు చేసిన నిందితుల వివరాలను ఈ నెల 21లోగా సమర్పించాలని ఆదేశించింది. మహిళను కిడ్నాప్ చేసిన నిందితులు రెండు రోజులుగా గ్యాంగ్ రేప్ చేసినట్లు, రక్తపు మడుగులో మహిళ దొరికినట్లు ఢిల్లీ మహిళా కమిషన్ తెలిపింది. ప్రైవేట్ పార్టులలో రాడ్డులతో గాయపర్చారని కమిషన్ పేర్కొంది. పరిచయస్తులే మహిళను రేప్ చేసినట్లు, నిందితులలో ఇద్దరితో మహిళకు భూతగదాలు ఉన్నాయని ఘజియాబాద్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నిపున్ అగర్వాల్ తెలిపారు. ఢిల్లీకి చెందిన బాధితురాలు నంద్ గ్రామ్‌లో ఉంటున్న తన సోదరుని దగ్గరికి వచ్చినట్లు ఆయన తెలిపారు. నంద్ గ్రామ్ ఆశ్రమం వద్ద మహిళ పడి ఉన్నట్లు సమాచారం రావడంతో హాస్పిటల్‌లో చేర్చినట్లు ఎస్పీ తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1940, నలుగురు మృతి
# దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,34,376

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1940 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,34,376కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,79,485 మంది కోలుకోగా 25,968మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,923కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,28,258కి చేరగా,79,77,096మంది వరకు కోలుకున్నారు.1,48,374మంది ప్రాణాలు కోల్పోయారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్
నిట్ నం.96/2022-23/ఎస్ఇ/గిస/డిబి, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేదీ:14.10.2022.
తూర్పుగోదావరి జిల్లా (ఇప్పుడు అల్లూరి సీతారామరాజు జిల్లా), కూనవరం మండలం టేకులోడ్డి రోడ్‌కు సి.డి.వర్క్ నిర్మాణ పని. అంచనా విలువ: రూ.50.00 లక్షలు. టెండరు షెడ్యూలు ప్రారంభ తేదీ: 25.10.2022 సా.4 గం.ల తరువాత. తదుపరి వివరములకు www.apeprocurement.gov.in ఇ-మార్కెట్ నందు చూడగలరు. ఫోన్ నెం. 0891-2783210.
సం/-. పర్యవేక్షక ఇంజనీరు, గిరిజన సంక్షేమము, విశాఖపట్టణం.
DIPR.No.6360/CL/Advt/1/1/2022-23 తేదీ: 19.10.2022

# అందరికీ నచ్చే పవర్‌ఫుల్ ఎంటర్‌టైనర్

## -'ప్రిన్స్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనిట్

ప్రముఖ హీరో శివకార్తకేయన్ హీరోగా అనుదీప్ కెవి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ప్రిన్స్'. తెలుగు, తమిళ, భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిన చిత్రమిది.. ఈచిత్రంలో మారియా ర్యాబోషప్క హీరోయిన్‌గా నటిస్తోంది.. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్‌నారంగ్, డి.సురేష్‌బాబు, పుస్కూర్ రామ్మోహన్‌రావు కలిసి శ్రీ వెంకటేశ్వర సినిమాస్




ఎల్‌ఎల్‌పి , సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్లపై నిర్మించారు. అక్టోబర్ 21న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. పాన్‌ఇండియా స్టార్ హీరో విజయ్ దేవరకొండ, స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. శివకార్తికేయన్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని గొప్పగా నిర్మించి దీపావళికి విడుదల చేస్తున్నామని తెలిపారు.. ప్రేక్షకులకు మంచి వినోదం అందిస్తుందని అన్నారు.. నిర్మాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. దర్శకుడు తన స్టయిల్‌లో ప్రిన్స్ అందిరికీ నచ్చేలా తీర్చిదిద్దారని అన్నారు.. బ్రిటీష్ అమ్మాయితో ప్రేమలో పడటం ఈసినిమా లైన్ అన్నారు. దీన్ని అనుదీప్ హిలేరియస్‌గా ప్రజెంట్ చేశారని అన్నారు.. అక్టోబర్ 21న థియేటర్లలో నవ్వులు కురిపించబోతోందని పేర్కొన్నారు.. ప్రేక్షకులను ఈచిత్రం ఎంటర్‌టైన్ చేస్తుందన్నారు. మంచి టీంతో కలిసి పనిచేయటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, ఈ వేడుకలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రంలో ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.. శివకార్తికేయన్ జర్నీ తనకు చాలా బాగా నచ్చిందన్నారు.. కార్యక్రమంలో ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి వీడియో సందేశం పంపారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు హరీష్‌శంకర్, అనుదీప్, మారియా ర్యాబోషప్క, తమన్, మనోజ్ పరమహంస, ప్రేమ్‌జీ, సత్యరాజ్, రామ జోగయ్యశాస్త్రి, జాన్వి తదితరులు మాట్లాడారు.

# బర్త్‌డేకు డబుల్ ట్రీట్!

పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ తాజాగా మూడు సినిమాలు చేస్తున్నారు. వీటిలో ముందుగా మైథలాజికల్ మూవీ 'ఆదిపురుష్' వచ్చేఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దర్శకుడు ప్రశాంత్ నీల్



తెరకెక్కిస్తున్న 'సలార్' మూవీ సెప్టెంబర్ 28న విడుదల కాబోతోంది. మరొక సైన్స్‌ఫిక్షన్ జానర్ మూవీ ప్రాజెక్టు కె 2024 ప్రథమార్థంలో విడుదల అవుతుంది.. కాగా ప్రస్తుతం మూడు చిత్రాల షూటింగ్‌లతో ఆయన బిజీగా ఉన్నారు.. ఈనెల 23న ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా ఆయన చేస్తున్న ప్రాజెక్టుల నుంచి సర్‌ప్రైజ్‌లు ఉంటాయని అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

# కర్నూలు కొండారెడ్డి బురుజు వేదికగా టైటిల్ లాంచ్

'నటసింహ' నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ మలినేని గోపీ చంద్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'ఎన్‌బికె 107' టైటిల్ లాంచ్ ఈనెల 21న జరగనున్న సంగతి తెలిసిందే.. ఈ వేడుక వేదికగా కర్నూలు కొండారెడ్డి బురుజును ఎంపిక చేశారు.. బాలీవుడ్‌లో తొలి సారిగా కొండా రెడ్డి బురుజు వేదికగా జరుపు కుంటున్న చిత్రం కావటం విశేషం... అక్టోబర్ 21న రాత్రి 8.15 గంటలకు టైటిల్ లాంచ్ ముహూర్తంగా ఖరారు చేశారు.. కాగా ఈచిత్రం శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇంకా దునియా విజయ్, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. బాలకృష్ణ, గోపీచంద్ మలినేని చిత్రాలకు బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్‌ను అందించిన థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు.






# 'సర్దార్..అన్ని రుచులున్న విందు భోజనం



హీరో కార్తి, అభిమన్యుడు చిత్రం ఫేం దర్శకుడు పిఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించిన చిత్రం సర్దార్.. ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మించారు. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతోంది. ఈచిత్రంలో రాశీఖన్నా, రజిషా విజయన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. దీపావళి కానుకగా అక్టోబర్ 21న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రాన్ని తెలుగులో కింగ్ నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు. ఈనేపథ్యంలో దర్శకుడు పిఎస్ మిత్రన్ మీడియాతో మాట్లాడారు. నా తొలి చిత్రం అభిమన్యుడు. డబ్బింగ్ చేస్తున్నపుడే సర్దార్ ఐడియా వచ్చింది.. నా రచయితల్లో ఒకరితో ఆలోచన పంచుకుని దాన్ని డెవలప్ చేశాం.. నిర్మాత లక్ష్మణ్‌గారికి ఈ కథ చెప్పాను.. ఆయన కార్తిగారిని కలవమన్నారు. కార్తిగారికి సర్దార్ ఐడియా బాగా నచ్చింది.. మరో ఆలోచన లేకుండా ఈసినిమా తప్పకుండా చేస్తున్నామని అన్నారు.వర్తమాన కాలంతోపాటు 1980లో నడిచే కథ ఇది.. ఇండియన్ ఇంటలి జెన్స్ ఒక స్పై ని తయారు చేయాలని ప్రయత్నిం చింది.. అయితే సైన్యంలో పని చేసే వ్యక్తిని గూడ చారిగా మార్చటం అంత సులువు కాదు. గూడచారికి నటించటం రావాలి.. మారువేషాలు వేయటం తెలి యాలి.. దీనికి బదులు ఒక రంగస్థల నటుడిని గూఢ చారిగా మార్చారు. ఇది యదార్థంగా జరిగింది.. ఈ సంఘటన సర్దార్ కథకు ఒక స్ఫూర్తి. అలాగని ఇది పూర్తిగా యదార్థ కథ కాదు.. కొన్ని యదార్థ సంఘటనల స్ఫూర్తితో చేసిన కథ ఇది.. ఇందులో కార్తి పాత్ర చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది.. ఇందులో రెండు విభిన్న పాత్రల్లో తండ్రి కొడుకులుగా కన్పింస్తారు. ఒకరి పాత్రకు మరొకరి పాత్రకు పైవిధ్యంగా ఉంటుంది. గూఢచారి పాత్ర ఎలాంటి గుర్తింపును కోరుకోదు. తన ఉనికి గురించి బయట ప్రపంచానికి తెలియదు.. మరో పాత్ర ప్రతి చిన్న దానికి పబ్లిసిటీని కోరుకుంటుంది.. ఈ పాత్రలు రెండూ తెరపై చూడటానికి చాలా ఆసక్తికరంగా ఉంటాయి.. నేను ఇప్పటి వరకు పనిచేసిన నటుల్లో కార్తి ది బెస్ట్ . తన పాత్ర పట్ల చాలా అంకిత భావంతో పనిచేస్తారు. సినిమాకు ఉపయోగపడే చాలా ఆలోచనలను పంచుకుంటారు. ఆయన తాజా చిత్రం పిఎస్1 ఘన విజయం సాధించింది.. సర్దార్ ఈ విజయాన్ని కొనసాగిస్తుందని నమ్ముతున్నాను.. సర్దార్ చిత్రం అన్ని రుచులు గల ఫుల్ మీల్స్ లాంటి సినిమా.. లవ్, కామెడీ, యాక్షన్ బలమైన ఎమోషన్, సోషల్ కాన్సెప్ట్ ఉన్న సినిమా ఇది.. అన్నివర్గాల ప్రేక్షకులను అలరిస్తుంది.. రాశీఖన్నా, రజిషా విజయన్ పాత్రలు కథలో చాలా కీలకంగా ఉంటా యి. వారి పాత్రలను అద్భుతంగా చేశారు.. అలాగే ఈచిత్రంలో లైలా పాత్ర కూడ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. దీపావళికి వస్తున్న అన్ని సినిమాలు బ్లాక్‌బస్టర్స్ కావాలని కోరుకుంటున్నాను.. అన్నపూర్ణ స్టూడి యోస్ నా ఫేవరేట్ ప్రొడక్షన్ హౌస్.. నాగార్జునగారి అతిథ్యం అద్భుతంగా ఉంటుంది.. ఆయకు కార్తికి మంచి అనుబంధం ఉంది.. వారిద్దరూ కలిసి ఊపిరి లాంటి సినిమా చేశారు.. అన్నపూర్ణ స్టూడియోస్ సర్దార్‌ను తెలుగులో విడుదల చేయటం గొప్పగా, ఆనందంగా ఉంది.. కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టుల విషయానికొస్తే. అఖిల్‌తో ఒక సినిమా చేసే ఆలోచన ఎప్పటి నుంచో ఉంది.. అయితే ప్రస్తుతం నా దృష్టి అంతా సర్దార్ విడుదలపైనే ఉంది.




# 'తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు'



హోంబలే ఫిలింస్ పతాకంపై విజయ్ కిరగందూర్ నిర్మించిన తాజా చిత్రం 'కాంతార'. రిషబ్ శెట్టి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించారు. ఈచిత్రం కన్నడ వెర్షన్‌లో సెప్టెంబర్ 30న విడుదలై సంచలనం సృష్టించింది. తాజాగా తెలుగు, మలయాళ, హిందీ భాషల్లో ఈనెల 15న విడుదలైంది.. భారీ కలెక్షన్లు రాబడుతోంది.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగులోరిలీజ్ చేశారు. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది. అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు. త్వరలో రిషబ్‌శెట్టి మా బ్యానర్‌లో సినిమా చేయటానికి ఒప్పుకున్నందుకు చాలా ఆనందంగా ఉందనాన్రు. కార్యక్రమంలో చిత్ర హీరో, దర్శకుడు రిషబ్‌శెట్టి, రామారావు, ప్రమోద్‌శెట్టి, హీరోయిన్ సప్తమి గౌడ, లిరిక్ రైటర్ రాంబాబు గోశాల తదితరులు మాట్లాడారు.

# జపాన్ ఫుడ్‌తో చెర్రీ దంపతులు ఎంజాయ్



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, ఆయన సతీమణి ప్రస్తుతం జపాన్ టూర్‌లో ఉన్న సంగతి విదితమే..ఇదిలా ఉండగా రామ్‌చరణ్, ఎన్టీఆర్ కలిసి నటించిన భారీ పాన్‌ఇండియా మూవీ ఆర్‌ఆర్‌ఆర్ విడుదలై ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ.1150 కోట్ల కలెక్షన్లు రాబట్టుకుందని మేకర్స్ వెల్లడించారు కూడ.. కాగా ఈచిత్రంపై హాలీవుడ్‌కు చెందిన అనేకమంది సాంకేతిక నిపుణులు, నటులు పొగడ్తలతో ముంచెత్తారు. దర్శకుడు రాజమౌళి ప్రతిభకు గ్లోబల్‌గా భారీ రీచ్ వచ్చింది. కాగా అక్టోబర్ 21న ఆర్‌ఆర్‌ఆర్ మూవీ జపాన్‌లో విడుదల కానుంది.. ప్రమోషన్స్ నిమిత్తం రామ్‌చరణ్ ఆయన సతీమణి ఉపాసన, ఎన్టీఆర్, రాజమౌళి జపాన్‌కు చేరుకున్నారు. భార్య ఉపాసనతో రామ్‌చరణ్ అక్కడి స్థానిక స్నేహితులతో కలిసి హోటల్‌లో ఫుడ్ తింటూ హ్యాపీ గా ఎంజాయ్ చేశారు.



# హైదరాబాద్ బిర్యానీ రుచి చూశా...

టాలీవుడ్ హీరో విష్ణు మంచు, సన్నీలి యోన్, పాయల్ రాజ్‌పుత్ హీరోహీరో యిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం 'జిన్నా'.. డైనమిక్ డైరెక్టర్ ఈషాన్ సూర్య దర్శకత్వం వహిస్తున్నారు.. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫిల్మ్‌ఫ్యాక్టరీ బ్యానర్లపై ఈచిత్రం కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..ప్రముఖ రచయిత కోన వెంకట్ కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ , హిందీ భాషల్లో ఈచిత్రం ఈనెల 21న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా స్టార్‌హీరోయిన్ సన్నీ లియోన్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే..

తెలుగులోపూర్తిస్థాయిలో నటిస్తున్న నా తొలిచిత్రమిది... లాక్‌డౌన్‌లో నాకీ కథ చెప్పారు.. మోహన్‌బాబుగారి ప్రొడక్షన్ హౌస్‌లో మంచు విష్ణుతో తొలిసారిగా నటిస్తున్న సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ ఇది.. ఇలాంటి కథలు అంటే నాకు చాలా ఇష్టం.. అందుకే ఈ కథ నచ్చి సినిమా చేస్తున్నాను.. ఇందులో రేణుక అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను.. డెఫ్ అండ్ డమ్ పాత్రలో చాలా ఛాలెంజింగ్‌గా అన్పిస్తుంది.. ఈసినిమాలో మంచి స్టార్ క్యాస్ట్‌తో పాటు చాలా డిఫరెంట్ క్యారెక్టర్లు ఉంటాయి.. మేం కొన్నిఫన్నీ , ప్రాంక్ వీడియోస్ చేశాం.. అవని సన్నీ రీల్స్, విష్ణు, ఆయన టీంతో నేను విడుదల చేసిన రీల్స్‌కు సోషల్‌మీడియాలో మంచి స్పందన వచ్చింది.. విష్ణు చాలా ఎనర్జిటిక్ పర్సన్. తనతో వర్క్‌చేయటం చాలా కంఫర్ట్‌గా ఉంది. పాయల్ రాజ్‌పుత్‌తో యాక్ట్ చేయటం చాలా సంతోషంగా ఉంది. హైదరాబాద్ బిర్యానీ రుచి చూశాను.. చాలా బాగుంది.. ఇక్కడి ప్రేక్షకులు చక్కటి అభిమానం చూపుతారు.. అలాగే నాకు హైదరాబాద్, కొచ్చి, చెన్నై ఇలా దక్షిణాది ఫిల్మ్ ఇండస్ట్రీతో చాలా క్లోజ్‌నెస్ ఉంది.. ఇక్కడ నాకు విష్ణు ఫ్యామిలీ చక్కటి హాస్పిటాలిటీ కల్పించింది.. దర్శకుడు సూర్య చక్కటి ట్రాన్స్‌లేట్ చేసుకుని తనకు ఏది కావాలో అది నా నుంచిచక్కటి నటనను రాబట్టుకున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ సినిమాలు చేసినా, ప్రతి టీం డిఫరెంట్ వేలో వర్క్‌చేస్తారు.. ప్రస్తుతం నా వద్ద నాలుగు ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయి.. అవన్నీకూడ ఒకదానికొకటి డిఫరెంట్‌గా ఉండే ప్రాజెక్టులు. చాలా క్యూరియాసిటీ ఉంది. అలాగే డి గ్లామర్ రోల్‌లో అనురాగ్ కశ్యప్‌తో హిందీలో ప్రస్తుతం ఒక సినిమా చేస్తున్నాను.. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న 'జిన్నా' ప్రేక్షకులందరికీ కచ్చితంగా నచ్చుతుందని భావిస్తున్నాను.

# ఓటిటి రిలీజ్ డేట్

బాలీవుడ్ స్టార్ జోడీ రణబీర్ కపూర్, ఆలియా భట్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం బ్రహ్మాస్త్ర.. ఆయాన్ ముఖర్జీ తెరకెక్కించారు.. భారీ విజువల్ వండర్‌గా ఈచిత్రం ఇండియన్



సినిమా నుంచి ఒక బెస్ట్ విజువల్స్ కలిగిన సినిమాగా పాన్‌ఇండియా స్థాయిలో రిలీజై భారీ వసూళ్లు రాబట్టిన విషయం తెలిసిందే. ఇపుడు ఓటిటిలో రాబోతోంది.. ఈచిత్రాన్ని ప్రముఖ ఓటిటి హాట్‌స్టార్ భారీఎత్తున కొను గోలు చేసిన సంగతి విదితమే.. ఈచిత్రం నవంబర్ 4నుంచి స్ట్రీమింగ్‌కు రాబోతున్నట్టు సమాచారం. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# అందరినీ మెప్పించేలా 'ఓరి దేవుడా'



విశ్వక్‌సేన్, మిథిలా పాల్కర్, ఆశాభట్ హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓరి దేవుడా'.. పివిపి బ్యానర్‌పై ఈచిత్రాన్ని ప్రసాద్ వి.పొట్లూరి నిర్మించారు. అశ్వేమారి ముత్తు దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ హీరో వెంకటేష్ ఈచిత్రంలో దేవుడు పాత్రలో అలరించనున్నారు. ఈసినిమాను దీపావళికానుకగా ఈనెల 21న విడుదలచేస్తున్నారు.. ఈ నేపథ్యంలో నాయికలు మిథిలా పాల్కర్, ఆశాభట్ తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈసినిమాలో పాత్రలు ఎలా ఉంటాయో తెలిపారు. మాటల్లో కంటే వెండితెరపై చూస్తూనే థ్రిల్లింగ్‌గా ఉంటుందన్నారు. ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే చక్కటి రొమాంటిక్ కామెడీ మూవీ అన్నారు. విశ్వక్‌సేన్ అద్భుతంగా నటించాడని, మంచి కోస్టార్ అని అన్నారు. ఆయనతో నటించటం చాలా కంఫర్ట్‌బుల్‌గా ఉందని తెలిపారు.. ఇక దేవుడు పాత్రలో వెంకటేష్‌గారు నటించారని, కథకు, ఆయనకున్న సంబంధం ఏంటనేది చాలా ఆసక్తికరంగా ఉంటుందన్నారు. చిన్ననాటి స్నేహితురాలే భార్యగా వస్తే ఓయువకుడి జీవితంలో ఏం జరిగింది అనే విషయాన్ని దర్శకుడు అశ్వత్ అత్యద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించారిన అన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించేలా ఈచిత్రం ఉంటుందని అన్నారు.

# స్కూల్లో మైదాబాల్ అనేవారు..



ఐశ్వర్యమీనన్.. సిద్ధార్థ్ అమలాపాల్ జోడీగా నటించిన 'లవ్ ఫెయిల్యూర్' చిత్రంలో నటిగా కెరీర్‌ను స్టార్ట్ చేసింది.. ఆ తర్వాత తమిళ మూవీ 'ఆపిల్ పెన్నె'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.. ఆపై వీర, తమిళ పదం2 చిత్రాల్లో నటించిన మంచి గుర్తింపు పొం దింది. ప్రస్తుతం నిఖిల్‌తో కలిసి 'స్పై' చిత్రంలో నటిస్తోంది. ఈచిత్రంల యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం స్పై మూవీ ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా కావటం విశేషం.. కాగా అయిదు భాషల్లో ఈచిత్రం రూపొందనుంటం మరో విశేషం. ఈచిత్రంతో తెలుగులో చాలా హోప్స్ పెట్టుకుందని తెలిసింది.. ఇదిలా ఉంటే అమ్మడు వెబ్‌సిరీస్‌ల్లో కూడ అరంగేట్రం చేసింది. అరుణ్ విజయ్ వాణీ భోజన్‌తో కలిసి తమిళ్ రాక్స్ అనే వెబ్ సిరీస్‌లో నటించి మంచి పేరు తెచ్చు కుంది. మరోవైపు సోషల్ మీడియాలో అమ్మడు కాస్త రచ్చచేస్తూనే ఉంటోంది.. తాజాగా సోషల్‌మీడియా వేదికగా బాక్సింగ్‌న గ్లౌవ్స్‌ను ధరించి వర్కవుట్లు చేస్తున్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది.. అంతేకాదు వీటికి ఆసక్తికరమైన వ్యాఖ్యలుకూడ జతచేసింది. వ్యక్తిగత విషయాలను ప్రస్తావించింది.. చిన్నపుడు లావుగా ఉండటం వల్ల స్కూల్‌లో అందరూ మైదాబాల్ అని పిలిచేవారని అది తనను చాలా బాధించిందని పేర్కొంది. దీంతో ఫిట్నెస్‌పై ప్రత్యే శ్రద్ధపెట్టానని పేర్కొంది. ప్రస్తుతం తాజా ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

vaartha.com

20-10Pg7exHMNWJQE:Layout 1 10/20/22 12:17 AM Page 1



# కలిసి పనిచేస్తేనే 175 సీట్లు సాధిస్తాం

## కార్యకర్తలతో సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు మనపట్ల నమ్మకంతో ఉన్నారు.మీరు,నేను కలిసి పనిచేస్తే స్టేట్‌లోని 175 అసెంబ్లీ సీట్లు గెలుచుకుంటామని ఏపీ సీఎం,వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు..బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ కార్యకర్తలతో సీఎం జగన్ బుధవారం ప్రత్యేకంగా బేటీ అయ్యారు.సమావేశ ప్రాంగణంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు.అద్దంకి నియోజకవర్గంలో పార్టీ పరిస్దితులను కార్యకర్తలనుంచి ఆరా తీసారు.నియోజకవర్గంలో టీడీపీ పూర్త వ్యతిరేకత ఉంది.అక్కడ మనకు అనుకూల పరిస్దితులున్నారు.డీబీటీ ద్వారా ప్రతి ఇంటికి మేలు చేసామన్నారు.రూ.1081కోట్లుతో అభివృద్ధి చేసాం.93.124 కుటుంబాలకు మేలు చేసామన్నారు.6,382 మందిరి ఇళ్ళు,9,368 మంది పట్టాలు ఇచ్చామన్నారు.47,123 కుటుంబాలకు బియ్యం కార్డులు అద్దంకి నుంచి వచ్చిన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.నియోజకవర్గాల వారిగా ముఖ్యమైన కార్యకర్తలను కలుసుకోవాలన్నదు ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు.గడప,గడపకు కార్యక్రమాన్ని ప్రతి అసెంబ్లీ చేపడుతున్నామన్నారు. ఎమ్మెల్యేలు,మంత్రులు తమ సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాలో గడప,గడప కార్యక్రమంలో క్రీయాశీలకంగా పాల్గొంటున్నారన్నారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని రీతిలో మనం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ప్రతి పేదవాడికి ఆర్థికంగా నిలబడే శక్తిని ఇస్తున్నామన్నారు.వీటిని ప్రజలకు వివరించడం మన బాధ్యత అన్నారు.అర్హత ఉన్నా లబ్ది చేకూరని వారికి సంక్షేమాన్ని అందించడంతో పాటుగా, ప్రజల అవసరతలు తెలుసుకోవడం ముఖ్యమన్నారు.అందుకే ప్రజల ఇంటి ముంగిటికి వెళ్తున్నామన్నారు.వారికి మేలు జరిగిందా.లేదా విచారిస్తున్నామన్నారు.వారి ఆశీస్సులు తీసుకుంటున్నామన్నారు.ప్రతి సచివాలయానికి ప్రాధాన్యతా పనుల కోసం కేటాయిస్తున్నామన్నారు.

ఫలానా పరి చేయడం ద్వారా చేపడతామన్నారు. గ్రామంలో రెండు రోజుల పాటు కచ్చితంగా ఎంఎల్ఎ గడప,గడపకు కార్యక్రమం చేపడుతున్నారు. కనీసం 8గంటలు పాటు సమయం గడుపుతున్నారన్నారు.

సీఎంగా నేను ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండలేక పోవచ్చునన్నారు.అది సాధ్యం కాదు కుడా అన్నారు.కాకపోతే ప్రతి ఎమ్మెల్యే కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో రెండు రోజుల పాటు ఎంఎల్ఏలు రోజుకు 8గంటలు గడిపి వారి సాదక బాధలు తెలుసుకోవాలన్నారు.ఈ విషయంలో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలన్నారు.ప్రతి గ్రామంగా తీసుకుని అక్కడ జరిగిన 87 నుంచి 90శాతం పనులకు తోడు 100కి నూరుశాతం పనులు జరిగే విధంగా కార్యకర్తలు ప్రయత్నించాలన్నారు.

# వివేకా హత్యకేసు విచారణ వేరే రాష్ట్రానికి బదిలీ!

## సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తన తండ్రి హత్య కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలన్న వివేకానంద రెడ్డి కుమార్తె సునీతా రెడ్డి పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు ఇందుకు ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను శుక్రవారం వెలువరిస్తామని సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం బుధవారం పేర్కొంది. కాగా వివేకానంద రెడ్డి హత్య కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేసేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని సిబిఐ వెల్లడించడం కోసమెరుపు. కాగా వివేకా హత్య కేసు విచారణ ఢిల్లీ లేదా కర్నాటకు బదిలీ అయ్యే అవకాశాలున్నాయి. ఉమ్మడి ఎపి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ ఎపి నుంచి కాకుండా మరో రాష్ట్రానికి బదిలీ చేయాలన్న సునితా రెడ్డి డిమాండ్ ఎట్టకేలకు నెరవేరింది. తన తండ్రి హత్య కేసు విచారణ సిబిఐ నిర్వహిస్తున్నా ఎపిలో భిన్నమైన పరిస్థితులు వున్నాయని, సాక్షులను బె దిరిస్తున్నారని సునితా రెడ్డి వాదిస్తుండడం తెలిసిందే. ఈ కేసును విచారిస్తున్న ఎపి సిబిఐ అధికారులకు కూడా అక్కడ బెదిరింపులు వస్తుండడంతో పాటు మొదట ఈ కేసును విచారించిన ఎపి పోలీసులు నిందితులతో కుమ్మక్కయ్యారని ఆమె ఆరోపించడం విదితమే. ఏకంగా సిబిఐ అధికారులపైనే నిందితులు కేసులు బనాయించడం, ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న ఎపికి చెందిన ఓ అధికారికి పదోన్నతి లభించడంపైనా ఆమె అభ్యంతరం తెలిపింది. తన తండ్రి హత్య కేసు విచారణ మూడేళ్లుగా ఎలాంటి ముందడుగు వేయలేక పో యిందని ఆమె చెప్పారు. ఈ విషయాలను పొందుపరుస్తూ సునితా రెడ్డి కొన్ని రోజుల క్రితం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దీనిని ధర్మాసనం మంగళవారం విచారించింది. ఇదే సమయంలో సునితారెడ్డి వాదనలను సిబిఐ సమర్థించడంతో పాటు వివేకా హత్య కేసు విచారణలో ఎపి పోలీసులు సహకరించడం లేదని చెప్పడం విశేషం. ఈ నేపథ్యంలోనే తన తండ్రి హత్య కేసు విచారణను మరో రాష్ట్రానికి బ దిలీ చేయాలని సునితా రెడ్డి సుప్రీం కోర్టును కోరగా అందుకు ధర్మాసనం బుధవారం ఆమోదం తెలిపింది. వివేకా హత్య కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేసేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని సిబిఐ కూడా చెప్పడం గమనార్హం. అయితే తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బదిలీ చేయవద్దని, కర్నాటకు బదిలీ చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని సిబిఐ పేర్కొంది. కాగా ఈ కేసులో సిబిఐ విచారణపైనా సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఆరు నెలల్లో విచారణ పూర్తి చేస్తామని మొదట చెప్పగా ఇప్పుడు మూడేళ్లయినా ఎందుకు పూర్తి చేయలేదని పేర్కొంది. దీనికి సిబిఐ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ తమకు ఎపి పోలీసులు సహకరించలేదని, అందుకే విచారణ ఆలస్యం అయ్యిం దని వారు తెలిపారు. కాగా ఇదే కేసులో నిందితులు శివశంకర్ రెడ్డి, ఉమాశంకర్ రెడ్డిల తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ సునితా రెడ్డి, సిబిఐ చెబు తున్నట్లు తాము సాక్షులను బెదిరించడం లేదని తెలిపారు. ఈ కేసు విచారణ త్వరగా జరగాలనే తాము కోరుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ కేసులో అందరి వాదన లు విన్న తరువాత వివేకా హత్య కేసును ఎపి నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేసేందుకు సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం అంగీకారం తెలిపింది.

## 9, 10 తరగతుల విద్యార్థులకు 11 పేపర్లతో ఎస్ఏ-1

### రివైజ్డ్ షెడ్యూల్ జారీ చేసిన పాఠశాల విద్య డైరక్టర్

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 9, 10 తరగతుల విద్యా ర్థులకు నవంబర్ 1 నుంచి జరగాల్సి న సమ్మేటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-1 పరీక్షలను 11 పేపర్లకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన రివైజ్డ్ షెడ్యూల్‌ను బుధవారం పాఠశాల విద్య డైరక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఎస్ఏ-1కు సంబంధించి 6 పేపర్లతోనే పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించారు. అయితే పాఠశాల విద్య డైరక్టర్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఏ-1 పరీక్షలను 6 పేపర్లకే నిర్వహించాలని సూచించారు. కానీ అప్పటికే చాలా జిల్లాల్లో డీఈవోలు 11 పేపర్లకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను రూపొం దించుకోవడం కొన్ని జిల్లాల్లో ప్రశ్నాపత్రాల ముద్రకు ఆర్డర్ ఇచ్చారు.

దీంతో తిరిగి 6 పేపర్లకు పరీక్షలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవడా నికి సమయం పడుతుంది కాబట్టి ఎస్ఏ-1 పరీక్షలను 11 పేపర్లతో నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వాలని డీఈవోలు పాఠశాల విద్య డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా అందుకు పాఠశాల విద్య డైరక్టర్ రివైజ్డ్ షెడ్యూల్‌ను జారీ చేశారు. నవంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఏ-1 పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి 12.45 గంటల వరకు పేపర్-1ను.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పేపర్-2ను నిర్వహిం చాలని సూచిస్తూ ఉత్తర్వులిచ్చారు.

## టిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలపై హెచ్ఆర్‌సిలో ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో బిసి పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ ఫిర్యాదు చేశారు. తమ నియోజకవర్గాల్లో అభి వృద్ధి కార్యక్రమాలను వదిలేసి మునుగోడు నియోజకవర్గంలో తిష్ట వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజలకు కడుతున్న పన్నులతో జీతాలు తీసుకుం టున్న ప్రజాప్రతినిధులు తమనియోజకవర్గాల్లో సమస్యలను ఏమాత్రం పట్టిం చుకోవడంలేదన్నారు. ప్రజల హక్కులను కాలరాస్తున్న మంత్రులు, ఎమ్మె ల్యేలు తమపదవుల్లో కొనసాగేఅర్హతలేదని, వెంటనే వారిని బర్తరఫ్ చేయాలని కోరారు.ఇదేవిషయంపై గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

# జనసేనతో భారతీయ జనతాపార్టీ పొత్తు కొనసాగుతుంది :

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు



**విజయవాడ, అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేనతో భారతీయ జనతా పార్టీ పొత్తు కొనసాగుతుందని ఏపీ బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు స్పష్టం చేసారు. తమ పార్టీ అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం పార్టీలకు సమదూరంలో ఉంటామని వివరించారు. ఓ ప్రముఖ పార్టీ నాయకున్ని ఆయా ప్రత్యేక పరిస్దితుల్లో ఇతర రాజకీయ పార్టీల నాయకులు కలుస్తారన్నారు.పవన్ కల్యాణ్‌ను టీడీపీ అధినేత చంద్రబాబు కలుసుకోవడం అటువంటిదేనన్నారు.రాష్ట్రంలో ప్రజా స్వామ్య పరిరక్షణకు వివిధ కలిసి ఉద్యమించాలనే ఆలోచన ఎప్పటి నుంచో ఉందన్నారు.విజయవాడ నోవాటెల్ హోటల్‌లో బస చేసిన పవన్ కల్యాణ్‌ను టీడీపీ అధినేత,రాష్ట్ర అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు నాయుడు నిన్న కలుసుకున్నారు.విశాఖ పరిణామాల అనంతరం ఆయన చేపడుతున్న కార్యక్రమాలపై సంఘీభావం వ్యక్తం చేసారు.అనంతరం పవన్ కల్యాణ్,చంద్రబాబులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అప్రజాస్వామిక వ్యవహరిస్తోందని ఆరోపించారు.ఈ పరిస్దితుల నడుమ ఇరు పార్టీలు ప్రజాస్వామ్యం.రాజ్యాంగం రక్షణ కోసం కలిసి ఉద్యమిస్తామని,ఇందుకు ఇతర రాజకీయ పార్టీల సహకారం తీసుకుంటామని వెల్లడించారు.పవన్ కల్యాణ్ తమ పార్టీ కార్యకర్తల సమావేశంలో తాము బిజెపితో పొత్తు కలిగి వున్నా,సరైన రీతిలో కలసిముందుకు సాగలేక పోతున్నామని వ్యాఖ్యానించారు.తమను రూట్ మ్యాప్ బిజపి రూట్ మ్యాప్ అడిగిందన్నారు.ఆ పార్టీ అన్న,ప్రధాని అన్న గౌరవం ఉన్నా ఊడిగం చేయలేమన్నారు.అంతే కాకుండా అధికారపార్టీ నేతలను చెప్పుతో కొడతామన్నారు.అనుచిత వ్యాఖ్యానం చేసారు.ఈ నేపథ్యంలో చంద్రబాబు పవన్‌ను కలవడం,ఇద్దరు కలిసి ఉద్య మిస్తామని మీడియా ముందు వ్యాఖ్యానించారు.ఈ సందర్భంలోనే చంద్రబాబు ఇప్పుడు ఎన్నికలో కలిసి పోటీ చేయడంపై ఆలోచించాల్సి న సమయం కాదని వ్యాఖ్యానించారు.ఈ మొత్తం పరిణామాలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పార్టీ అధిష్టానానికి నివేదికను ఇచ్చారు. ఈ విషయాన్ని తెలికగా తీసుకోవాలని అధిష్టానం తనతో వ్యాఖ్యానించినట్లు సోము వీర్రాజు మీడియాకు తెలిపారు.జనసేనతో తమ పార్టీ సంబంధాలు కొనసాగుతాయని స్పష్టం చేసారు.రెండు పార్టీల మధ్య కొన్ని విషయాల్లో సారుపత్యలేని అంశం నిన్న పవన్ ప్రకటన తరువాతనే తెలిసిందన్నారు.ఈ విషయంలో మాట్లాడుకుని అన్ని అంశాలను పరిష్కరించుకుంటామన్నారు. మరో వైపు పవన్ వ్యాఖ్యలకు సోము వీర్రాజు వైఖరే కారణమని బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు.వీర్రాజు ఏ విధంగా వ్యవహరిస్తోంది అందరికి తెలుసునన్నారు.అన్ని ఏక వ్యక్తి నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. దీంతో ఆ పార్టీలో లుకలుకలు బయట పడ్డాయి.మొత్తమ్మీద పవన్‌తో సంప్రదింపులను ఆయన వ్యాఖ్యల బయటకు వచ్చిన వెంటనే బిజెపి ప్రయత్నాలు ప్రారంభించిందంటున్నారు.అందుకే చంద్రబాబుతో కలిసి మీడియాతో మాట్లాడిన సందర్భంలో బిజెపిని తమ మిత్రపక్షమని వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు.ఈ సందర్భంలో చంద్రబాబు పార్టీ కీలక నేతల ఎవ్వరికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పవన్ తాను వెళ్ళి కలవడాన్ని టీడీపీ నేతలు తీవ్రంగా తప్పు పట్టినట్లు చెబుతున్నారు.జనసేనలో సమావేశంలో పవన్ కల్యాణ్ అధికార పార్టీ కాపు నేతలను టార్గెట్ చేసి అనుచిత పదజాలం ఉపయోగించడంతో ఆయనతో నేరుగా సొంత పార్టీలోని కొందరు నాయకులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం.ఇకపై సామాజికవర్గ ప్రస్తావనను పవన్ కల్యాణ్ తీసుకుని రావడం మంచిది కాదని వారు పవన్‌తో నేరుగా చెప్పినట్లు జనసేనలో కీలక నేతలు చెబుతున్నారు.ఈ క్రమంలో పవన్,చంద్రబాబుల సమావేశం, పవన్ బిజెపిపార్టీపైన,వైకాంగ్రెస్ నేతలపై తాజా రాజకీయాల్లో సంచలనంగా మారాయి.

# కెసిఆర్ తర్వాత కెటిఆరే ముఖ్యమంత్రి

## బిజెపి ఎన్ని కుట్రలు చేసినా మునుగోడులో గెలిచేది టిఆరెస్సే

## నేతలందరూ యాత్రలో ఉంటే క్యాడర్ అమ్ముడుపోతుంది: మంత్రి శ్రీనివాస్‌గౌడ్




బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ,అక్టోబర్19**: ముఖ్యమంత్రి కెసిఆర్ తర్వాత ఎన్నేళ్లకైనా రాష్ట్రానికి కెటిఆరే సిఎం అవుతారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు.టిఆర్ఎస్‌లో కెసిఆర్ తర్వాత సిఎం అయ్యేది కెటిఆరేనని, ఈ విషయాన్ని పార్టీలో ఎవరిని అడిగినా చెబుతా రన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత సిఎం కెసిఆర్ బిజెపిని ఎదుర్కొనేందుకు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారని చెప్పారు. కెసి ఆర్ అనుకున్న స్థానంలోకి వెళితే ఆ తర్వాత కెటిఆరే సిఎం అవుతారని స్పష్టం చేశారు. టిఆర్ ఎస్ఎల్పీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కె.మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తెలం గాణకు కాబోయే ముఖ్యమంత్రి కేటీఆరే, అయన సిఎం అయ్యేందుకు అన్ని అర్హతలున్నాయని చెప్పారు. వందకు వంద శాతం రాష్ట్రానికి తర్వాత సిఎం కెటిఆరే అని, అదే విషయాన్ని తాను చండూరులో చెప్పానన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి నేతలు మాట్లాడుతున్న తీరు సరిగ్గా లేదని, ప్రజలకు మాయ మాటలు చెబుతూ అబద్ధపు హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్,కేంద్రం తమ చేతుల్లో ఉందని బిజెపి నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కారును పోలిన గుర్తులు వద్దంటున్నా... అవే కేటా యించేలా చేసి బిజెపి తొలి కుట్రకు తెరలేపిం దన్నారు. మునుగోడులో బిజెపి ఎన్ని కుట్రలు చేసినా... గెలిచేది టిఆర్ఎస్సే అన్నారు. అంబానీ, ఆదానీల డబ్బులతో బిజెపి గెలుద్దామ నుకుంటోందని, ఉప ఎన్నిక ఎందుకు తెచ్చారనే దానిపై బిజెపి నేతలు సరైన కారణం చెప్పలేక పోతున్నారన్నారు. మునుగోడు ప్రజలు బీజెపిని ఛీ కొడుతున్నా ఆ పార్టీ నేతలకు బుద్ధి రావడం లేదన్నారు.8 ఏండ్ల బిజెపి పాలనలో ప్రజలకు తాగునీరు కూడా ఇవ్వలేదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. దుబ్బాక,హుజురాబాద్ ఉప ఎన్నికల్లోనూ బిజెపి అబద్ధపు హామీలు ఇచ్చిందని మండిపడ్డారు. అవే హామీలను ఇప్పుడు మును గోడులో ఇస్తోందన్నారు. తెలంగాణలో మత కల్లోలాలు రేపేందుకు బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. మత ఘర్షణలతో ఓట్లు దండుకోవ డం తప్ప బిజెపికి ఏమీ చేతకాదన్నారు. బిజెపి కేంద్రంలో చేసింది చెప్పుకోవడం చేతకాకనే కెసిఆర్, కెటిఆర్‌ల మీద విమర్శలు చేస్తోందని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారన్నారు. కెసిఆర్ నల్లగొండ నుంచి ఫ్లోరోసిస్‌ను తరిమారని, సొరియాసిస్ లాంటి బిజెపిని కూడా సాగనంపుతారన్నారు. ధర్మం టిఆర్ఎస్ వైపు ఉందని, అధర్మం బిజెపి వైపు ఉందని, మునుగోడులో ధర్మమే గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ కు తెలంగాణలో భారత్ జోడో యాత్ర ముఖ్యమా, మునుగోడు ఉప ఎన్నికముఖ్యమా అన్ని ప్రశ్నిం చారు. అందరూ భారత్ జోడో యాత్రలో ఉంటే మునుగోడులో కాంగ్రెస్‌కు పనిచేసేదెవరు.

# కుప్పకూలిన అందవెల్లి వంతెన

## ఇబ్బందుల్లో ప్రయాణికులు

**కుమ్రం భీం జిల్లా ప్రతినిధి ,ప్రభాతవార్త :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని అందవెల్లి వంతెన బుధవారం తెల్లవారుజామున కూలిపోయింది. ప్రజలు ఎవరు లేని సమయంలో వంతెన కూలిపోవడంతో ఎంతో ప్రాణ పాయం తప్పిపోయింది. భారీ వర్షాల కారణంగా కుంగిపోయి ఉన్న వంతెనకు ముందస్తుగా అధికారులు వంతెనపై నుండి ప్రజలు ఎవరు వెళ్లకుండా రెండు దిక్కుల గోడకట్టి ప్రయాణాలను నిలిపివేశారు. అప్పటి నుండి ప్రజలు, విద్యార్థులు, రైతులు వారి అవసరాలకు వాగు దాటాలంటే ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. 2003-04 సంవత్సరంలో ఈ వం తెన నిర్మించి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. 20 సంవత్సరాలు కూడా పూర్తి కాకుండానే ఇట్టి వంతెన కూలిపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల వాగును నాటు పడవ సహాయంతో దాటుతున్న క్రమంలో అది బోల్తాపడి విద్యార్థులు, ప్రయాణికులు వరద ప్రవాహం ఎక్కువగా లేకపోడంతో ప్రాణాలతో బయట పడ్డారు. ప్రతీనిత్యం ఈ మార్గం గుండా దహెగాం, భీమిని మండలాల నుండి కాగజ్‌నగర్‌కు ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. వంతెన తెగిపోవడంతో కాగజ్‌నగర్‌కు వెళ్లాలంటే వీరికి తిప్పలు తప్పడం లేదు. దహెగాం మండల ప్రజలు కాగజ్‌నగర్‌కు వెళ్లాలంటే పెంచికల్‌పేట్ మీదుగా వెళ్లాల్సి వస్తుంది. వీరికి ఈ ప్రయాణం దూరభారం, ప్రయాసతో కూడుకున్నప్పటికి తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లకతప్పడం లేదు. కూలిపోయిన వంతెనను బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, ఆర్అండ్‌బి అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అధికారులు త్వరగా టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి వంతెన నిర్మించి తమ కష్టాలు తీర్చాలని ఆయా మండలాల ప్రయాణికులు కోరుతున్నారు.



కూలిన వంతెన, పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

# బంజారాహిల్స్‌లో చిన్నారిపై లైంగికదాడి

## నిందితుడిపై అత్యాచారం, పోక్సోచట్టం కింద కేసులు

## స్కూల్ ప్రిన్సిపాల్‌పైనా చర్యలు : ఎసిపి సుదర్శన్

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** పాఠశాలలో నాలుగేళ్ల చిన్నారిపై లైంగికదాడి కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు బంజారాహిల్స్ ఎసిపి సుదర్శన్ తెలిపారు. బాధిత బాలికను భరోసా కేంద్రానికి తరలించి నిందితుడిపై అత్యాచారం, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామన్నారు. పాఠశాలలో ఘటన జరగడంతో ప్రిన్సిపల్‌పైనా కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు. ఈమేరకు బుధవారం బంజారాహిల్స్ పిఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసిపి సుదర్శన్ మాట్లాడుతూ పాఠశాలలో నాలుగేళ్ల బాలికపై ఆ పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ డ్రైవర్‌గా పనిచేస్తున్న రజనీకుమార్ అత్యాచారానికి పాల్పడినట్లు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు అనంతరం పాఠశాలకు వెళ్ళి నిందితుడు రంజిత్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. నేరం రుజువైతే నిందితుడికి 20ఏళ్ల జైలుశిక్షతోపాటు మరణశిక్ష పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు బంజారాహిల్స్ పిఎస్ అవరణలో బాధిత బాలిక కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు. నిందితుడిని తమకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈఘటనపై పిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి స్పందించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని,భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. **అసలేం జరిగిందంటే:** బంజారాహిల్స్‌లోని ఓ పాఠ శాలలో నాలుగేళ్ల చిన్నారి ఎల్‌కెజీ చదువుతుంది. కొన్నాళ్లుగా నిరసంగా ఉంటున్న బాలిక సోమ వారం పాఠశాల నుంచి ఇంటికి వచ్చాక ఏడుస్తుం డటంతో తల్లి బిడ్డను ఎత్తుకుని ఆరా తీసింది. పాఠశాల ప్రిన్సిపాల్ వద్ద పదేళ్లకుపైగా డ్రైవర్‌గా పనిచేస్తున్న వ్యక్తి చిన్నారిపై లైంగిక దాడికి పాల్ప డినట్లు, రెండు నెలలుగా ఇదేతరహాలో ఇబ్బంది పెడుతున్నట్లు తెలుసుకున్నారు.దీంతో మంగళవారం నేరుగా తమ స్నేహి తులు, బంధువులతో కలిసి పాఠశాలకు వెళ్లిన తల్లిదండ్రులు అక్కడే ఉన్న డ్రైవర్‌ను చితకబాదారు. ఒకదశలో పాఠశాల ప్రిన్సిపల్‌పైకి దూసుకెళ్లే ప్రయత్నం చేయగా సిబ్బంది సర్దిచెప్పడంతో శాంతించారు. డిజిటల్ క్లాస్‌రూంలో పిల్లలతో డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నా దృష్టిపెట్టలేదని ప్రిన్సిపాల్‌పై మండి పడ్డారు. సమాచారం అందుకున్న బంజారాహిల్స్ ఎస్సైలు అంబికా, మనోజ్‌కుమార్‌లు అక్కడికి చేరుకుని డ్రైవర్ రజనీకుమార్‌ను అరెస్ట్ చేశారు.



చినారిపై లైంగికదాడికి పాల్పడిన డ్రైవర్ రజనీకుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు

# పెంచిన ఫీజులపై విద్యార్థి, అధ్యాపక సంఘాల ఆగ్రహం

## ఫీజుల జీవోలను వెనక్కి తీసుకోవాలి, లేకపోతే పోరాటం తప్పదని సంఘాల హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ ఇతర వృత్తివిద్య కోర్సుల ఫీజులను పెంచడాన్ని విద్యార్థి, అధ్యాపక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ బీటెక్, ఎంటెక్‌తోపాటు, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ఫీజులను పెంచుతూ ప్రభుత్వం బుధవారం మూడు జీవోలను జారీ చేసింది. ఫీజులను పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను వెంటనే వెనక్కి తీసుకోవాలని.. పెంచిన ఫీజులను తగ్గించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐ ఎస్ఎఫ్) విద్యార్థి సంఘాలతోపాటు తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్ చేశాయి. జీవోలను వెనక్కి తీసుకోకపోతే పోరాటం తప్పదని సంఘాల నేతలు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ ఫీజులను గత ఫీజుల కంటే భారీ పెంచి విద్యార్థులపై మోయలేని భారం మోపిందని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు విమర్శించారు. కరోనా తరువాత ఇప్పుడు ఫీజులను పెంచడంతో తమ పిల్లలను ఉన్నత విద్యను చదివించలేమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పెంచిన ఫీజుల జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల పెంపు ప్రైవేటు కాలేజీలకు కొమ్ముకాసేదిగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలోని 159 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో టీఏఎఫ్ఆర్‌సీ సిఫారసులతో ప్రభుత్వం ఫీజులు పెంచడం సరికాదని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. కనీసం ఫీజులను సైతం రూ. 35,000 నుంచి రూ. 45,000లకు పెంచారని.. పెంచిన ఫీజులతో రాష్ట్రంలోని 40 కాలేజీల్లో ఫీజు రూ. లక్ష దాటిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజులను పెంచడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో కరోనా పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కాలేజీలకు ఖర్చులే లేవని.. కానీ ఇప్పుడు ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజులను ఎలా పెంచుతారని తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం జారీ చేసిన ఫీజుల పెంపు జీవోల మూలంగా పేద, మధ్యతరగతి కుటుంబాలపై పెనుభారం పడుతుందన్నారు. కనీస వసతులు లేకుండా.. ఉద్యోగులు, సిబ్బందికి కనీస వేతనాలు చెల్లించని కాలేజీలకు లక్షల రూపాయాల ఫీజులను ఎలా నిర్ణయిస్తారన్నారు. వెంటనే పెంచిన ఫీజుల జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

20-10Pg10:Layout 1 10/20/22 12:09 AM Page 1



# ఆట



## పాక్ X భారత్ మ్యాచ్‌కు వరుణగండం

### ఇప్పటికే కివీస్ వర్సెస్ భారత్ మ్యాచ్‌రద్దు

**బ్రిస్బేన్:** వర్షం కారణంగా భారత్‌న్యూజిలాండ్ వార్మప్‌మ్యాచ్ రద్దయింది. గబ్బా భారీ వర్షం కారణంగా మ్యాచ్‌ను రద్దుచేసినట్లు ప్రకటించారు. ఇరుజట్లు ఇప్పటికే ఒక్కోవార్మప్‌మ్యాచ్ ఆడాయి. ఆస్ట్రేలియాతోజరిగిన వార్మప్‌మ్యాచ్‌లోభారత్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లోమొదట బ్యాటింగ్‌చేసిన భారత్ ఏడు వికెట్లుకోల్పోయి 186 పరుగులుచేసింది. అంతకుముందు ఇదే మైదానంలో పాకిస్థాన్ ఆఫ్ఘన్ జట్లమధ్య ప్రాక్టీస్‌మ్యాచ్‌కూడా రద్దయింది. ఆఫ్ఘన్ ఇన్నింగ్స్ పూర్తికాగా పాక్ లక్ష్యఛేదనచేస్తున్న క్రమంలో వర్షం ఆటంకం కలిగించింది. ఇప్పటికీ వర్షం తగ్గకపోవడంతో టీమిండియా కివీస్‌వార్మప్‌మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లుఅంపైర్లు ప్రకటించారు. ఇక మెల్‌బోర్న్ వేదికగాజరిగే ఈ మ్యాచ్‌కు వరుణగండం ఉంది. ఆరోజు భారీగా వర్షం పడే సూచనలున్నాయని ఆస్ట్రేలియా వాతావరణశాఖ వెల్లడించింది. 23వ తేదీన 80శాతం వర్షంకురిసే అవకాశం ఉందని, ఇదే జరిగితే మ్యాచ్‌రద్దయినపక్షంలో అభిమానులకు తీవ్రనిరాశ తప్పదు. 23వ తేదీనాటి మ్యాచ్‌కోసం టికెట్లు భారీ ఎత్తున అమ్ముడుపోయాయి. అదనపు టికెట్లను కూడా విక్రయించారు. ఈతరునంలో వరుణుడు ఆగ్రహిస్తే మ్యాచ్‌మొత్తం రద్దయ్యే ప్రమాదం లేకపోలేదు.

## ఎట్టకేలకు బోణీకొట్టిన వెస్టిండీస్

### జింబాబ్వేపై 31 పరుగుల తేడాతో గెలుపు



**హోబర్ట్:** ఆసీస్‌గడ్డపై జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్‌టీమ్ ఎట్టకేలకుబోణీచేసింది. రెండుసార్లు టి20 ప్రపంచకప్ గెలిచిన వెస్టిండీస్‌టీమ్ ఈ ఏడాది నరుగా వరల్డ్‌కప్‌కు అర్హత సాధించలేకపోయింది. దాంతో క్వాలిఫయింగ్‌రౌండ్‌ద్వారా ఆ జట్టు సూపర్12కి అర్హత సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో స్కాట్లాండ్‌తోసోమవారం జరిగినమ్యాచ్‌లో వెస్టిండీస్ అనూహ్యరీతిలో 42పరుగులతేడాతో ఓడిపోయింది. దాంతో ఈరోజు జింబాబ్వేతో జరిగిన చావోరేవో మ్యాచ్‌లో గొప్పగా పోరాడిన వెస్టిండీస్ టీమ్ 31 పరుగులతేడాతోగెలిచి టోర్నీలో ఆశల్ని సజీవంగా ఉంచుకుంది. ఈరోజు మ్యాచ్‌లో ఓడితే వెస్టిండీస్ ఇంటికి పోవాల్సి వచ్చేది. హోబర్ట్ వేదికగా జరిగినమ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన వెస్టిండీస్‌టీమ్ ఏడు వికెట్లు నష్టానికి 153 పరుగులేచేయగలిగింది. ఆ టీమ్‌లో చార్లెస్ 45 పరుగులుచేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రోవ్‌మెన్‌పావెల్ 28 పరుగులుచేసాడు. అకేల హోసెన్ 23 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. చివరిలో తన బ్యాట్‌ను ఝుళిపించాడు. జింబాబ్వే బౌలర్లలో రజా మూడు వికెట్లుతీసాడు. ఇక 154 పరుగుల లక్ష్యంతో జింబాబ్వే ఆరంభంనుంచే తడబడింది. ఓపెనర్ వాస్లీ 27, లూక్ లాంగ్వే 29మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరుచేసారు. కానీ టీమ్‌లోని బ్యాటర్లుక్రీజులోకి వచ్చినప్పటినుంచి భారీ షాట్లు ఆడటంపై దృష్టిసారించడంతో వెస్టిండీస్ బౌలర్లుకూడా కాస్త కంగారుపడ్డారు. కానీ ఫాస్ట్ బౌలర్ అల్జారీ జోసెఫ్ వేసిన నాలుగు ఓవర్లలో 16 పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లుతీసాడు. దీనితో జింబాబ్వే టీమ్ 18.2 ఓవర్లలో 122 పరుగులకే ఆలౌట్ అయింది. వెస్టిండీస్ తన చివరి మ్యాచ్‌ని ఐర్లాండ్‌తో ఆడుతుంది.

## రోవ్‌మెన్‌షాట్‌కు స్టేడియం బయటపడిన బంతి!

**హోబర్ట్:** వెస్టిండీస్ పవర్ హిట్టర్ రోవ్‌మెన్‌పావెల్ కొట్టిన బంతి స్టేడియం వెలుపలికి వెళ్లిపడింది. టి20 వరల్డ్‌కప్ 2022లోభాగంగా జింబాబ్వేతో జరిగినమ్యాచ్‌లో రోవ్‌మెన్ పావెల్ 21 బంతుల్లో 28 పరుగులుచేసాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన టీమ్ ఏడు వికెట్లనష్టానికి 153 పరుగులుచేసింది. తర్వాత లక్ష్యఛేదనలో జింబాబ్వే టీమ్ 18.2 ఓవర్లలో 122 పరుగులకే ఆలౌట్ అయింది. మ్యాచ్ చివరిలో ఆఖరి ఓవర్‌వేసిన జింబాబ్వే బౌలర్ ముజరబాని మూడో బంతిని రోవ్‌మెన్‌పావెల్ శరీరాన్ని టార్గెట్‌గాచేసుకుని షార్ట్‌బాల్‌గా సంధించాడు. కానీ గంటకు 137 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన బంతిని రోవ్‌మెన్‌పావెల్ చిన్నపాటి పాదాలకదలికతో బలంగా పుల్‌చేసాడు. సాట్ ఆతడు ఆశించినట్లుకనెక్ట్ అవడంతో బంతి 104 మీటర్ల దూరం వెళ్లి స్టేడియం బయటపడింది. పావెల్ షాట్ ఆడిన తీరుకు బౌలర్‌ముజరబాని నాలుక కరుచుకున్నాడు. అనవసరంగా బాల్ అలా వేసానా అనే హావభావాలు చూపించాడు. అలాగే నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో ఉన్న అకేల హోసెన్ ఆషాట్‌ని నమ్మలేనట్లు అలాచూస్తూ నోరెళ్లబెట్టేశాడు. కానీ ఆ తర్వాత బంతికే పావెల్ మరో సిక్స్ కొట్టబోయి ఔట్ అయ్యాడు.



## ఓటమినుంచి విజయంవైపు ఐర్లాండ్

### స్కాట్లాండ్‌పై ఆరువికెట్ల తేడాతో గెలుపు

**హోబర్ట్:** ఆసీస్‌గడ్డపై జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లో ఓటమినుంచి విజయంవైపు ఎలా వెళ్లాలో ఐర్లాండ్‌క్రికెటర్లుచూపించారు. టి20 ప్రపంచకప్‌లో సూపర్12కు అర్హత సాధించాలంటే తప్పక గెలిచే మ్యాచ్‌లో ఐర్లాండ్ అద్భుతమే చేసింది. స్కాట్లాండ్‌తోజరిగినమ్యాచ్‌లో ఐర్లాండ్ ఆరువికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 176 పరుగులుచేసింది. ఓపెనర్ మైకేల్‌జోన్స్ 86 అర్ధశతకం సాధించగా బెరింగ్టన్ 37, క్రాస్ 28 పర్వాలేదనిపించారు. అనంతరం లక్ష్యఛేదనలో కేవలం నాలుగు వికెట్లుమాత్రమే కోల్పోయి 19 ఓవర్లలోనే 180 పరుగులుచేసి విజయం సాధించింది. దీనితో ఐర్లాండ్ సూపర్12 ఆశలను సజీవంగా ఉంచుకుంది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్‌కు శుభారంభం దక్కలేదు. 29 పరుగులకే ఓపెనర్లు వెనక్కిపోయారు. పది ఓవర్లకు కేవలం 65 పరుగులే కొట్టి నాలుగు వికెట్లు నష్టపోయింది. ఈక్రమంలో ఐర్లాండ్ అభిమానులు ఓటమి ఖాయమని భావించారు. చలయితే కర్టిస్ క్యాంఫెర్ 72 అద్భుత అర్ధసెంచరీతోపాటు జార్జ్ డాకెరెల్ 39 పరుగులతో ఐర్లాండ్‌ను విజయం వరించేలాచేసింది. ఇద్దరూకలిసి ఐదో వికెట్‌కు అజేయంగా 119 పరుగులు జోడించారు. చివరి 38 బంతుల్లో 95 పరుగులుచేసేక్రమంలో ఐర్లాండ్ బ్యాటర్లు దూకుడుగా బ్యాటింగ్‌చేసారు. దీనితో లక్ష్యాన్ని మరో ఓవర్ మిగిలి ఉండగానే ఛేదించారు. స్కాట్లాండ్ బౌలర్లలో మార్క్‌వాట్, బ్రాడ్‌వీల్, షరీఫ్, లీస్క్ తలో వికెట్‌తీసారు.



## టి20 ప్రపంచకప్‌లో శ్రీలంకకు వరుస షాక్‌లు

**గీలార్డ్:** టి20 ప్రపంచకప్‌కి నేరుగా అర్హత సాధించలేకపోయిన శ్రీలంక టీమ్ క్వాలిఫయింగ్‌రౌండ్ మ్యాచ్‌లు ఆడటంద్వారా సూపర్12 దశకు చేరుకునే ప్రయత్నాలుచేస్తుంది. కీలకమ్యాచ్‌ముంగిట జట్టుకు వరుసగా రెండుషాక్‌లు తగిలాయి. ఇప్పటికే గ్రూప్‌ఎలో నమీబియాచేతిలో 55 పరుగుల తేడాతో ఓడిన శ్రీలంక టీమ్‌యుఎఇపై 79 పరుగుల తేడాతో గెలిచి రేసులోకి వచ్చింది. కానీ సూపర్12కి అర్హత సాధించాలంటే నెదర్లాండ్స్‌తోజరిగే మ్యాచ్‌లో తప్పక గెలవాలి. కానీ కీలకమైన నెదర్లాండ్స్‌తోమ్యాచ్‌కు శ్రీలంక టీమ్‌కి గాయాలతో దుష్మంత్‌చమీరా, దనుష్క గుణతిలక దూరం అయ్యారు. గాయాల తీవ్రత కారణంగా ఇద్దరూ టి20 ప్రపంచకప్‌కు దూరమైనట్లు శ్రీలంకక్రికెట్‌బోర్డు ప్రకటించింది. యుఎఇ 15పరుగులిచ్చిన పేసర్ చమీరా మూడు కీలక వికెట్లు తీసాడు. అయితే ఆతను గాయం కారణంగా తన స్పెల్‌ని కూడా ఫినిష్‌చేయలేకపోయాడు.

దాంతో గాయపడిన చమీరాస్థానంలో కసున్‌రజితని జట్టులోకి శ్రీలంక తీసుకుంది. ఎడమచేతి వాటం బ్యాటర్ గుణతిలక గాయంతో యుఎఇతో మ్యాచ్‌లో ఆడలేకపోయాడు. ఆతని తొడ కండరాలకు గాయం కాగా గాయంతీవ్రత దృష్ట్యా ఆతడిని జట్టునుంచి తప్పించారు. దాంతోగుణతిలక స్థానంలో టీమ్‌లోని అసేన్‌బాండ్రావచ్చాడు. ఇటీవల ముగిసినఆసియాకప్ 2022లో శ్రీలంక విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే.

## ఫిట్‌నెస్‌సాధనలో స్టార్ ఆల్‌రౌండర్



**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌సందర్భంగా గాయపడి టి20 ప్రపంచకప్ ఛాన్స్ చేజార్చుకున్న టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా సర్జరీ అనంతరం పూర్తిగా కోలుకున్నట్లు కనిపిస్తున్నాడు. జడ్డూ తన ట్విట్టర్‌పోస్టుచూస్తే అర్థం అవుతోంది. జిమ్‌లో అటూ ఇటూ పరుగెడుతున్న దృశ్యాలకు సంబంధించిన విడియోను ట్విట్టర్‌లో షేర్‌చేసాడు. ఈ విడియోలో ఆతడు పూర్తిగా కోలుకున్నట్లు కనిపిస్తున్నప్పటికీ ఫిట్‌నెస్ సాధించగలడా అపదా అనేది తెలియాల్సి ఉంది.

జడేజా ఫిట్‌నెస్‌సాధించినా ఇప్పట్లో టీమిండియాతో కలవడం సాధ్యంకాదు. టి20 ప్రపంచకప్‌కోసం టీమిండియా ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. గాయంకారణంగా జడేజా జట్టుకు దూరం కావడంతో ఆతనిస్థానంలో అక్షర్‌పటేల్ జట్టులతోకి వచ్చాడు. స్పిన్‌బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌ప్రస్తుతం రాణిస్తున్నాడు. ఆసియా కప్‌తర్వాత స్వదేశంలోజరిగిన సిరీస్‌ల్లో అక్షర్ ఆల్‌రౌండర్‌ప్రదర్శనతోపర్వాలేదనిపించాడు. ఇదిలా ఉంటే టి20 ప్రపంచకప్ ఆడేందుకు ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న టీమిండియా అక్టోబరు 23న దాయాది పాకిస్థాన్‌తో తమ తొలిమ్యాచ్‌ఆడనున్నది.

# వాణిజ్యం

## డిఫెన్స్ రంగంలోనూ అదానీ గ్రూప్ పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఇన్నాళ్లు దేశంలోని అనేక వ్యాపారాల్లో అగ్రగామిగా దూసుకుపోతున్న గౌతమ్ అదానీ, డిఫెన్స్ రంగంలోనూ పట్టు సాధించేందుకు ప్రయత్నాలను అదానీ గ్రూప్ చేస్తోంది. అలా ఈ రంగంలో మరో కంపెనీని హస్తగతం చేసుకునేందుకు డీల్ కుదుర్చుకుంటోంది. గత కొంత కాలంగా రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం విదేశాల నుంచి దిగుమతులను కూడా చాలా వరకు తగ్గించింది. రక్షణ సామాగ్రిని దేశీయ కంపెనీల నుంచే సమీకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో 2017లో రక్షణ రంగంలోకి వచ్చిన అదానీ గ్రూప్, అవకాశాలను అందిపుచ్చుకోవడం కోసం పావులు కదుపుతోంది. రక్షణ కంపెనీల పోర్ట్‌ఫోలియోను రూపొందిస్తోంది. అలా గడచిన ఐదేళ్ల కాలంలో ఆల్ఫా డిజైన్స్ కంపెనీని సొంతం చేసుకుంది. తాజాగా ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ అండ్ ఆపరేషన్స్ సర్వీసెస్ ప్రొవైడర్ ఎయిర్ వర్క్స్ కంపెనీని రూ.400 కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంటోంది. దీని ద్వారా అదానీ గ్రూప్ ఎంఆర్‌ఒ సర్వీసెస్‌లోకి ప్రవేశిస్తోంది. ఈ ప్రవేశం ఎయిర్‌బస్, బోయింగ్, సాఫ్రాన్ ఎస్ఎ వంటి గ్లోబల్ కంపెనీలతో సంబంధాలను పెంచుకోవడంలో సహాయపడుతుందని అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్



అన్నారు. ఎయిర్ వర్క్స్ కంపెనీ 70యేళ్ల నుంచి ఈ వ్యాపారంలో ఉంది. రాను న్న ఐదు సంవత్సరాల్లో ఎంఆర్‌ఒ వ్యాపారం 5 బిలియన్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు రాజవంశీ తెలిపారు. అదానీ డిఫెన్స్ కేవలం లైన్ అండ్ బేస్ మెయింటె నెన్స్‌పై దృష్టిపెట్టడమే కాకుండా కాంపోనెంట్, ఇంజిన్ ఎంఆర్‌ఒలోకి విస్తరించాలని చూస్తోంది. నాలుగో వ్యూహాత్మక ఫోకస్ ఏరియాలో భాగంగా అదానీ డిఫెన్స్ ఉత్తరప్రదేశ్ డిఫెన్స్ కారిడార్‌లో పెట్టుబడులు పెడుతోంది. కంపెనీ కాన్పూర్‌లోని 500 ఎకరాల్లోఅతిపెద్ద రక్షణసామగ్రి సముదాయాన్ని ఏర్పాటు చేయనుంది. అదానీ గ్రూప్ రాబోయే ఐదేళ్లలో తన రక్షణ పోర్ట్ ఫోలియో కోసం 10 వేలమంది ఉద్యోగులను నియమించుకోనుంది.

## బ్రాడ్ బ్యాండ్ స్పీడ్‌లో తగ్గిన భారత్ స్థానం

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** మొబైల్ నెట్‌వర్క్ స్పీడ్‌లోనే కాదు, ఫిక్స్‌డ్ బ్రాడ్ బ్యాండ్ వేగంలోనూ భారత్ ర్యాంకు పడిపోయింది. ఆగస్టు నెలతో పోలిస్తే సెప్టెంబర్‌లో డౌన్‌లోడ్ వేగం కాస్తంత పెరిగినా కానీ, ర్యాంకు తగ్గింది. సెప్టెంబర్ నెలకు సంబంధించి 'ఊక్లా స్పీడ్ టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్' గణాంకాలు విడుదలయ్యాయి. భారత్ స్థానం 118 నుంచి 117కు తగ్గింది. ఆగస్టులో మొబైల్ బ్రాడ్ బ్యాండ్ లోడ్ స్పీడ్ 13.52 ఎంబిపిఎస్‌గా ఉంటే, సెప్టెంబర్‌లో ఇది 13.87



ఎంబిపిఎస్‌కు పెరిగింది. ఫిక్స్‌డ్ బ్రాడ్ బ్యాండ్ స్పీడ్‌లోనూ భారత్ 79వ ర్యాంకు నుంచి 78వ ర్యాంకుకు పరిమితమైంది. ఆగస్టులో బ్రాడ్ బ్యాండ్ డౌన్ లోడ్ వేగం 48.29 ఎంబిపిఎస్ ఉంటే, సెప్టెంబర్‌లో 48.59 ఎంబిపిఎస్‌కు పెరిగింది. రిలయన్స్ జియో 5జి నెట్‌వర్క్ ఢిల్లీలో 600 ఎంబిపిఎస్ డౌన్ లోడ్ వేగాన్ని చూపించింది. ఎయిర్ టెల్ నెట్‌వర్క్‌లో 200 ఎంబిపిఎస్ డౌన్ లోడ్ వేగం నమోదైంది. 158.63 ఎంబిపిఎస్ మొబైల్ నెట్ వర్క్ డౌన్ లోడ్ వేగంతో ఊక్లా స్పీడ్ టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్‌లో, చైనాలోని షాంఘై పట్టణం అగ్రస్థానంలో ఉంది. ఫిక్స్‌డ్ బ్యాండ్‌లో 236.86 ఎంబిపిఎస్ వేగంతో బీజింగ్ మొదటిస్థానంలో నిలిచింది. అంతర్జాతీయంగా చూస్తే సగటు మొబైల్ డౌన్ లోడ్ వేగం 33.17 ఎంబిపిఎస్, అప్ లోడ్ వేగం 9.03 ఎంబిపిఎస్‌గా ఉన్నాయి. ఫిక్స్‌డ్ బ్రాడ్ బ్యాండ్ డౌన్ లోడ్ 71.41 ఎంబిపిఎస్, అప్ లోడ్ వేగం 30.65 ఎంబిపిఎస్‌గా ఉన్నాయి.

## పండుగ వేళ టెక్కీలకు గుడ్‌న్యూస్

**ముంబై, అక్టోబరు 19:** పండుగ వేళ ఐటి దిగ్గజ కంపెనీలు తమ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ అందించాయి. అయితే ఇప్పటివరకు దేశీయ కంపెనీలైన టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ మాత్రమే తమ ఉద్యోగులకు జీతాల పెంపు విషయంలో ప్రకటనలు చేశాయి. అయితే తాజాగా ఇప్పుడు కాగ్నిజెంట్ కూడా ప్రకటించింది. ఈ సారి యావరేజ్‌గా 10శాతం వరకు జీతాలను పెంచాలని కంపెనీ యోచిస్తున్నట్లు అంతర్గతంగా విషయంపై అవగాహన ఉన్నవారు వెల్లడించారు. పెంపు ఎంత ఉంటుందనే విషయాలు మెయిల్ ద్వారా తెలియచేస్తామని కంపెనీ ఇప్పటికే ఉద్యోగులకు సమాచారం ఇచ్చింది. మార్జిన్లు తీవ్రంగా దెబ్బతిన్న వేళ, దిగ్గజ ఐటి కంపెనీలు కొత్త మార్కెట్లలోకి ఎంటర్ అవ్వాలని చూస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా, ఐరోపా దేశాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉన్నందున కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే దేశీయ సాఫ్ట్‌వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ భారతదేశంలో జరుగుతున్న డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులపై పనిచేస్తోందని సిఇఒ సలీల్ పరేఖ్ చెప్పారు. ఇతర దేశీయ కంపెనీలు కూడా మరిన్ని దేశాలకు పనిచేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇదే సమయంలో టెక్ మహీంద్రా ఒక గుడ్ న్యూస్ చెప్పింది. రానున్న ఐదు సంవత్సరాల్లో మూడువేల మంది ఉద్యోగులను నియమించుకోనున్నట్లు వెల్లడించింది. గుజరాత్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఐటి పాలసీలో భాగంగా ఈ నియామకాలు ఉంటాయని వెల్లడించింది.



## నిరాశపరచిన నెట్‌వర్క్ 18 మీడియా ఫలితాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** రెండో త్రైమాసికంలో ఎంటర్‌టైన్‌మెంట్ రంగ కంపెనీ నెట్‌వర్క్ 18 మీడియా అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లాభాలను వీడి నష్టాల్లోకి ప్రవేశించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్ రెండవ త్రైమాసికంలో దాదాపు రూ.29 కోట్ల నికర నష్టం ప్రకటించింది. గతేడాది ఇదే కాలంలో రూ.199 కోట్ల నికర లాభం ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 12శాతం బలపడి రూ.1,549 కోట్లకు చేరింది. గత రెండవ త్రైమాసికంలో రూ.1,387 కోట్ల టర్నోవర్ నమోదైంది. అయితే వ్యయాలు కూడా 34 శాతం పెరిగి 1,592 కోట్ల రూపాయలకు చేరింది.




## ఇన్వెస్టర్లకు సోనాటా సాఫ్ట్‌వేర్ మధ్యంతర డివిడెండ్

**ముంబై, అక్టోబరు 19:** అనేక కంపెనీలు తమకు వచ్చిన లాభాల్లో కొంత భాగాన్ని తమ పెట్టుబడిదారులకు డివిడెండ్ రూపంలో ఇస్తున్నాయి. తాజాగా సోనాటా సాఫ్ట్‌వేర్ తన ఇన్వెస్టర్లకు డివిడెండ్ ఇస్తున్నట్లు ప్రకటించింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఈ టెక్ కంపెనీ 700శాతం మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. అంటే ఒక్కో షేరుకు రూ.7 డివిడెండ్ అందిస్తోంది. రెండవ త్రైమాసికంలో కంపెనీ రూ.112.71 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది గడచిన యేడాదితో పోలిస్తే 23.63శాతం అధికం. డివిడెండ్ పొందటానికి రికార్డు తేదీగా నవంబర్ 1, 2022ని కంపెనీ బోర్డు నిర్ణయించింది. అంటే ఆ తేదీ నాటికి కంపెనీ షేర్లను హోల్డ్ చేస్తున్న ఇన్వెస్టర్లకు కంపెనీ నవంబర్ 14 లేదా ఆ తర్వాత డబ్బును చెల్లిస్తుంది.




చాలా తక్కువ కంపెనీలు మాత్రమే క్రమం తప్పకుండా డివిడెండ్ చెల్లిస్తుంటాయి. సోనాటా సాఫ్ట్‌వేర్ కంపెనీ 2000 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు 46 సార్లు డివిడెండ్ ప్రకటించింది.

## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, అక్టోబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా నాలుగు రోజులు లాభాల్లో ముగిసినట్లయింది. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలకు మధ్యాహ్నం కొంత అమ్మకాలు ఒత్తిడి తగిలింది. అయినప్పటికీ, లాభాలను మాత్రం పోగొట్టుకోలేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు మద్దతుగా నిలిచాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు దిగిరావడం కూడా సెంటిమెంటును పెంచింది. అయితే రూపాయి విలువ మరోసారి క్షీణించింది. ఉదయం సెన్సెక్స్



59,196.96 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 146.59 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 25.30 పాయింట్లు పెరిగి 17,512.25 పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రా టెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, టైటాన్ కంపెనీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, బజాజ్‌ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలీవర్, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## ఉద్యోగుల వేతనాలు పెంచిన స్పైస్‌జెట్




**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తన పైలట్ల జీతాలను పెంచుతున్నట్లు ప్రకటించింది. దీపావళి కానుకగా స్పైస్‌జెట్ కెప్టెన్‌లకు 80 గంటల విమాన ప్రయాణానికి నెలవారీ జీతం రూ.7లక్షలకు పెంచుతున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇది కరోనాకు ముందు జీతంతో పోలిస్తే ఎక్కువే. పెంచిన వేతనం నవంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని స్పైస్‌జెట్ వెల్లడించింది. నెలవారీ ప్రాతిపదికన పైలట్‌ల వేతనాలను సవరిస్తూ వస్తున్నామని, ఇంతకు ముందు అక్టోబర్‌లో పైలట్లతో పాటు ఫస్ట్ ఆఫీసర్ల జీతం 22 శాతం పెంచినట్లు పేర్కొంది. కేంద్రం ప్రభుత్వం అందించే ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ (ఇసిఎల్‌జిఎస్) పథకం కింద స్పైస్‌జెట్ మొదటి విడత రుణ చెల్లింపును అందుకున్నట్లు అక్టోబర్‌లో జీతం పెంచింది. నివేదికల ప్రకారం, సంస్థ ఇసిఎల్‌జిఎస్ కింద అదనంగా రూ.వెయ్యి కోట్లు అందుకునేందుకు సిద్ధంగా ఉంది. ఇక అంతకుముందు ఆగస్టుతో పోలిస్తే సెప్టెంబరులో ట్రైనర్లకు 10శాతం, కెప్టెన్, ఫస్ట్ ఆఫీసర్లకు 8శాతం వరకు జీతాలను పెంచింది. నవంబర్ నుంచి పెంచబోయే జీతాలకు సంబంధించి ట్రైనర్లు, సీనియర్ ఫస్ట్ ఆఫీసర్‌లకు కూడా తగిన విధంగా వేతనాల పెంపు ఉంటుందని విమానయాన సంస్థ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.